సంక్రాంతి శుభాకాంక్షలు..
జగనన్న పాలనలో..
పరిశ్రమలు, ఉపాధి కల్పనలో క్రాంతి..
రాష్ట్రానికి సంక్రాంతి..
మారుతున్న
పారిశ్రామిక ముఖ చిత్రం..
రాష్ట్ర ప్రగతికి సోపానం...

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 346, పేజీలు : 16 వెల : 6.50

సంక్రాంతి శుభాకాంక్షలు..
జగనన్న పాలనలో..
పరిశ్రమలు, ఉపాధి కల్పనలో క్రాంతి..
రాష్ట్రానికి సంక్రాంతి..
మారుతున్న
పారిశ్రామిక ముఖ చిత్రం..
రాష్ట్ర ప్రగతికి సోపానం...



## సంక్రాంతి శుభాకాంక్షలు..



జగనన్న పాలనలో..

## పరిశ్రమలు, ఉపాధి కల్పనలో క్రాంతి..

## రాష్ట్రానికి సంక్రాంతి..







ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి



గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బలభద్రపురం

### భారీ, మెగా పరిశ్రమలు

గడచిన 55 నెలల్లో 311కి పైగా భారీ పరిశ్రమలు.. ఇప్పటికే 1.30 లక్షల మందికి ఉపాధి.. జీఐఎస్ సదస్సులో రూ. 13.11 లక్షల కోట్ల విలువైన 386 ఒప్పందాలు.. దీంతో మరో 6.07 లక్షల మందికి ఉపాధి అవకాశాలు..



మౌర్య ఆక్వెక్స్, భీమవరం

### ఎంఎస్ఎంఈలు

రాష్ట్రంలో 3.94 లక్షల ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటు, రూ.30,000 కోట్ల పెట్టుబడులు.. 26.29 లక్షల మందికి ఉపాధి..! ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం రాష్ట్రంలో 54 క్లస్టర్ల ఏర్పాటు.. రీస్టార్ట్ ప్యాకేజీ ద్వారా ఎంఎస్ఎంఈలకు దాదాపు రూ. 2,087 కోట్ల ప్రోత్సాహకాలు ఇప్పటికే ఇవ్వడం జరిగింది..



రామాయపట్నం పోర్ట్

### పోర్టుల నిర్మాణం

పోర్టు ఆధారిత అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ఇప్పటికే ఉన్న 6 పోర్ట్‌లకు అదనంగా 4 క్రొత్త పోర్టుల నిర్మాణం.. సుమారు రూ. 16,000 కోట్ల వ్యయంతో శరవేగంగా రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్ వే పోర్టుల నిర్మాణం.. కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల ద్వారా అదనంగా 110 మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యం అందుబాటులోకి.. ప్రత్యక్షంగా, పరోక్షంగా 75,000 మందికి ఉపాధి..



జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్

### ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు

మత్స్యకారుల ఉపాధికి ఊతమిస్తూ రూ. 4,000 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణం.. ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,00,000 మందికి ఉపాధి.. తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్ లేక ఒక ఫిషింగ్ హార్బర్..



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నమూనా

### ఎయిర్ పోర్టులు

రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌గా రూ. 3,200 కోట్లతో శరవేగంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు.. ప్రత్యక్షంగా 5,000, పరోక్షంగా 80 వేల మందికి ఉపాధి.. గన్నవరం, కాకినాడ, వైజాగ్, రాజమహేంద్రవరం, తిరుపతి, కర్నూలు, కడప ఎయిర్ పోర్టుల విస్తరణ, అభివృద్ధి..



రామ్‌కో సిమెంట్, కొలిమిగుండ్ల, నంద్యాల

### పారిశ్రామిక రంగంలో పెట్టుబడుల వెల్లువ..

గతంలో ఎన్నడూ లేని విధంగా భజంకాలు, బంగూర్లు, సింఘ్వీలు, జిందాల్, బిర్లాలు, అదానీలు, ఆర్సిలర్ మిట్టల్, టాటాలు వీళ్లంతా మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారు.. JSW స్టీల్, రాంకో సిమెంట్, సెంచురీ ఫ్యానల్స్, ATC టైర్స్, ఆదిత్య బిర్లా గార్మెంట్స్, డిక్సన్ టెక్నాలజీస్, గ్రీన్ లామ్ సౌత్, లారస్ ల్యాబ్స్, ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ మొ॥ భారీ, మెగా పరిశ్రమలు మరియు MSMEల ద్వారా రూ. 14.19 లక్షల కోట్ల పెట్టుబడులు.. తద్వారా 33.63 లక్షల మందికి ఉపాధి అవకాశాలు..

దేశంలో అత్యధిక GSDP వృద్ధిరేటు కలిగిన రాష్ట్రాల సరసన ఆంధ్రప్రదేశ్.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో వరుసగా 3 ఏళ్లు దేశంలోనే నెంబర్ 1 ర్యాంక్ సాధించడంతో పాటు మరెన్నో ప్రతిష్టాత్మక అవార్డులు..

## మారుతున్న పారిశ్రామిక ముఖ చిత్రం.. రాష్ట్ర ప్రగతికి సోపానం...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

15-01Pg3fBGVo/p:Layout 1 1/1/02 7:48 AM Page 1

మాటల గారడీల వెనుక... (ఆదివారం పుస్తకం)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
15-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 346, పేజీలు : 16 వెల : 6.50

షిండే శివసేనలో చేరిన కేంద్ర మాజీమంత్రి మిలింద్ దేవర 5లో
రేపు ప్రధాని మోడీ లేపాక్షి సందర్శన 6లో






## శుభాకాంక్షలు

మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**
పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 17వ తేదీ బుధవారం

# రాష్ట్రంలో సంక్షేమ సంక్రాంతి

### కుటుంబ సమేతంగా పండుగ వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్
### రైతులకు పూర్తిస్థాయిలో సాయం అందిస్తున్నామన్న సిఎం
### అలరించిన గోదాకల్యాణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు

**విజయవాడ,జనవరి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఒక కుటుంబం సుఖఃసంతోషాలతో ఉండాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వారి సంక్షేమ కోసం పలు పథకాలను అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నివాసంలోని గోశాల ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఎం జగన్ తన భార్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం ద్వారా ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో సిఎం వైఎస్ జగన్ దంపతులు పాల్గొన్నారు. పంచెకట్టుతో సంప్రదాయ దుస్తుల్లో వేడుకలకు సిఎం హాజరయ్యారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. వేడుకల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీవిఘ్నేశ్వరునికి సిఎం జగన్ దంపతులు తొలిపూజలు చేసారు. శ్రీతిరుమల వెంకన్న ఉత్సవ మూర్తి పూజలు చేసారు. అపూర్వంగా జరిగిన ఈ వేడుకలో చిన్నారులతో సిఎం జగన్ సరదాగా కాసేపు ముచ్చటించారు. సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన కళాకారులను స్వయంగా సిఎం జగన్ దంపతులు అభినందించారు. గంగిరెద్దులను ముద్దాడారు. నవజాత శిశువు ఒక తల్లి సిఎం జగన్ వద్దకు తీసుకుని రాగా సంప్రదాయ సిద్ధంగా నామకరణం చేసారు. హారిదాసులకు సిఎం జగన్ దంపతులు మేర(సారే) సమర్పించారు. భారతీ రెడ్డి పావురాలు ఎగురవేసారు. తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని పేర్కొన్నారు.

ప్రతి ఇంట ఆనందాలు వెల్లి విరియాలని సిఎం జగన్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి, భోగిమంటలు, రంగవల్లులు, పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా వ్యవసాయరంగానికి చెందిన అధికారులు, సిఎంవో అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరికి మంచి జరగాలన్నదే >>2


ఆదివారం విజయవాడలో భోగి వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్ దంపతులు, ఎమ్మెల్యేలు


ఆదివారం న్యూఢిల్లీలో సంక్రాంతి వేడుకల్లో భాగంగా గోపూజ చేస్తున్న ప్రధాని మోడీ

## సంక్రాంతి వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 14:** దేశ రాజధానిలో ప్రధానిమోడీ కేంద్ర మంత్రి ఇంట జరిగిన సంక్రాంతి వేడుకలకు హాజరయ్యారు. కేంద్ర మంత్రి తమిళనాడుకు చెందిన ఎల్ మురుగన్ నివాసంలో తమిళ సంక్రాంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ప్రధాని తమిళ సాంప్రదాయాలను గౌరవిస్తూ పంచెకట్టులో రావడం విశేషం. కేంద్రమంత్రి మురుగన్ నివాసంలోనే >>2

## నగరాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

### గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగం
### ప్రతి సంక్షేమ కార్యక్రమం లక్ష్యాలు సాధించే దిశలో సాగాలి: సిఎం జగన్

**విజయవాడ,జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి పల్లెను పట్టణాలకు, నగరాలకు దీటుగా సమస్త ఆధునీక సదుపాయాలు కల్పించే దిశలో ఎపి ప్రభుత్వం చర్యలుచేపట్టింది. ప్రతి పల్లెలోను విధిగా అంతర్జాలయం వ్యవస్థ, డిజిటల్ గ్రంథాయాలను ఏర్పాటు చేసేందుకు నిర్దిష్ట వ్యవధిని ఏర్పాటు చేసుకుంది. పల్లెల ప్రగతి కోసం అమలు చేస్తున్న కార్యాచరణను సిఎం జగన్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు గ్రామ, వార్డు సచివాలయ పర్యవేక్షణ వ్యవస్థ అందిస్తున్న సమాచారాన్ని అనుసరించి అధికారులతో సిఎం టచ్‌లో ఉంటుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో మెరుగైన సేవలను అందించేందుకు సంస్కరణలు చేపడుతున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగంతో పాటు పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పనితీరు బాగుండేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసామన్నారు. సచివాలయాల్లో సేవలకు సంబంధించి ప్రజా ఫిర్యాదులను నేరుగా 1902 నంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. గ్రామీణ వ్యవస్థలో మౌలిక దిశలో మార్పులు అమలుకు సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు ఇస్తున్నారు.

ఈ క్రమంలో అధికారులతో సిఎం జగన్మోహనరెడ్డి అనుసంధానమవుతూ రాష్ట్రం సుస్థిర సమగ్రాభివృద్ధిని సాధించేందుకు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 17లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నారు. ఈ లక్ష్యాలను చేరకునే క్రమంలో ఐక్యరాజ్యసమితి, అనుబంధ విభాగాలు సహా ప్రపంచస్థాయి సంస్థల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు. ఇందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ సచివాలయాల్లో డేటా క్రోడీకరణను ఒకరికి అప్పగించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉండే డిజిటల్ అసిస్టెంట్‌కు ఈ బాధ్యతలను అప్పగించాలన్నారు.

మండల స్థాయిలో ఉన్న ఉద్యోగి దీన్ని పర్యవేక్షించాల్సి వుంటుందన్నారు. ఇది ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కీలకమైన నిరంతర ప్రక్రియగా జరగాల్సి వుందన్నారు. రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో >>2


ఆదివారం నారావారిపల్లెలో చంద్రబాబుకు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

## సొంతూరు సంబరాలకు చంద్రబాబు

**చంద్రగిరి, జనవరి 14 ప్రభాతవార్త:** సొంతూరు నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదివారం తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారిపల్లికి చేరుకున్నారు. సంప్రదాయానుసారం ప్రజలంతా ఏడాదికి ఒక మారు తమ స్వగ్రామంలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలనే చంద్రబాబు ముందుగా తను ఆచరిస్తూ వస్తున్నారు. సంక్రాంతి సంబరాలకు ఇప్పటికే నారా భువనేశ్వరీ, నందమూరి వసుంధర, నారా దేవాన్ష్, నందమూరి రామకృష్ణ, నారా ఇందిర, తేజశ్వనీ, లోకేశ్వరీ, >>2


ఆదివారం మణిపూర్‌లో భారత్ జోడో యాత్రను ప్రారంభిస్తున్న ఖర్గే, రాహుల్ గాంధీ

## మోడీ అన్యాయ పాలనపై 'న్యాయ్' పోరాటం

### మణిపూర్‌లో మలిదశ భారత్ జోడోయాత్రను ప్రారంభించిన రాహుల్ గాంధీ
### మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేది కాంగ్రెస్సే: రాహుల్
### తౌబాల్‌లో ప్రారంభసభకు భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు

**న్యూఢిల్లీ, జనవరి 14:** కేంద్రంలోని భారతీయ జనతాపార్టీకి, ఆపార్టీ సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్ఎస్‌కు మణిపూర్ భారత్‌లో అంతర్భాగంగా కనిపించడంలేదని, అంతర్గత సమస్యలతో రాష్ట్రంలో వందలాదిమంది నిరాశ్రయులు కాగా, లెక్కకుమించిన ప్రజలు మరణించినా ఇప్పటికీ ఆ రాష్ట్రంవైపు ప్రధానిమోడీ కన్నెత్తి చూడలేదని వాయనాడు ఎంపి ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఇంపాల్‌కు దక్షిణాన ఉన్న తౌబాల్‌లో భారత్‌జోడో న్యాయ్ యాత్రనుప్రారంభించిన తర్వాత హాజరయిన కార్యకర్తలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. హింసతో అట్టుడికిపోతున్న >>2



## కోడి గెలిచింది!

### ● పత్తాలేని పోలీసులు ● అడ్డు అదుపు లేని జూదాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 14, ప్రభాతవార్త:** అనుమతులు లేవంటూ హెచ్చరించిన పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు పత్తా లేకపోవడంతో కోడి పందాల రాయుళ్ల చెలరేగిపోయారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న సంక్రాంతికి అనధికార అనుమతులుతో యదేచ్ఛగా పందాలు జరుగుతున్నాయి. కోడిపందాలతో పాటు మద్యం, గుండాట, పేకాట శిబిరాలతో తిరునాళ్ళను తలపించాయి. ఎక్కడికక్కడ పందాలు నిర్వహణకు బరులను ఏర్పాటు చేసిన జూదరులు అనుమతి లేదంటూ హెచ్చరికలు జారీ చేసినా ఏమాత్రం ఖాతరు చేయలేదు. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా తరలివచ్చి పందాల్లో పాల్గొన్నారు. వైఎస్సార్‌సిపి నాయకులు పట్టుబట్టి అనుమతులు ఇప్పించేందుకు ఒత్తిళ్లు తేవడంతో పోలీసులు చేతులెత్తేశారు. దీంతో కోడిపందాలవద్ద బడాబాబులు కార్లతో పాటు, వేలాది వాహనాలు బారులు తీరాయి. సందడిగా మారిన పందాల బరువు నిర్వాహకులు కోడి పందాలతోపాటు పేకాట, గుండాట, మద్యం అమ్మకాలకు పెద్ద మొత్తంలో >>2

## ఓడలరేవు తీరంలో 'కైట్ ఫెస్టివల్'

### కళకళలాడిన సాగర తీరం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ మొదటి రోజైన ఆదివారం అంబేద్కర్ కోనసీమలోని ఓడలరేవు తీరంలో బీచ్ కైట్ ఫెస్టివల్ కోలాహాలంగా సాగింది. సాగర తీరంలో చిన్నారులు మొదలుకొని పెద్ద వారి వరకు పతంగులను ఎగురవేస్తూ ఉత్సాహంగా కనిపించారు. ఓ వైపు సాగర హోరు మరోవైపు పతంగుల జోరుతో ఓడలరేడు. తీరం కళకళలాడింది. మొన్నటి వరకు తెలంగాణాలో ఉన్న పతంగులు సంస్కృతి గోదావరి జిల్లాలకు విస్తరించింది. ఏడేళ్ల క్రితం ఓ చిరు ప్రయత్నంగా ప్రారంభమైన ఓడలరేవు బీచ్ కైట్ ఫెస్టివల్ నేడు కోనసీమకే కేంద్ర బిందువుగా మారింది.

కోనసీమ నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి ఇతర జిల్లాల నుంచి వచ్చిన పర్యాటకులతో ఓడరేవులో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ విజయవంతంగా సాగింది. ఫైట్ ఫెస్టివల్ వ్యవస్థాపక అధ్యక్షుడు తాడి ధర్మారావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అగ్నికుల క్షత్రియ సంఘం అమలాపురం తాలుకా అధ్యక్షుడు కొల్లు సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే పర్యాటకంగా మరింత ముందుకు వెళ్లే అవకాశంఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఓడలరేవు గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్న పెమ్మాడి రమేష్ ఈ బీచ్ కైట్ ఫెస్టివల్ విజయవంతానికి ప్రతీ ఏటా దాదాపు రెండువేల గాలిపటాలను ఉచితంగా బీచ్‌లో పంపిణీ చేస్తూ నిలుస్తున్నారని గ్రామస్థులు కొనియాడారు. బీచ్ కైట్ ఫెస్టివల్‌కు వచ్చిన పర్యాటకులకు ఆహార ఇబ్బంది కలక్కుండా దాదాపు రెండు వేల మందికి ఉచితంగా భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమణ, పాల వెంకటేశ్వరరావు, కలిగిత ఏసురత్నం, మధుర లక్ష్మణ్, తాడి ధనుంజయ, తారడి ఉమా మహేశ్వరరావు, కొల్లు సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.


ఆదివారం సందర్శకులతో నిండిపోయిన ఓడలరేవు తీరం

## అమెరికాలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి14:** ఉన్నత చదువుల కోసం కోటీ ఆశలతో అమెరికా విమానం ఎక్కిన ఓయువకుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. అమెరికా వెళ్లిన రెండు వారాల్లోనే అనుమానస్పద స్థితిలో చనిపోయాడు. రూమ్‌లో ఆ యువకుడితో పాటు మరో యువకుడి మృతదేహాలను గుర్తించిన పోలీసులు.. ఇండియాలోని తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. బాధిత కుటుంబం వెల్లడించిన వివరాల ప్రకారం. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గట్టు వెంకన్నకు ఒక కొడుకు, ఒక కూతురు... డిగ్రీ పూర్తి చేసిన కొడుకు గట్టు దినేశ్ ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లాడు.

16 రోజుల క్రితం వెంకన్న కుటుంబంతో సహా ఎయిర్‌పోర్టుకు వెళ్లి కొడుకుకు సెండాఫ్ ఇచ్చాడు. ఇంతలోనే దినేశ్ చనిపోయాడంటూ అమెరికా పోలీసుల నుంచి సమాచారం అందిందని వెంకన్న చెప్పాడు. దినేశ్ ఉంటున్న రూమ్‌లో ఇద్దరు యువకుల మృతదేహాలను గుర్తించామని చెప్పారన్నాడు. తన కొడుకు దినేశ్‌తో పాటు శ్రీకాకుళం జిల్లాకు చెందిన మరో యువకుడు చనిపోయాడని ఏం జరిగిందనే విషయం ఇంకా తెలియలేదని వివరించాడు.

వార్త

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.

-రామకృష్ణ పరమహంస

# అనుకూలించని దౌత్యబంధం


అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన ప్రజాస్వామ్య దేశంగా భాసిల్లుతున్న భారత్ అంటే ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాలకే కాదు ద్వీపకల్ప దేశాలకు సైతం అక్కసు పెరిగిపోతోంది. ఈర్ష్య అనుకోవాలో, లేక ఎదిగిపోతున్నదన్న దుగ్ధ అనుకోవాలో తెలియదు కానీ పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌నుంచి ఆసియాలోని అగ్రరాజ్యం చైనా దగ్గర్నుంచి అన్నింటికీ కూడా భారత్ కంటిలో నలుసే. తాజాగా భారత ప్రధాని లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల మంత్రులు నోరుపారేసుకోవడం ఈకోవలోకే వస్తుంది. చిన్న దేశం అయినా ద్వీపకల్పం ప్రత్యేకించి పర్యాటకరంగంపైనే ప్రధాన ఆదాయ వనరుగా కొనసాగుతున్న దేశం. ఒక్క భారత్ నుంచే సాలీనా నాలుగైదు లక్షల మంది పర్యాటకులు వెళుతుంటారు. భారతీయులు పరిశుభ్రత పాటించరని ఆ చిన్న దేశం మంత్రులు చేసిన వ్యాఖ్యలకు వారు భారీ మూల్యమే చెల్లించుకున్నారు. వెంటనే వారిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఓపక్క లక్షద్వీప్ అడ్మినిస్ట్రేటర్ సైతం మా ద్వీపంలో మా ప్రధాని పర్యటిస్తే మీకేంటి నొప్పి అని ఘాటుగానే స్పందించినా మాల్దీవులు మాత్రం తన దౌత్యబంధాన్ని తెంచేసుకునే దిశలోనే వెళుతోంది. వాస్తవానికి ఆ దేశంలో గత ఎన్నికల నుంచీ కూడా భారత్‌పై అధికార పార్టీకి గుర్రుగానే ఉంది. ప్రత్యేకించి ఈ దీవుల్లో భారత మిలిటరీ స్థావరాలు సుదీర్ఘకాలం కొనసాగడంపైనే ఆదేశానికి సుతరాము నచ్చడంలేదు. తమ దేశసార్వభౌమ త్వంపై ఇతర దేశాల పెత్తనం ఏమిటని అదే నినాదంతో ప్రస్తుత అధ్యక్షుడు ఎన్నికల్లో గెలిచాడు. ఇండియా ఔట్ అనే నినాదాన్ని మొయిజ్జు బలంగా ఎన్నికల్లో వినిపించాడు. మాజీ అధ్యక్షుడు ఇబ్రహీమ్ వమ్మద్ సోలేహ్ ఇండియాఫస్ట్ అంటూ నినాదాలిచ్చారు. అధ్యక్షుడుగా వచ్చిన మహ్మద్‌మొయిజ్జు మొదటినుంచీ కూడా భారత్‌కంటే చైనావైపే మొగ్గుచూపిస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన మొదటినుంచీ కూడా భారత్ వ్యతిరేక చర్యలకు దిగుతూనే ఉన్నాడు. ఆదేశంలో ఉన్న భారత బలగాలు వెళ్లిపోవాలనే బలంగా చెపుతున్నాడు. ఇక చైనా పరంగా చూస్తే ఈ చిన్న ద్వీపకల్పంలో తన స్థావరాలను పటిష్టం చేసుకోవడం కోసం చైనా తనకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను సైతం అన్వేషిస్తున్నాడు. తన సతీమణి సాజీదా మహ్మద్‌తో కలిసి ఆయన చైనాకు వెళ్లాడు. ఈ వివాదానికి కేంద్ర బిందువులుగా మారిన ప్రజాప్రతి నిధులు సస్పెండ్ అయినా ఈ వివాదం మాత్రం ఎక్కడా సద్దుమణగలేదు. సరికదా రెండుదేశాల దౌత్యబంధంపై ప్రభావం చూపిస్తోంది. పర్యాటకరంగంపై ప్రభావం చూపించింది. ఎవ్వరూ మాల్దీవులకు వెళ్లవద్దని నెటిజన్లు ప్రత్యేక ఉద్యమంగానే ప్రారంభించారు. అంతేకాకుండా ఈజ్‌మై ట్రిప్ వంటి సంస్థలు తమ విమాన బుకింగ్‌లను కూడా నిలిపివేసాయి. ఫలితంగా మాల్దీవుల పర్యాటక ఆదాయం మరింతగా పడిపోయింది. ఇంత జరుగుతున్నా అధ్యక్షుడు మొయిజ్జుకు తెలిసిరాలేదనే చెప్పాలి. చైనాకు వెళ్లి తమ దేశానికి పర్యాటకులను పంపించాలని, మా దేశంలో అన్ని వసతులు కల్పిస్తామంటూ ప్రాధేయపడటం ఆ దేశ సార్వభౌమత్వాన్ని మరొకరి వద్ద తాకట్టుపెట్టినట్లే భావించాలి. అందువల్లనే నష్టనివారణ కోసం మొయిజ్జు దంపతులు ఐదురోజులపాటు అధికారిక పర్యటనకు వెళ్లారు. భారత్ అంటే గిట్టని చైనా సహజంగానే మాల్దీవులను అక్కున చేర్చుకుంది. భారత్‌కు వ్యతిరేకంగా ఏచిన్న అవకాశం లభించినా చైనా వదులుకోదన్న సంగతి తెలిసిందే. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌ను చేర్చుకుంది. ఐక్య రాజ్యసమితి భద్రతా మండలిలో సైతం పాక్‌కు వెన్నుదన్నుగా నిలుస్తోంది. భారత్ ప్రవేశపెట్టిన ప్రతి తీర్మానానికి మోకాలడ్డుతోంది. ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంకకు నిధులు ధారాళంగా ఇస్తామని ఎరవేసింది. ఇప్పుడు భారత్‌తో అత్యంత సన్నిహితంగా మెలిగే మాల్దీవులను తనవైపునకు తిప్పుకుంది. దౌత్యపరమైన అంశాల్లోకూడా చైనా జోక్యం ఆదేశం పతనానికి అడ్డంపడుతున్నదని స్పష్టం అవుతోంది. పైకి ఈ మూడుదేశాలమధ్య త్రైపాక్షిక సంబంధాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని నీతులు చెపుతున్న చైనా భారత్‌పై మాల్దీవుల ప్రజాప్రతి నిధులు చేసిన వ్యాఖ్యలను ఇప్పటివరకూ ఖండించలేదు. పైగా ఏదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా సహించబోమంటూ హెచ్చరికలు జారీచేసింది. అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా చేయాల్సిన కుట్రలన్నీ చేస్తోంది. చైనా మాల్దీవుల మధ్య ఉన్న సంబంధాలు మరింత మెరుగుపడతాయని, కొత్త శిఖరాలకు చేరతాయంటూ ఆదేశానికి భరోసా కూడా ఇచ్చింది. భారత్‌పై వ్యతిరేకత వెళ్లగక్కిన మాల్దీవుల అధికార పార్టీకి గడ్డుకాలం దాపురిస్తోందన్నది మాత్రం మరిచిపోయింది. ఏకంగా అధ్యక్షుడిని పదవీచ్యుతి చేసేందుకే అక్కడి ప్రతిపక్షాలు నడుంబిగించాయి. మొయిజ్జుపై అవిశ్వాస తీర్మానానికి పిలుపు నిచ్చారు. మాల్దీవుల్లో స్థిరమైన విదేశాంగ విధానం కొనసాగాలంటే మొయిజ్జు గద్దెదిగిపోవాలన్న ఏకైక సందేశంతో ప్రతిపక్షాలు అవిశ్వాసంపై పనిచేస్తున్నాయి. ఆ దేశ పార్లమెంటరీ మైనార్టీ నాయకుడు ఆలీ అజీమ్ కనుసన్నల్లో ఈ అవిశ్వాసం వ్యవహారం నడుస్తోంది. అదే జరిగితే ప్రస్తుత అధ్యక్షుడు మొయిజ్జు తనంత తానుగా రాజీనామా చేయడమే ఆయన గౌరవాన్ని ఇనుమడింప చేసుకున్నట్లవుతుంది. అయితే మొయిజ్జు వ్యవహారశైలి చూస్తే విదేశీ జోక్యంతో అయినా తన పదవిని కాపాడుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే భారత్‌పై అనవసర వ్యాఖ్యలు చేసి మాల్దీవులు తన కొరివితో తానే తలగోక్కున్నట్లయిందనడం అతిశయోక్తి కాదనిపిస్తోంది.

తెలివిగలవారు ఎప్పుడూ కూడా ఇతరులు వైఫల్యం చెందిన చోట నుంచి విజయాన్ని సాధించడం ప్రారంభిస్తారు.



ఎల్‌స్టోన్

నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.



షేక్స్పియర్

# వ్యవసాయంలో ప్రైవేటు జోక్యాన్ని నివారించాలి

**రైతుల వ్యవసాయం సజావుగా సాగాలన్నా, మనదేశ వ్యవసాయ రంగంలో సామ్రాజ్యవాదుల జోక్యాన్ని అరికట్టాలి. విదేశీ బిటి, హైబ్రీడ్ విత్తనాల స్థానంలో దేశీయ విత్తనాలను అభివృద్ధి చేయాలి. అన్నిరకాల పంట ఖర్చులను లెక్కించి దానిపై 50శాతం పెంచి మద్దతు ధర ప్రకటించి, దానికి చట్టబద్ధత కల్పించాలి. ప్రభుత్వ సంస్థలే రైతులనుండి పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలి. ఎరువుల, విత్తనాల, డీజిల్ సబ్సిడీలు ఎక్కువగా పెంచాలి. 4 శాతానికి రైతుల అవసరం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి.**

**బొల్లిముంత సాంబశివరావ**

దేశంలో కార్పొరేట్ సంస్థల అధిపతులు ప్రపంచ ధనవంతుల జాబితాలో స్థానం పొందితే, దేశానికి అన్నం పెట్టే రైతులు మాత్రం ఆత్మహత్యల జాబితాలోకి చేరుతున్నారు. ఈ జాబితా నిరంతరం పెరుగుతూ ఉండి ప్రజాతంత్రవాదులు, రైతాంగ ప్రయోజనాలు కోరుకునే మేధావులు, జర్నలిస్టులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎవరు కాదన్నా ఔనన్నా భారతదేశం వ్యవసాయక దేశం. 68% ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో నేడు కూడా 14.5%వాటా కలిగి ఉంది. 2020 లెక్కల ప్రకారం దేశ మొత్తం కార్మికుల్లో 41.48% వ్యవసాయ కూలీలుగా ఉన్నారు. భారతదేశంలో జరిగిన మొత్తం ఆత్మహత్యల్లో దాదాపు 12% రైతుల ఆత్మహత్యలున్నాయి. దాదాపు 68% మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పిస్తున్న దేశ వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోవడానికి, రైతులు బలవన్మరణాల పాలు కావడానికి కారణమేమిటి? ఆ కారణాలు తెలిసినప్పుడే సంక్షోభ మూలాలు అర్థమౌతాయి. బ్రిటిష్ వలస పాలకుల నుండి అధికారాన్ని చేతులుమార్చుకున్న దేశీయ పాలకులు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు, విదేశీ గుత్త పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుకూలమైన విధానాలు అధికార మార్పిడితోనే ప్రారంభించారు. దేశీయ బడాబూర్జువా వర్గం సామ్రాజ్యవాదానికి దళారీ వర్గంగా వలసపాలన దగ్గర నుంచి నేటి వరకు పనిచేస్తూనే ఉంది. దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగాన్ని దేశీయ ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించటానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రణాళికలురూపొందించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. 1951 సెప్టెంబర్ 27న వ్యవసాయ శాఖ నిర్వహించిన సదస్సులో దేశంలోని భూములు, పంటలు, వాతావరణాలను పరిగణలోకి తీసుకుని భారతీయ వ్యవసాయాన్ని పునరుజ్జీవింప చేయటానికి కార్యక్రమం రూపొందించారు. ప్రతిగ్రామంలోని ప్రతి సెకను పరిగణలోకి తీసుకోవటం అత్యంత అవసరమనిగుర్తించారు. భారత దళారీపాలకులు అలాంటి విధానాలు అమలు జరపకుండా సామ్రాజ్యవాదులు ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదులు ప్రయోజనాలకు అనుకూలమైన విధానాలు ప్రవేశపెట్టారు. అమెరికా నమూనా వ్యవసాయాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టటానికి అమెరికా ఫౌండేషన్లు, అమెరికా ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు ముఖ్యపాత్రను నిర్వహించాయి. వ్యవసాయ విస్తరణలోనూ 1952నుండి ఫోర్డ్ ఫౌండేషన్ పని చేసింది. భారత వ్యవసాయానికి సరికొత్త రూపం ఇవ్వటానికి 1953 నుండి రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ పనిచేసింది. 1905లో ఏర్పడిన భారత వ్యవసాయ పరిశోధనాసంస్థను 1958లో పునరుద్ధరించారు. భారతీయులను అమెరికన్ సంస్థలకు పంపించటానికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని రాక్ ఫెల్లర్ సంస్థ అందజేసింది. ఇలా వెళ్లిన వారు అమెరికా వ్యవసాయం విధానాలను ప్రచారం చేయాలి. మూడవ ప్రపంచ దేశాలకు చెందిన రైతులు, శాస్త్రవేత్తలు అవమానించారు. ఆ విధంగా భారత వ్యవసాయ రంగంపై అమెరికా ఆధిపత్యానికి పునాదులు పడ్డాయి. భారత పాలకులు కూడా దేశంలోని వివిధ ప్రాంతాల వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన విత్తనాలు అభివృద్ధి చేసి ఆహార ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించేందుకు రైతులను ప్రోత్సహించే విధానాలు చేపట్టలేదు. అమెరికా నుండి ఆహార ధాన్యాల దిగుమతికి ప్రాధాన్యత ఇచ్చారు. దానిపై ఆహార ధాన్యాలకు ఆధారపడ్డారు. ఫలితంగా దేశం తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. దాని నుండి బయటపడటానికి పిఎల్ ఒప్పందం ద్వారా అమెరికా నుండి గోధుమలను దిగుమతి చేసుకున్నారు. తమ కంపెనీల విత్తనాల, ఎరువుల, పురుగుల మందుల వ్యాపారం కోసం ప్రపంచ బ్యాంక్ ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు హరిత విప్లవం ప్రారంభించామని భారత ప్రభుత్వంపై అమెరికా వత్తిడి చేయించింది. 1967-68 అధికారికంగా భారత దేశం హరిత విప్లవాన్ని ప్రారంభించారు. విదేశాల



నుంచి హైబ్రీడ్ విత్తనాలు, ఎరువులు, తెగుళ్ల నివారణకు పురుగు మందులు దిగుమతి అయ్యాయి. హరిత విప్లవానికి ముందు వ్యవసాయోత్పత్తులు అంత తక్కువగా ఏమీ లేవు. హరిత విప్లవంలో ప్రవేశించిన విత్తనాల వలన ఉత్పత్తులు విపరీతంగా పెరిగిందీ లేదు. హరిత విప్లవం ద్వారా కొద్ది దిగుబడి పెరిగినా, అంతకన్నా ఎక్కువగా పంట ఖర్చులు పెరిగాయి. దేశీయ విత్తనాల అభివృద్ధి ఆగిపోయింది. రసాయనిక ఎరువుల వాడకంతో భూమి గుల్లబారి సారం కోల్పోయింది. రసాయనిక ఎరువులు వాడందే దిగుబడి రాని పరిస్థితి ఉత్పన్నమైన దేశంలో విదేశీకంపెనీల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వ్యాపారం, లాభాలు మాత్రం విపరీతంగా పెరిగింది. పాలకులు విధానాలతోపాటు, బహుళ జాతి సంస్థలు వ్యవసాయ రంగంలో చొరబడటం వలన సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. 1952లో దేశంలోఎకరా సేద్యపు ఖర్చు 56రూపాయలు అయితే నేడు 40వేలకు పెరిగింది. సేద్యపు ఖర్చులకు అనుగుణంగా పంటలకు ధంలు లభించకపోవటం, ప్రభుత్వమద్దతు ధరలు రైతులప్రయోజనాలను విస్మరించటంవల్ల రైతాంగం అప్పుల పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 2014ఎన్నికల ప్రచారంలో మోడీ రైతుల గురించి అన్నమాటలు గమనిద్దాం. మన రైతులను ఉచ్చులోకి నెట్టగూడదు. రైతులు భారీ రుణాలు తీసుకోగూడదు. షావుకారు తలుపులు తట్టాల్సిన అవసరం లేదు. రైతుల రుణాలు రద్దుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? రైతుల పరిస్థితి మెరుగుపడితే, వారికే కాకుండా పొలాల్లో పని చేసే చాలామందికి ఉపాధిఇస్తుంది. ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఇవన్నీ జరుగుతాయని అన్నారు. అధికారంలోకి వచ్చినతర్వాత రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ, అందుకు చర్యలు తీసుకోలేదు. దేశంలో రైతులపై సగటు రుణభారం లక్షపైగా ఉంది. రుణమాఫీ దేశానికి నష్టం అన్నాడు. రైతులు బడా వ్యాపారుల చేతుల్లో పెట్టే విధంగా మూడు వ్యవయసాయ చట్టాలు చేశాడు. వాటిని రైతాంగం వీరోచితంగా తిప్పికొట్టారు. పాలకుల విధానాల వలన అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులబలవన్మరణాలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. మోడీ పాలనలో ఇంకా ఎక్కువయ్యాయి. నేషనల్ క్రైమ్ రికార్డుల బ్యూరో, భారత హోంమంత్రిత్వశాఖ కార్యాలయం 1950నుండి ఆత్మహత్యల గణాంకాలను నివేదికగా సేకరించి ప్రచురిస్తున్నది. వీటి లెక్కల్లో వెలుగులోకి రానివి చాలా ఉంటాయి. నేషనల్ క్రైమ్ రికార్డులబ్యూరో ప్రకారం 1995-2014 మధ్య2,96,438 మంది రైతులు బలవన్మరణాలకు గురైనారు. అత్యధికంగా మహారాష్ట్రలో 60,750 మంది రైతులు ఈ జాబితాలో ఉన్నారు. 2010-11లో 15,964మంది రైతులుబలవన్మరణాలకు గురైనారు. 2001 నుండి ప్రతి సంవత్సరం 15వేలమంది రైతులు బలవన్మరణాల పాలైయ్యారు. ఆత్మహత్యలు చేసుకున్నవారిలో ఎక్కువ మంది 30నుండి 59 సంవత్సరాల మధ్యవయస్సు గలవారే. ఆత్మహత్యలకు అత్యంత ప్రభావంతమైన రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, సరళీకరణ తర్వాత30సంవత్సరాల్లో 3లక్షల,50వేల మంది రైతులు బలవన్మరణాల పాలై మొత్తం లక్షా, 474 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు దేశం మొత్తం మీద 33లక్షల మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. విత్తనాల, ఎరువుల, పురుగుమందుల, డీజిల్ ధరలు పెంచి సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగేలా చేసి సేద్యం దండగ అన్న అభిప్రాయం వారిలో కలిగేలాచేసి, వారి భూములను కార్పొరేట్, కాంట్రాక్ట్ సేద్యానికి అప్పగించటం లేదా అమ్మివేసే పరిస్థితులు కల్పిస్తున్నది. మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలు కూడా అందులోభాగమే. భారత దేశంలో రైతాంగం ఆత్మహత్యలకు కారణాలపై నిపుణులుచెబుతున్న విషయాలు ఇలా ఉన్నాయి. ఉత్సా పట్నాయక్, జయంతి ఘోష్, ప్రభాత్ పట్నాయక్ వంటి ఆర్థిక వేత్తలు ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణకు అనుగుణమైన ఆర్థిక విధానంలో మార్పులే రైతుల ఆత్మహత్యలకు కారణమని చెబుతున్నారు. అనేక మంది సామాజిక కార్యకర్తలు సమూహాలు, అధ్యయనాలు ఖరీదైన జన్యపరంగా మార్పుచెందిన పంటలు రైతుల బలవన్మరణాల మధ్య ఉన్న సంబంధాన్ని పేర్కొన్నాయి. బీటీ విత్తనాలు, సాధారణ విత్తనాలకంటే ఖరీదు రెండురెట్లు ఎక్కువ. అధిక ఖర్చుల కారణంగా ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవటం రైతుల మరణాలకు కారణాలని చెబుతున్నాయి. దేశంలో రైతుల బలవన్మరణాలు ఆగాలన్నా, రైతుల వ్యవసాయం సజావుగా సాగాలన్నా, మనదేశ వ్యవసాయ రంగంలోసామ్రాజ్యవాదుల జోక్యాన్ని అరికట్టాలి. విదేశీ బిటి, హైబ్రీడ్ విత్తనాల స్థానంలో దేశీయ విత్తనాలను అభివృద్ధి చేయాలి. అన్నిరకాల పంట ఖర్చులను లెక్కించి దానిపై 50శాతం పెంచి మద్దతు ధర ప్రకటించి దానికి చట్టబద్ధత కల్పించాలి. ప్రభుత్వ సంస్థలే రైతులనుండి పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలి. ఎరువుల, విత్తనాల, డీజిల్ సబ్సిడీలు ఎక్కువగా పెంచాలి. 4 శాతానికి రైతుల అవసరం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి. ●

# ఆన్‌లైన్ ఆటలతో జీవితాలు బలి!

**మోటె చిరంజీవి**

ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలామంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో ఆటలుఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులు తీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు. డబ్బులకోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనుకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా ఆదమరచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20నుండి35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్‌ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మి, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్‌లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటుపడి జీవితాన్ని బలితీసుకునే దిశగా వెళ్తున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్‌గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొనిపోతున్నారు. కరోనా సమయంలో పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారు ఈజీగా డబ్బులుసంపాదించాలనే యావతో ఆన్‌లైన్ ఆటలకు ఆడిక్ట్‌అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్‌చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్‌ఆడితే సంపాదించవచ్చు అన్నఆశలతో అప్పులుచేసి, అప్పుల ఊబిలో చిక్కుకొని కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్లు మొదట్లో కావాలనే కొంతడబ్బును యూజర్లు గెలుచుకునేలా చేశారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్న మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తుంటారు. ఇలా నిండా మునిగిపోతుంటారు. కొద్దిరోజులుగా రాష్ట్రంలో చాలా మంది యువత ఇలాగే నష్టపోయారు. ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు, వెబ్‌సైట్‌ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటిఎం, ఫోన్‌పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీఇస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీవంటి గేమ్‌లకు రూ.50నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్‌ఆడేవారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతోపాటు గేమ్‌లకు రివార్డ్స్ఇస్తూ ఆకర్షిస్తుంటారు. టి20లు వన్డేలు, ఐపిఎల్, ఆఖరికి టెస్ట్‌మ్యాచ్లు, ప్రోకబడ్డీ, రమ్మీ, పేకాట, వీడియో గేమ్స్ ఇలా ఆన్‌లైన్ మోసానికి బలవుతూ ఉన్నారు. మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేలల్లో ఆశపెట్టి లక్షలుదోచేస్తున్నారు. నేటి యువతీ యువకులు పలురకాల ఆటలపై ప్రజల్లో ఉన్నమోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటిద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు ఈ బెట్టింగ్ ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా. ఇంకా కొన్ని యాప్‌లను గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లివారే రుణాలుఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్‌ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసుకుంటున్నారు. ●

# ప్రజావాక్కు

## హోమియోవైద్యంపై అవగాహన అవసరం

ఒకప్పుడు హోమియో వైద్యం చాలా చౌకగా లభించేది. ఇప్పుడు కార్పొరేట్ స్థాయికి వెళ్లింది. ప్రభుత్వాలు హోమియో ఆస్పత్రులు స్థాపించాలి. ఉచితంగా మందులు ఇవ్వాలి. సాధారణంగా ఇంగ్లీషు వైద్యంలో వ్యాధి తగ్గకపోతే, ప్రజలుహోమియో వైద్యాన్ని అనుసరిస్తారు. చాలా మొండి వ్యాధులు హోమియో వైద్యంతో చికిత్స చేయడం జరిగింది. కనుక ప్రతీజిల్లాలోనూ హోమియో ఆస్పత్రి తెరవాలి. హోమియో డాక్టర్లని నియమించాలి. ప్రైవేట్ హోమియో వైద్యానికివేలల్లో ఖర్చుఅవుతోంది. కెజిహెచ్‌లో హోమియో విభాగం ఉన్నప్పటికీని ఆశించినవిధంగా పని చేయడంలేదు. హోమియో వైద్యం చాలానెమ్మదిగా పనిచేస్తుందని చాలామంది ఆరోపిస్తుంటారు. కాని హోమియో మందు చాలా త్వరగా పనిచేస్తాయని రుజువు అయింది.

-వి.వివేకి, విశాఖపట్నం

## నిధులు కేటాయించాలి

సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధపడుతూ ఉన్నాయి. దీనికి ధనం ఎవరిస్తున్నారు అని ప్రశ్నించుకుంటే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజానాయకులు కానేకాదు. బడా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు, పేదవర్గాల వారు అంత కన్నాకానేకాదు. అత్యధిక సంపన్నులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూనే ఉంటాయి. వారి నుండి పార్టీ ఫండింగ్ పొందడానికి ఆయా రాజకీయ పార్టీలు వారికి తగిన విధంగా సహాయం చేస్తూ ఉంటాయి. వారు పన్నులు చెల్లించడం లేదనేది నిజం. పేద వర్గాల వారి పేదరికం డెఫినిషన్ మారిపోయింది.

-వి.భాస్కర్‌రావు, బొబ్బిలి

## ప్రత్యామ్నాయ పార్టీలు ఉండాలి

తాము దేశాన్ని రాష్ట్రాలను బాగు చేస్తున్నామని ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తమది సుపరిపాలన అని అందుకే మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపొందామని గొప్పలు చెప్పుకుని సంబరపడ్డారు నరేంద్రమోడీ. తాము గెలిచామన్న అహం కారాన్ని ప్రదర్శించారు. అయితే కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోలేదు. మూడు రాష్ట్రాలలోను బిజెపికి ప్రధాన పోటీదారుగా నిలిచింది. హోదా కాంగ్రెస్ పార్టీకి దక్కాయి.

-ఎం.శివరాజు, హైదరాబాద్

## పెరుగుతున్న వృద్ధుల సంఖ్య

కాలం మారుతోంది. వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. కొందరు వృద్ధులను చాలా మంది పిల్లలు రోడ్లపై, బస్టాండ్లలో వదిలేసి వెళ్లిపోతున్నారు. వారికి ప్రభుత్వం వృద్ధాశ్రమాలు కట్టించాలి. ప్రైవేట్ వృద్ధాశ్రమాలు కట్టి, ప్రైవేట్ వ్యక్తులు బాగా ధనం సంపాదిస్తున్నారు. ఒకరి అవసరం, ధనం ఆర్జనకి పనికి రాకూడదు. డబ్బున్న వాళ్లసంగతి సరే. పేదవారి సంగతి ఏమిటి? ప్రతి జిల్లాలోనూ వృద్ధాశ్రమం, ఉచిత వైద్యం కల్పించాలి. పార్టీలు, కేంద్రరాష్ట్రాలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం వృద్ధాశ్రమాలు నెలకొల్పి, ఆసరా లేని వృద్ధులను ఆదుకోవాలి. శరీరం పడిపోయినప్పుడు, అన్ని లాంచనాలతో మహాప్రస్థానం కలిగించాలి. ఎవ్వరూనిత్యయవ్వనునిగా ఉండిపోరని వృద్ధాప్యం బాల్యం యవ్వనంతరువాతవచ్చే స్థితినిఅందరూ గ్రహించాలి.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

## గ్రంథాలయాలపై దృష్టి పెట్టండి

రాష్ట్రంలో ఉన్న పలుజిల్లా కేంద్ర, శాఖా గ్రంథాలయాల పరిస్థితి పాఠకుల్లో గుబులు పుట్టిస్తోంది. శిధిలావస్థలో కొన్ని గ్రంథాలయాలున్నాయి. బోర్డుసీలింగ్ ఊడటంతో పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించాలి. పోటీ పరీక్షలకు ఉపయోగపడే న్యూసిలబస్ పుస్తకాలు అందుబాటులో ఉండేలా సరిపడే సిబ్బంది ఉండేలా ప్రభుత్వ అధికారులు స్పందించి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## చదువులపై ఆంక్షలు ఎత్తివేయాలి


అఫ్ఘానిస్థాన్ తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమ చదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది. నాటో, అమెరికా సేనలు అఫ్ఘానిస్థాన్ నుంచి నిష్క్రమించాయి. అనంతరం కొద్ది రోజులకే తాలిబన్ల కన్ను బాలికల చదువులపై పడింది. ఆరో తరగతి నుంచి చదవడానికి వీలు లేదని ఆంక్షలు పెట్టింది. ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు. తాలిబన్ల చర్య ఉన్న చదువును చదవాలనే బాలికల ఆశలను నిరాశకు గురిచేస్తుంది.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

# వర్సిటీల్లో ఎంఫిల్ కోర్సు రద్దు సబబేనా?

**డాక్టర్.కోలాహలం రామ్ కిషోర్**

ఈ అకాడమిక్ ఇయిర్‌లో మన దేశ విశ్వవిద్యాలయాల్లో ఎంఫిల్ కోర్సులో చేరాలని ఉత్సాహపడుతున్నవిద్యార్థుల అభిలాషను నిరుత్సాహపరుస్తూ గతనవంబర్ 2022న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆ కోర్సును రద్దు చేసినట్లు చేసినప్రకటన వారిని తీవ్రనిరాశకు గురిచేసింది. అయితే దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈఎంఫిల్ కోర్సు ఎందుకు రద్దు చేశారో కారణాలను మాత్రం యూజీసీ ప్రకటించలేదు. ఒక కోర్సును కొనసాగించాలా? తిరస్కరించాలా? దాని స్థానంలో మరో నూతన కోర్సును ప్రవేశపెట్టాలా అనే విషయంలో అంతిమనిర్ణయం తీసుకొనే అధికారం యూజీసీకి ఉంది. దానిని ఎవరూ ప్రశ్నించటం లేదు. అయితే ఒక కోర్సును ప్రారంభించటానికి లేదా అర్థాంతరంగా రద్దు చేయటానికి సహేతుక కారణాలను వెల్లడించడం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఎంఫిల్ అనేది పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత పరిశోధన కోసం చేసి షార్ట్‌టరమ్ కోర్సు. ఇది పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు డాక్టోరల్ కోర్సుల మధ్య ఉన్నటువంటి మిడ్‌వే కోర్సు. పీహెచ్‌డీ అనేది దీర్ఘకాలిక పరిశోధన కోర్సు. ఇది సైన్స్ సబ్జెక్టులలో దాదాపు నాలుగు సంవత్సరాల వరకు కాలపరిమితి ఉంటుంది. (అవసరమైతే రీసెర్చ్ సూపర్‌వైజర్ అనుమతితో కాలపరిమితి యూనివర్సిటీ పొడిగిస్తుంది. అలాగే ఫీల్డ్ డేటాకలెక్షన్‌పై ఆధారపడిన ఆర్ట్స్, సోషల్ సైన్స్, హ్యూమానిటీస్ సబ్జెక్టులకు 4-5 సంవత్సరాలకు మించి కాలపరిమితి ఉంటుంది. పిహెచ్‌డీ వంటి దీర్ఘకాలిక కోర్సును కొనసాగించలేని వారు కేవలం మూడు సెమిస్టర్‌ల వరకు మాత్రమే ఉండే ఎంఫిల్‌ని రీసెర్చ్ స్కాలర్లు ఎంచుకోవచ్చు. గతంలో యం.లిట్ కోర్సు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ తర్వాత అనేక విశ్వవిద్యాలయంలో ఉనికిలో ఉండేవి. కానీ, 1970లలో, ఈ కోర్సుకు బదులు కొత్తగా ఎంఫిల్‌తో దానిని భర్తీ చేశారు. ఆవిధంగా పరిశోధన ద్వారా పేరుమాత్రమే ఎంఫిల్ డిగ్రీకి మార్చబడింది. తత్వశాస్త్రం సాహిత్యంతో సహా అనేక రంగాలకు కలిగి ఉన్నందున ఇది మాస్టర్ ఆఫ్ లిటరేచర్ కాదు, పిహెచ్‌డిలోవలె మాస్ట్‌ఆఫ్ ఫిలాసఫీ చేపట్టాలనుకుంటే ఎంఫిల్ వంటి షార్ట్‌డ్యూరేషన్ కోర్సును ఎంచుకుంటారు. యూనివర్సిటీలు, ఐఐటీలు, ఐఐఎంలు, ఇతర జాతీయ పరిశోధనా సంస్థల్లో టీచింగ్/పరిశోధనా పొజిషన్‌లను స్వీకరించడానికి, పీహెచ్‌డీ అవసరం. అయితే, ఇటీవల కాలంలో యూజీసీ ఏదైనా అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలల్లో ఫ్యాకల్టీగా పనిచేయటానికి ప్రవేశస్థాయిలో పీహెచ్‌డీ అర్హత తప్పనిసరి కాదని యూజీసీ తెలిపింది. నిజానికి టీచింగ్, రీసెర్చ్, అనేవి ఒకే నాణేనికి ఉండే రెండు పార్శ్వాలు వంటివి. టీచింగ్ ప్రొఫెషన్‌లో పనిచేసే ప్రతిఒక్కరికి చక్కటి బోధనా





నైపుణ్యాలతోపాటు పరిశోధనా దృక్పథం ఉండటం అవసరం. ఇవి రెండూ పరస్పర ఆధారితాలు. పోషకాలు కూడా. వీటిని విడివిడిగాచూడలేం. ఇంటర్మీడియట్ స్థాయిలోబోధించే లెక్చరర్లకు మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ చాలావరకు ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఇంటర్ విద్యార్థులు 15-16 సంవత్సరాల టీన్ ఏజ్‌లో ప్రవేశిస్తారు. ఆ వయసులోని వారి మానసికస్థితి భిన్నంగా ఉంటుంది. మలుపు తిప్పే పరిస్థితి ఉంటుంది. కనుక వారికి బోధించటానికి జూనియర్ కాలేజీల్లో పనిచేసే జూనియర్ లెక్చరర్లకు ఎడ్యుకేషన్ సైకాలజీలో శిక్షణ పొందటం అవసరం. కానీ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆ నిబంధన విధించలేదు. ఇక అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో వందశాతం బోధనే ఉంటుంది. పరిశోధనా అవకాశాలు, వనరులు, వసతులు ఉండవు. కనుక వారికి పీజీతోపాటు పరిశోధనా దృక్పథం కోసం ఎం.ఫిల్ డిగ్రీ ఉంటే సరిపోతుంది. ఇవి మైనర్, మేజర్ రీసెర్చ్‌లను పూర్తి చేయటానికి అధ్యాపకులకు ఉపయోగపడతాయి. యూనివర్సిటీ సర్వీసులలోకి వెళ్లదలచిన వారికి పి.హెచ్.డీ తప్పనిసరిగా అవసరం అవుతుంది. అక్కడ పీజీ విద్యార్థులకు బోధనతోపాటు పరిశోధనా నైపుణ్యాలు అలవాటుకావాలి. అంతేకాకుండా యూనివర్సిటీలుపీహెచ్‌డీ కోర్సులతోపాటు అనేకవిషయాల్లోరిసెర్చ్ ప్రాజెక్టులనుకూడా అనుబంధంగా చేపడతాయి. యూనివర్సిటీలు ప్రధానంగా పరిశోధనా కేంద్రాలుగా ఉంటాయి. ఏదైమైనా, పరిశోధన అనేది ఇప్పటివరకుఅన్వేషించని అంశాన్ని ఎంచుకున్న సరికొత్త విషయం. దాన్ని క్రమబద్ధమైన విచారణచేసి, పరిశోధనతో కొత్త జ్ఞానాన్ని వెలికితీయడం కావచ్చు లేదా ఇప్పటికే ఉన్న జ్ఞానావిష్కరణ ఈసమాజానికి భౌగోళిక సరిహద్దులు లేని మానవ కళ్యాణానికి తోడ్పడాలి. బోధనకోసం పరిశోధన అనేక స్వాభావిక ప్రయోజనాలను అందిస్తుంది. పరిశోధన తనంతట తానుగా నిలబడగలిగినప్పటికీ, బోధనకు పరిశోధనతో విలువను నూతనంగా జోడిస్తుంది. పరిశోధనా డిగ్రీని కలిగి ఉన్న ఉపాధ్యాయుడు తన బోధనకు క్లిష్టమైన, విశ్లేషణాత్మక విధానాన్ని అభివృద్ధి చేస్తాడు. అతడు విద్యార్థులలో హేతుబద్ధత, ప్రశ్నించేవైఖరిని పెంపొందించగలగుతాడు. విద్య ఉద్దేశ్యం దాని సంపూర్ణతలోజ్ఞానాన్ని పొందటం. పరిశోధనా బోధనను అత్యంత ప్రభావవంతమైన మార్గంలో భర్తీచేస్తుంది. విశ్వవిద్యాలయాలు, జాతీయఉన్నత విద్యాసంస్థలో అధ్యాపకులుగా పరిశోధకులకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది కారణం. ఎంఫిల్‌అవశ్యకత పీహెచ్‌డీ వంటి పరిశోధనా కోర్సులకు ఎక్కువ సమయం పడుతుందికాబట్టి, కాలేజీ స్థాయిలో టీచింగ్ పొజిషన్‌లను చేపట్టాలనే ఆసక్తి ఉన్నవారు ఎంఫిల్‌వంటి సంక్షిప్తకోర్సుతో బాగా రాణించగలుతారు. గతంలో విద్యానిపుణుల తమ విజ్ఞతతో ఎంఫిల్ కోర్సును రూపొందించారు. విదేశాల విశ్వవిద్యాలయాలు సైతంఎంఫిల్‌ను ఇప్పటికీ కొనసాగిస్తున్నాయి. ఎంఫిల్ కోర్సులో పరిశోధన మూలాధార సూత్రాలు పరిశోధకుడికి అందించబడతాయి. పరిశోధన సాధారణ సూత్రాలు ప్రతిబ్రాంచ్‌కు సాధారణం. ఇది ఎంఫిల్ కోర్సు కళాశాల స్థాయిలో కాబోయే ఉపాధ్యాయుడు సమర్థవంతమైన ఉపన్యాసకుడిగా రాణించటానికి తగినంత సమాచారం అందిస్తుంది. ●

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

15-1Pg5:Layout 1 1/1/02 8:03 AM Page 1



# మాల్దీవుల నుంచి భారత్ సేనలు వైదొలగాలి

## 15వ తేదీలోపు దేశం వీడాలని అధ్యక్షుడి అల్టిమేటం



**న్యూఢిల్లీ, జనవరి 14:** మాల్దీవుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు తమ దేశంలోని భారత సేనలు మొత్తం ఈనెల 15వ తేదీకల్లా వెళ్లిపోవాలని గడువు విధించారు. ప్రధానిమోడీ లక్షద్వీప్ పర్యటన తర్వాత మోడీపై ఆదేశ ఎంపిలు ముగ్గురు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దౌత్యపరమైన వివాదాలు కూడాపెరిగాయి. మాల్దీవులకు వెళ్లవద్దని నెటిజన్లు సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారంతో మొయిజ్జు ముందునుంచి తనకు అనుకూలం అని భావించిన చైనాతో దోస్తీ కట్టారు. చైనా పర్యటన నుంచి తిరిగిరాగానే మొయిజ్జు ఈప్రకటన చేయడం గమనార్హం. అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొట్ట మొదటిసారి చైనాకు అధికారికంగా మొయిజ్జు పర్యటించారు. భారత్‌తో నెలకొన్న దౌత్యపరమైన వివాదాల నేపథ్యంలో తమ దేశంనుంచి ఈనెల 15వ తేదీలోపు భారత సైనికబలగాలు మొత్తం వెళ్లిపోవాలని ఆదేశించడం ఇపుడు భారత్‌కు మరింత ఆగ్రహం కలిగిస్తోంది. మాల్దీవులు ఇటీవలే చైనాతో తనసంబంధాలను మరింత మెరుగుపరుచుకుంటున్నది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రులు ముగ్గురినీ తొలగించినప్పటికీ మాల్దీవుల్లోని ప్రతిపక్షం మాత్రం ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేసింది. అయితే అధ్యక్షుడు మాత్రం మాది చిన్న దేశమే కావచ్చు.కానీ మా దేశ అంతర్గత వ్యవహారాల్లో మరొక దేశం జోక్యంచేసుకుంటే సహించేది లేదని అంతేకాకుండా తమపై పెత్తనంచేయడానికి మేం ఎవరికీ లైసెన్సు ఇవ్వలేదని వెల్లడించి మరింత వివాదాస్పదం అయ్యారు. మాల్దీవుల పబ్లిక్‌పాలసీ కార్యదర్శి మాట్లాడుతూ భారతీయ సైనికసిబ్బంది మాల్దీవుల్లో ఎంతమాత్రం ఉండడానికి వీలులేదని, అధ్యక్షుడు డా.మహనమద్ మొయిజ్జు విధానం అని ఇదే మా ప్రభుత్వ విధానమని కూడా ప్రకటించారు. సుమారు 88 భారతీయ బృందాలు ఇపుడు మాల్దీవుల్లో ఉన్నాయి. తమ గడ్డపై విదేశీ సైన్యం ఎంతమాత్రం ఉండకూడదని అధ్యక్షుడు కూడా గతంలోనే ప్రకటించారు. ఇండియా ఔట్ ప్రచారంతోనే ప్రస్తుత అధ్యక్షుడు అధికారంలోకి రాగలిగారు. ఇందుకోసం భారత్‌కూడా రెండుదేశాలతోకలిపి ఉన్నతస్థాయి కీలక కమిటీని సంప్రదింపులకు నియమించింది.

మొదటి సమావేశం మాలే విదేశాంగమంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగింది. భారత హైకమిసనర్ మును మహావర్ ఈ సమావేశానికి హాజరయ్యారు. నజీమ్ మాట్లాడుతూ తాము చెప్పిన గడువుకు భారత్‌వైపునుంచి తక్షణ స్పందన ఏదీ రాలేదని ఆయన ధృవీకరించారు. కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు మాల్దీవులను పర్యటించి ప్రస్తుత అధ్యక్షుడితో చర్చలు కూడా జరిపారు. అంతకుముందు జరిపిన చర్చల్లో రెండు దేశాలు ఒక ఆచరణ యోగ్యమైన పరిష్కారానికి రావాలని నిర్ణయించారు. భారత్‌లో కూడా తమ సైనిక ప్లాట్‌ఫామ్‌లను అవసరమైతే మాల్దీవులు వినియోగించుకోవచ్చనికూడా ప్రతిపాదించింది. భారత సైనిక సిబ్బంది మాల్దీవుల్లో భారత ప్రాయోజిత రాడాలర్లను, నిఘా వ్యవస్థలను పర్యవేక్షిస్తున్నారు. భారత యుద్ధనౌకలు ఈ ప్రాంతంలో గస్తీకి ఉపకరిస్తున్నాయి. హిందూ మహాసముద్రంలోకి ఏదేశ నౌక వెళ్లాలన్నా మాల్దీవుల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. అందుకే హిందూమహాసముద్రానికి గేట్‌వేగా మాల్దీవులను పేర్కొంటుంటారు. ఇటీవలే ధృవ్ హెలికాప్టర్లు, అనేక అత్యవసర పరిస్థితుల్లో మాల్దీవులకు సేవలందించాయి. ఈ దీవుల్లో కొన్నేళ్లుగా భారత సైనికబృందం పని చేస్తోంది.

అంతకుముందు విదేశాంగప్రతినిధి మాట్లాడుతూ రెండుదేశాలకు ఎదురవుతున్న సవాళ్లను సంయుక్తంగా ఎదుర్కొనేందుకు పరస్పర సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్‌కు వ్యతిరేకంగాజరిగే ప్రచారం మొట్టమొదట ఇబ్రహీం సోలేహ్‌కు ముందున్న అబ్దుల్లా యమీన్ ప్రారంభించారు. అయితే ఆయనపై అవినీతి క్రిమినల్‌కేసులు విచారణ జరిగి 11 ఏళ్ల జైలుశిక్ష పడటంతో ఆయన ఎన్నికల్లో పోటీచేసేందుకు అనర్హత వేటుపడింది. ఆయన మహ్మద్‌మొయిజ్జును అధ్యక్ష అభ్యర్థిగా నామినేట్‌చేసారు. అయితే భారత సైనిక బృందాల స్థానంలో చైనా బృందాలను అక్కడ మొహరింపచేయాలన్న లక్ష్యం తనకు లేదని అయితే తమ గడ్డపై విదేశీ స్థావరాలను అనుమతించమంటూ లౌక్యవాదంతో వ్యవహరిస్తున్నారు.



## మరో బోయింగ్ విమానం అత్యవసర ల్యాండింగ్

**టోక్యో, జనవరి 14:** అమెరికాలో గత వారం అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం డోర్‌ప్లగ్ గగనతలంలో ఊడిపోయిన తర్వాత బోయింగ్ 737 మ్యాక్స్‌లను అన్నిదేశాలు పక్కన పెట్టేసాయి. కానీ ఆ సంస్థకుచెందిన ఇతర విమానాల్లో లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. జపాన్‌లో ఆల్‌నిప్పన్ ఎయిర్‌వేస్‌కు చెందిన బోయింగ్ 737-800 విమానం కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు గుర్తించిన పైలట్లు విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేసారని సంస్థ ప్రకటించింది. సపోరో న్యూచిటోస్‌నుంచి తొయామకు బయలుదేరి విమానం 1182 గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే నాలుగు లేయర్లు కలిగిన కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు వెలుగుచూసాయి. అప్రమత్తం అయిన పైలట్లు విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించారు. ఘటన జరిగిన సమయంలో విమానంలో ఆరుగురు సిబ్బంది సహా 59 మంది ప్రయాణికులు ఉన్నారు. ఇది బోయింగ్ 737 మ్యాక్స్ 9 శ్రేణిలోనిది కాదని ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. అలస్కా విమానఘటన తర్వాత బోయింగ్ 737 మాక్స్ 9 విమానాలను అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ గగనతలంలోకి ఎగురనీయకుండా కట్టడిచేసింది. వీటిపై ఆంక్షలను మరికొంతకాలం పొడిగించింది. మరిన్ని భద్రత పరీక్షలకోసం ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించింది. భారత్‌లోనూ వైమానికరంగ నియంత్రణ సంస్థ డిజిసిఎ దీనిపై దృష్టిపెట్టింది. అత్యవసర ద్వారాలను తక్షణమే తనిఖీచేయాలని దేశీయ ఎయిర్‌లైన్స్ సంస్థలకు గత వారం మార్గదర్శకాలు జారీచేసింది. దేశంలో ఈరకం విమానాలు మొత్తం 40వరకూ ఉన్నాయి వీటిని ఆకాశ ఎయిర్22, స్పైస్‌జెట్‌తొమినమది, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తొమ్మిదిచొప్పున నడుపుతున్నాయి.



## అయోధ్యలో హేమామాలిని నృత్య ప్రదర్శన

**న్యూఢిల్లీ, జనవరి 14:** యావద్దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అయోధ్య రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఓ ప్రత్యేకత చోటుచేసుకోనుంది. బాలీవుడ్ డ్రీమ్‌గాళ్, బిజెపి నాయకురాలు హేమమాలిని రామాయణం ఆధారిత నృత్యనాటకం ప్రదర్శించనున్నారు. రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో హేమామాలిని పాల్గొంటున్నారని ఆమె కార్యాలయం ఒక విడియో క్లిప్ విడుదల చేసింది. 'ప్రజలు ఎన్నో యేళ్లుగా ఎదురుచూస్తున్న రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనేందుకు తొలిసారి అయోధ్య వస్తున్నాను. ఈ నెల 17న అయోధ్య ధామ్‌లో రామాయణం ఆధారిత నృత్య నాటకం ప్రదర్శించనున్నాను' అని ఆ విడియోలో హేమామాలిని తెలిపారు. దీంతోఒక్కసారిగా అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 'ఎప్పటికీ చెక్కుచెదరని అందం' అంటూ ఒకరు ట్వీట్ చేయగా 'చాలాకాలంగా మీ కోసం ఎదురుచూస్తున్నాం' అని మరో యూజర్ సంతోషం వ్యక్తం చేశారు.

హేమామాలిని గత యేడాది నవంబరులో తన లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన సంత్ కబీర్ 525వ జయంతి కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేశారు. ఇటీవల ముంబైలో జరిగిన ఇరా ఖాన్ నూపుర్ షఖెర వివాహ రిసెప్షన్‌లో అలనాటి నటి రేఖతో కలిసి కనిపించారు. బిజెపి నాయకురాలిగా ఆమె 2003లో రాజ్యసభ సభ్యురాలు అయ్యారు. హేమామాలిని భరతనాట్యంలో తనదైన ప్రతిభను చాటుకొంటుండగా, ఆమె కుమార్తెలు ఈషా డియోల్, అహనా డియోల్ ఒడిసీ దాన్సర్లుగా మంచి గుర్తింపు పొందారు. ఖజురహో డాన్స్ ఫెస్టివల్‌లో తల్లీకూతుళ్లు కలిసి నృత్య ప్రదర్శన ఇచ్చారు.



## ఉత్తర ఢిల్లీలో ఇంట్లోనే చలి మంటలు

### పొగతో ఊపిరాడక ఆరుగురు మృతి

**న్యూఢిల్లీ, జనవరి 14:** చలిని తట్టుకునేందుకు రాత్రి పడుకునే ముందు ఇంట్లో చలి మంటలు వేసుకున్నారు. అయితే, ఆ పొగ వల్ల ఊపిరాడక ఆరుగురు మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలోని రెండు ప్రాంతాల్లో ఈ సంఘటనలు జరిగాయి. ఉత్తర ఢిల్లీలోని ఓ ఇంట్లో భార్యభర్తలు, 7, 8 యేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలు మరణించినట్లు పోలీసులు గుర్తించారు. ఇంటి తలుపు లోపలనుంచి తాళంవేసి ఉండటంతో పగులగొట్టి లోనికి వెళ్లి చూశారు. చలిని తట్టుకునేందుకు శనివారం రాత్రి వేళ చలిమంటలు వేసుకోవడంతో పొగ వల్ల ఊపిరాడక ఆ నలుగురు మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, పశ్చిమ ఢిల్లీలోని ఇంద్రపురి ప్రాంతంలో కూడా ఇదే తరహాలో మరో సంఘటన జరిగింది. నేపాల్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఇంట్లో అపస్మారక స్థితిలో కనిపించారు. వారిని ఆస్పత్రికి తరలించగా అక్కడ మరణించారు. చలిని తట్టుకునేందుకు ఇంట్లో మంట రాజేయడంతో పొగ వల్ల ఊపిరాడక వారు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతులు నేపాల్‌కు చెందిన రామ్‌బహదూర్ (57), అభిషేక్ (22)గా గుర్తించారు. ఈ సంఘటనపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాలే మేయర్ ఎన్నికల్లో ప్రతిపక్షం గెలుపు

### మాల్దీవుల అధ్యక్షుడు మొయిజ్జుకు షాక్



**మాలె, జనవరి 14:** అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుకు షాక్ తగిలింది. రాజధాని మాలే మేయర్ ఎన్నికల్లో ఆయన పార్టీ పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ పీఎన్సీ ఘోరంగా ఓడిపోయింది. భారత అనుకూల పార్టీ అయిన మాల్దీవియన్ డెమొక్రటిక్‌పార్టీ ఘనవిజయం సాధించింది. భారత్‌తో దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్న తరుణంలో ఈపరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. మాలే మేయర్‌గా ఎండిపికి చెందిన ఆదమ్ అజీమ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష అభ్యర్థిగా బరిలో దిగేంతవరకూ పదవిలో మొయిజ్జు కొనసాగారు. అజీమ్ గెలుపును మాల్దీవుల మీడియా అఖండ విజయంగా వర్ణించింది. ఎండిపికి ప్రస్తుతం భారత అనుకూల విధానాలను అనుసరించే మాజీ అధ్యక్షుడు ఇబ్రహీమ్ సోలే నాయకత్వం వహిస్తున్నారు. చైనా అనుకూల వైఖరిని ప్రదర్శిస్తున్న మొయిజ్జుచేతిలో అధ్యక్ష ఎన్నికల్లో సోలేహ్ ఓటమి చవిచూసారు. మేయర్ గెలుపు ఎండిపికి రాజకీయంగా కలిసొస్తుందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. భారత ప్రధాని మోడీ, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు ఎంపీలు నోరుపారేసుకున్న క్రమంలో ఇరుదేశాల మధ్య దౌత్యవిభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. దీనితో పర్యాటక ఆధారిత దేశమైన మాల్దీవులకు ఎవరూ వెళ్లొద్దని సామాజిక మాధ్యమాల్లో భారత్‌లోని వివిధ వర్గాలనుంచి జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ పిలుపునకు వివిధ రంగాల ప్రముఖులనుంచి మద్దతు లభించింది. మాల్దీవులకు బదులు మన లక్షద్వీప్‌నకు వెళ్లాలని నెటిజన్లు ప్రచారం హోరెత్తిస్తున్నారు.

## ఓట్లకోసం మాత్రమే మోడీ మణిపూర్‌లో పర్యటిస్తారు

### భారత్‌జోడో న్యాయ్ యాత్రలో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే

**ఇంఫాల్, జనవరి 14:** ప్రధాని మోడీ ఓట్లకోసం మాత్రమే మణిపూర్‌కు వస్తారని, ఇక్కడ కొనసాగుతున్న హింసాత్మక సంఘటనలు ఆయనకు పట్టవని, మణిపూర్‌లో కొనసాగుతున్న అసమర్ధ సిఎంను తక్షణమే సాగనంపాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే పేర్కొన్నారు. భారత్ న్యాయ్‌జోడో యాత్రలో పాల్గొన్న ఖర్గే రాహుల్‌తో కలిసియాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు న్యాయ్‌యాత్ర వేదికపైనుంచి పార్టీ మద్దతుదారులతో మాట్లాడుతూ ఇపుడు ప్రధానిమోడీ నిరంతరం రామ్‌రామ్ నామజపంతోనే కొనసాగుతున్నారని దుయ్యబట్టారు. రాజకీయాలను మతంతో కలపకూడదని, ప్రస్తుత బిజెపి అదేచేస్తోందని, మతవిద్వేషాలను రెచ్చగొడుతోందని, తెగలమధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందుతోందని దుయ్యబట్టారు. బిజెపి పెదాలపై నిరంతరం రామ్ అన్న పదమే తాండవిస్తుందని, ప్రజల్లోకి మత విద్వేషాలను రెచ్చగొట్టకూడదన్నారు. ఓటుబ్యాంకు ప్రయోజనాలకోసం మణిపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న హింసాత్మక వాతావరణం మోడీకి పట్టదని దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ధరలు పెరిగాయని, రైతుల హక్కులను అణిచివేసిందన్నారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మణిపూర్‌ను భారత్‌కు ఆభరణంగా సంభోదించేవారని అదే మాజీ ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు కూడా కొనసాగించారన్నారు.



దేశస్వాతంత్ర్యం కోసం మణిపూర్‌ప్రజలు సాయుధ పోరాటం చేసారని, ఇక్కడిప్రజలు ఎంతో ధైర్యవంతులని దేశ సమైక్యతకు ఎంతోకృషిచేసారన్నారు. శాంతిని ప్రతి ఇంటింటికీ ప్రచారంచేసి ప్రజల్లో స్ఫూర్తిని పెంపొందిస్తున్నారని, ఇందుకోసమే ఆయన 6713 కిలోమీటర్ల భారత్‌జోడో న్యాయ్‌యాత్రను మణిపూర్‌నుంచి ముంబయి వరకూ 67 రోజులపాటు కొనసాగించే నిశ్చయంతో ముందుకువచ్చారని పేర్కొన్నారు. జోడోయాత్ర సందర్భంగా సీనియర్ నాయకులు జైరామ్‌రమేష్, కెసి వేణుగోపాల్, ఇతర ఉత్తరాదిరాష్ట్రాల సీనియర్ నాయకులు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులు హాజరయ్యారు.

## భద్రతా వైఫల్యం కేసులో నిందితులకు నార్కో పరీక్షలు



**న్యూఢిల్లీ, జనవరి 14:** పార్లమెంటులో భద్రతా వైఫల్యం కేసుకు సంబంధించి నిందితులకు జరిపిన నార్కో పరీక్షల్లోమాస్టర్‌మైండ్‌ఎవరో తెలిసిందని సంబంధిత దర్యాప్తు ఏజెన్సీలు పేర్కొనకంటున్నాయి. డిసెంబరు 13వ తేదీ పార్లమెంటులోకి దూసుకొచ్చిన డి మనోరంజన్ ఈకుట్రకు సూత్రధారిగా పాలీగ్రాఫ్, నార్కోపరీక్షల్లో తేలినట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈకేసుకు సంబంధించి లలిత్‌ఝా అసలు మాస్టర్‌మైండ్ అని పోలీసులు గతంలోప్రకటించిన సంగతి తెలిసిందే. ఈకేసులో నిందితులుగాఉన్న సాగర్‌శర్మ, మనోరంజన్.డి. అమోల్ షిండే, నీలమ్ ఆజాద్, లలిత్‌ఝా, మహేశ్‌కుమావత్‌ను పోలీసులు పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరచగా నిందితులకు న్యాయస్థానం పోలీసు కస్టడీ విధించింది. ఈ క్రమంలో నీలమ్‌మినహా ఇతరులకు నార్కోపరీక్షలు నిర్వహించారు. నీలమ్‌మాత్రం ఈపరీక్షలకు అంగీకరించలేదు. డిసెంబరు 8న గుజరాత్‌లో నార్కోపరీక్షలు నిర్వహించినట్లు పోలీసులుతెలిపారు. సాగర్, మనోరంజన్‌కు అదనంగా బ్రెయిన్ మ్యాపింగ్‌పరీక్ష కూడా నిర్వహించారు. దేశంలో నిరుద్యోగిత, మణిపూర్‌సంక్షోభం, రైతులనిరసనల నేపథ్యంలో నిందితులు ప్రభుత్వానికి ఒక సందేశం పనంపించేందుకు ఈచర్యలకు పాల్పడ్డారని పోలీసులు తేల్చారు. ఈకేసుకు సంబంధించి మరికొంత మందిని ప్రశ్నించాల్సి ఉందని, ఫోరెన్సిక్ ఆధారాలుకూడా రావాల్సి ఉందని చెప్పారు. ఈ ఘటనలో నిందితులు మనోరంజన్, డి,సాగర్‌శర్మ, జీరో అవర్ సందర్భంగా పబ్లిక్ గానయలరీలోనుంచి సభమధ్యలోకి ఒక్కసారిగా దూకి పెద్దపెట్టున నినాదాలుచేస్తూ గ్యాస్ కానిస్టర్లు వదిలారు. మరో వైపు పార్లమెంటు బయట అమోల్‌షిండే, నీలమ్ ఆజాద్ గ్యాస్‌క్యానిస్టర్లు వదిలి కలవరం కలిగించారు. అయితే అందరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## ఉగ్రచర్యల కట్టడికి జమ్ముకాశ్మీర్‌లో సర్వశక్తి ఆపరేషన్

**శ్రీనగర్, జనవరి 14:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దిశగా పాకిస్థాన్ అమలు చేస్తున్న ప్రణాళికలను అడ్డుకునేందుకు భారత సైన్యం ఆపరేషన్ సర్వశక్తిని ప్రారంభించింది. పీర్ పంజాల్ పర్వతశ్రేణుల్లో దక్షిణాన ముఖ్యంగా రాజౌరి పూంఛ్ సెక్టారులో ఉగ్రవాదాన్ని ఎగదోసేందుకు పాక్ అండఉన్న ఉగ్రమూకలు చెలరేగుతున్నాయి. ఇటీవలి ఉగ్రదాడుల్లో 20 ట్రూపులు హతమయ్యాయి. వారి దుశ్చర్యలను అడ్డుకునే దిశగా భారీ ఎత్తున ఆపరేషన్ సర్వశక్తికి శ్రీకారం చుట్టారు. ఈ ఆపరేషన్‌లోభాగంగాభద్రతా దళాలు పీర్‌పంజాల్ పర్వత శ్రేణులతోపాటు కేంద్రపాలిత ప్రాంతం అంతా ఉగ్రవాదుల ఆచూకీకోసం సంయుక్తంగా విస్తృత గాలింపులు చేపడతాయి. జమ్ముకాశ్మీర్ పోలీసులతోపాటు సిఆర్‌పిఎఫ్, ప్రత్యేక ఆపరేషన్లదళం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు వీరికి సహకరిస్తాయని అధికారులు తెలిపారు. కాశ్మీర్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు భద్రతా దళాలు అప్రమత్తంగా ఉండాలని ఉత్తర ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సూచనలుచేసారు. దక్షిణ కాశ్మీర్‌భద్రతకు బాధ్యత వహిస్తున్న సైన్యంలోని విక్టర్‌దళాల ప్రధాన కార్యాలయంలో సమగ్ర ఉమ్మడి సమీక్షసమావేశం నిర్వహించారు. అంతకు ముందు కుప్వారా జిల్లాలోనిమాచిల్‌సెక్టారు ఫార్వర్డు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. నియంత్రణ రేఖ వెంబడి చొరబాట్ల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన దళాలు సిబ్బందితో జమ్ముకాశ్మీర్ పోలీసులు సరిహద్దుభద్రతాదళం, బోర్డర్‌రోడ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిదులతోనూ కమాండర్ సంప్రదింపులు జరిపారు.

## ప్రపంచవ్యాప్తంగా హమాస్ నెట్‌వర్క్

### ఐరోపాలో ఇజ్రాయెలీలపై దాడులకు కుట్ర

**జెరుసలేం, జనవరి 14:** లెబనాన్ కేంద్రంగా ఐరోపా దేశాల్లో హమాస్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది. ఈ వివరాలను ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం, ఇంటెలిజెన్స్ సంస్థలైన మొస్సాద్, సిన్‌బెట్‌లు వెల్లడించాయి. ఐరోపాలో ఇజ్రాయెల్ పౌరులు, యూదులపై దాడులు చేయాలనే లక్ష్యంతో ఇవి పనిచేస్తున్నట్లు వివరించాయి. వీటి కార్యకలాపాలను లెబనాన్‌లోని హమాస్ నాయకులు పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన సలేహ్ అరౌరి, ఖలీల్ ఽకూడా హమాస్‌కు చెందిన కీలక నేతలే. డిసెంబరులో హమాస్ సెల్స్‌ను డెన్మార్క్, జర్మనీ, హాలెండ్‌లో అరెస్టు చేశారు. యూదులకు వ్యతిరేకంగా దాడులకు కుట్ర పన్నుతున్నారనే ఆరోపణలు వీరిపై ఉన్నాయి. అక్టోబరు 7 నాటి దాడి తర్వాత హమాస్ నాయకులు తమ లక్ష్యాల్లో ఉన్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. వెస్ట్‌బ్యాంక్‌లో హింసకు అరౌరి ప్రధాన సూత్రధారి అని వెల్లడించింది. ఐరోపా, ఆఫ్రికా, పశ్చిమాసియాలోని దేశాల్లో దాడులకు పాల్పడాలన్న హమాస్ కుట్రలను భగ్నం చేయడానికి పని చేస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం వెల్లడించింది. మొస్సాద్, షిన్‌బెట్ ఏజెన్సీలు విదేశీ ఇంటెలిజెన్స్ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు పేర్కొంది. స్వీడన్‌లోని ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నారని వెల్లడించారు.

డానిష్ స్ట్రీట్ గ్యాంగ్ ఎల్‌టిఎఫ్‌తో కలసి హమాస్ పనిచేస్తోందని ఇజ్రాయెల్ వెల్లడించింది. మానవ రహిత విమానాలను కూడా హమాస్ సమకూర్చుకొంటోందన్నారు. ఇంతకుమించిన సమాచారం వెల్లడిస్తే విదేశీ దర్యాప్తు సంస్థలకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొంది. డానిష్ గ్యాంగ్ లాయల్ టు ఫామిలియా 'ఎల్‌టిఎఫ్'తో హమాస్ సంబంధాలు నడపడంలో ఖలీల్ అల్ ఖరాజ్ కీలక పాత్ర పోషించాడు. నవంబరులో ఇతడిని ఇజ్రాయెల్ దళాలు మట్టుబెట్టాయి. హమాస్ తరఫున ఎల్‌టిఎఫ్ సంస్థ ఐరోపా దేశాలైన డెన్మార్క్, జర్మనీ, స్వీడన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

## భారతీయ అమెరికన్ వివేక్ అవినీతిపరుడు, ఆర్థిక నేరగాడు

### అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ విమర్శలు



**వాషింగ్టన్, జనవరి 14:** అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ పడుతున్న భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామిపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరుష పదజాలంతో విరుచుకుపడ్డారు. తన మద్దతుదారులు ఆయనకు ఓటు వేయొద్దని కోరారు. వివేక్ అవినీతిపరుడని, ఆర్థిక నేరగాడని ఆరోపించారు. మోసపూరిత ప్రచారాలతో తన అనుచరుల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. 'మీరు అయోవాలో రిపబ్లికన్ పార్టీ అనుచరులైతే.. డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతు తెలుపండి. వివేక్‌కు దూరంగా ఉండండి. ఆయనో మోసగాడు' అని ట్రంప్ ప్రచార సలహాదారుడు క్రిస్ లాసివిటా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో దూకుడుగా ఉన్న వివేక్.. మొదటి నుంచి ట్రంప్‌కు మద్దతు తెలుపుతున్నారు. కాలరాడో కోర్టు తీర్పు తర్వాత ట్రంప్ పోటీ చేయకుంటే.. తాను ఎన్నికల బరి నుంచి వైదొలగుతానని ప్రకటించారు. మిగిలిన రిపబ్లికన్ అభ్యర్థులు సైతం పోటీకి దూరంగా ఉండాలని సూచించారు. ఆ సమయంలో వివేక్ నిర్ణయాన్ని ట్రంప్ మెచ్చుకున్నారు.

డొనాల్డ్ ట్రంప్ విమర్శలపై వివేక్ స్పందించారు. 'నన్ను విమర్శిస్తూ ట్రంప్ చేసిన పోస్టు చూశాను. ఆయన ప్రచార సలహాదారుల సూచనతో ఇలాంటి పరిస్థితి తలెత్తడం దురదృష్టకరం. ఇకపై స్నేహపూర్వకమైన ఆరోపణలు ఏ మాత్రం పనిచేయవని భావిస్తున్నా. ట్రంప్‌పై ప్రతివిమర్శలు చేయాలనుకోవడం లేదు. ఆయన 21వ శతాబ్దపు గొప్ప అధ్యక్షుడు. అయోవా ప్రచారంలో ట్రంప్ మద్దతుదారులను కలిశాను. వారంతా ఆయన అభ్యర్థిత్వంపై ఆందోళనగా ఉన్నారు' అని వివేక్ ట్వీట్ చేశారు.

ప్రస్తుతం అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ ప్రచారంలో అయోవాలో ట్రంప్ ముందంజలో ఉన్నారు. ఆయనకు 53.6 శాతం మంది మద్దతు తెలుపగా, వివేక్‌కు 7.6 శాతం మంది మాత్రమే అనుకూలంగా ఉన్నారు. సోమవారం పలు మీడియా సంస్థలు అయోవా పోల్ సర్వేలను వెల్లడించనున్న నేపథ్యంలో ట్రంప్ విమర్శలు చర్చనీయాంశంగా మారాయి.

## షిండే శివసేనలో చేరిన కేంద్రమాజీ మంత్రి మిలింద్ దేవర

**ముంబయి, జనవరి 14:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవర కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే సమక్షంలో ఆయన షిండే శివసేన పార్టీలో చేరారు. ఇండియా కూటమి భాగస్వామిగా సౌత్‌ముంబయి స్థానం ఉద్ధవ్‌థాకరే శివసేనకు వెళుతుందన్న సమాచారంతోనే తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న ఐదు దశాబ్దాల అనుబంధాన్ని తెంచేసుకోక తప్పదని ఆయన అన్నారు. తన తండ్రి కాంగ్రెస్ పార్టీలో 1969లో చేరారని, తనకు తాను 2004లో పార్టీలోచేరానని పేర్కొనకన్నారు. కాంగ్రెస్, థాకరే శివసేన నిర్మాణాత్మక అంశాలపై పనిచేయడంలేదని, మహారాష్ట్ర ప్రత్యేకించి ముంబయి అభివృద్ధికి షిండే ఆధ్వర్యంలోజరుగుతున్న కృషిచూసి తాను ఈ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతో తనకున్న 55 ఏళ్ల అనుబంధానికి తెరపడింది. ఇన్నాళ్లూ మద్దతుగానిలిచిన కార్యకర్తలు, సహచరులు, పార్టీ నేతలకు ధన్యవాదాలు, అభివృద్ధిబాటలో పయనిస్తున్నానని ట్వీట్‌చేసారు. సీనియర్‌నేత మురళి దేవర కుమారుడైన మిలింద్ దేవర 2004,2009 ఎన్నికల్లో ముంబయి సౌత్ లోక్‌సభ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. ఆతర్వాత 2014, 2019 సంవత్సరాల్లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. శివసేననేత అర్వింద్ సావంత్‌చేతిలో ఓడిపోయారు. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేన పార్టీలో దేవర చేరతారని ప్రచారం పెరిగింది. లోక్‌సభ ఎన్నికలకుముందు కాంగ్రెస్ పార్టీకి ఇదో పెద్ద షాక్. మిలింద్ ఒక్కరేకాదు. ఐదేళ్లలో మరో పదిమంది ముఖ్యనేతలు కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. కపిల్‌సిబాల్, గులాం నబీ ఆజాద్, జ్యోతిరాదిత్య సింధియా తదితరులు పార్టీని వీడారు. ముంబయి సౌత్ సీటును ఉద్ధవ్ థాక్రే వర్గానికి కేటాయించడంపై ఆయన అసంతృప్తితో ఉన్నారు. కూటమి భాగస్వామి అటువంట ప్రకటనలు ఆపకపోతే తమ పార్టీకూడా పలుస్థానాలకు అభ్యర్థులనుప్రకటిస్తుందని విమర్శించారు.



మిలింద్ దేవరా తండ్రి మురళీ దేవరాకు అన్ని రాజకీయ పార్టీల్లో స్నేహితులు ఉన్నప్పటికీ ఎల్లప్పుడూ కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. మురళీ దేవరాతో సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాను. ఆయనకు అన్ని రాజకీయ పార్టీల్లో సన్నిహిత మిత్రులు ఉన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీకి నిరంతరం అండగా నిలిచిన ధృడమైన కాంగ్రెస్‌వాది అని మిలింద్‌దేవర చెప్పారు.

# తిరుమల సమాచారం



## వైభవంగా గోదా కల్యాణం

**తిరుమల,జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం చివరన ముగిసిపోజు ఆదివారం సాయంత్రం గోదాదేవి కల్యాణం వేడుకగా నిర్వహించారు. తిరుమలతో పాటు టీటీడీ ఆధ్వర్యంలో గోదా కల్యాణం వైభవంగా జరిగింది. దేశవ్యాప్తంగా 216 కేంద్రాల్లో నెల్లూరుతో పాటు పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు. ముందుగా గోదాదేవి రంగనాథస్వామి ఉత్సవ వర్లను వేదికపై కొలువుదీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అమ్మవారి కల్యాణం వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్వీబీసీ బాలాజీ,ప్రాజెక్టుల ఏఇఓ శ్రీరాములు, సూపరింటెండెంట్ రామచంద్ర,ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు అధికారి పురుషోత్తం భక్తులు పాల్గొన్నారు.

## వేడుకగా భోగి తేరు



**తిరుమల,జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం చివరి భోగిపండుగ సందర్భంగా తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో స్వామివారి భోగితేరు ఆదివారం వేడుకగా జరిగింది. ఆలయ అర్చకులు స్వామిఅమ్మవార్లను భోగితేరుపై కొలువుదీర్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధుల్లో తేరును ఊరేగించారు.

## రేపు పార్వేట ఉత్సవం: ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,జనవరి 14ప్రభాత వార్త ప్రతినిధి:** మకరసంక్రాంతి పర్వదినం మరుసటిరోజు కనుమపండుగరోజు శ్రీనివాసుడు వేటకు వెళ్లడం ఆనవాయితీ. ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏటా కనుమపండుగరోజు తిరుమలలోని పార్వేటమండపం వద్ద పార్వేట ఉత్సవం నిర్వహిస్తుంది. మంగళవారం 16వతేదీ మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిమలయప్పస్వామి, శ్రీ కృష్ణస్వామి వేర్వేరు పల్లకీల్లో పార్వేటమండపం వేంచేపుచేస్తారు.అక్కడ ఆస్థానం, పార్వేట కార్యక్రమాలు అనంతరం ఆలయానికి చేరు కుంటారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో జరిగే ఆర్జితసేవలు అష్టదళ పాదపద్మా రాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేసింది.

# నేడు సింహ వాహనంపై అమ్మవారి దర్శనం

**శ్రీకాళహస్తి, జనవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా ఏర్పాటు చేసారు. ఆదివారం వేకువ జామున భోగిమంటలను ఆలయంలోని కోట మండపం వద్ద ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆలయాధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 8గంటలకు సంక్రాంతి పండగ సందర్భంగా ప్రదోష మూర్తులుపల్లకి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తారు. గౌరమ్మను సింహ వాహనంపై గ్రామోత్సవం నిర్వహించబడుతుంది. గౌరమ్మను నారద పుష్కరిణి చుట్టు ఉత్సవం నిర్వహించబడుతుందని ప్రకటించారు. మంగళవారం కనుమ సందర్భంగా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ సందర్భంగా రాహుకేతుదోష నివారణ పూజలు మినహా అన్ని అర్జిత సేవలను రద్దు చేసినట్లు ప్రకటించారు.కాగా మకర సంక్రాంతి సందర్భంగా 16కాళ్ళ మండపంలో వెలసిన అయ్యప్పకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించబడుతుందని ఆలయాధికారులు వివరించారు.

# వచ్చే సంక్రాంతికి జనం మెచ్చే పాలన

## వైజాగ్‌లో భోగి మంటల్లో చీకటి జీవోలు వేసిన పరిటాల సునీత



చీకటి జీవో ప్రతులను భోగి మంటల్లో వేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, జనవరి 14 ప్రభా తవార్త బ్యూరో:** జగన్‌రెడ్డి అధికారం లోకి వచ్చిన నాటి నుంచి తన పాలన అంతా చీకటి జీవోలు, కక్ష సాధింపులకే పరిమితమయ్యారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత పనుల నిమిత్తం వైజాగ్‌లో ఉన్న ఆమె రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చినచీకటి జీఓలను భోగిమంట్లో వేసి నిరసన వ్యక్తం చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో అనేక జీవోల ద్వారా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కేవలం ప్రజలతో కేవలం ప్రజలతో మాత్రమే కాకుండా వారి పక్షాన నిలబడుతున్న ప్రతిపక్షాలను కూడా అణిచివేసేందుకు దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా జీవోలు తీసుకొచ్చాని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఓ-1 ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రభుత్వం చేశారని విమర్శించారు. ఎన్నోసార్లు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, జీవోలపై హైకోర్టు మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వంలో మాత్రం కనీస స్పందన లేదని ఆమె విమర్శించారు. ఈ దుర్మార్గాలన్నీ ఈ భోగి మంటల్లో కాలిపోవాలని, రాష్ట్రాన్ని దుష్టపాలన నుంచి విడిపించి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిపౌరుడు ముందుకు రావాలన్నారు. 2025 సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలంతా సంతో షంగా గడుపుకోవాలంటే ప్రజలు ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే సంక్రాంతి పండుగకు రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చంద్రబాబు పని చేస్తారని ఆమె అన్నారు.

# చిత్తూరులో ఆగని రైళ్లు.. ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**గుంతకల్లు రైల్వే, జనవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల్లోనే ప్రముఖ జిల్లాగా పేరుగాంచిన చిత్తూరు జిల్లా కేంద్రంగా ఉన్నప్పటికీ, రైల్వే శాఖ మాత్రం చిత్తూరు జిల్లా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైల్వే వినియోగదారులు ఆరోపిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని చిత్తూరు మీదుగా తూర్పు-పడమర-దక్షిణాది రాష్ట్రాలకు రైలు రవాణా సదుపాయం ఉంది. రైళ్లు కూడా చిత్తూరు మీదుగా ఆయా ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తున్న రైళ్లు మాత్రం జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఆపక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది చిత్తూరు పరిస్థితి. చిత్తూరు-కట్పాడిల మీదుగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మదనపల్లి-చెన్నై-మదనపల్లి మధ్య రైళ్లు నడపాలని ఇప్పటికే చాలా రోజుల నుంచి ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే హౌరా-యశ్వంతపూర్-హౌరా మధ్య తిరిగే నెంబర్ 12863/64 డైలీ సూపర్‌ఫాస్ట్ ఎక్ స్ప్రెస్ తోపాటు, తిరుపతి-రామేశ్వరం-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 16779/80 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఓఖా-రామేశ్వరం- ఓఖాల మధ్య తిరిగే నెంబర్ 17633/34 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, హౌరియ-యశ్వంతపూర్-హౌరియల మధ్య తిరిగే నెంబర్ 12889/90 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, హౌరా-పాండిచ్చేరి-హౌరాల మధ్య తిరిగే నెంబర్ 12868/69 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, కనా ్యకుమారి నుంచి పూణే పూణే వెళ్లే నెంబర్ 16382 జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను చిత్తూరులో నిలపాలని ప్రయాణికులు రైల్వే శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు.

అలాగే ప్రస్తుతం వేలూరు-చెన్నై- వేలూరుల మధ్య తిరిగే రైలు సర్వీసులను చిత్తూరు/పాకాల వరకు పొడిగించాలని, చిత్తూరు- చెన్నైల మధ్య డైరెక్టర్ రైలు సర్వీసులను నడపా లని, కాట్పాడి-తిరుపతి మధ్య డబుల్‌లైన్ నిర్మా ణం పనులు చేపట్టాలని, చిత్తూరులో పిసిఆర్ కళాశాల వద్ద ద్విచక్ర వాహన దారుల సౌకర్యార్థం ఆర్‌యుబి నిర్మించాలని చిత్తూరు వాసులు రైల్వేకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బరి తెగించిన బరులు, యధేచ్చగా కోడిపందాలు

## రకరకాల జూద క్రీడలు, హద్దుమీరిన అశ్లీల నృత్యాలు, వేడుకగా భోగి పండుగ

**విజయకుమార్ ఘంటా/ విజయవాడ**



సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాలను,ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి.పోలీసు హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా ఆ పార్టీ,ఈ పార్టీ అని లేకుండా కోడిపందాల బరులు రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. అధికార పార్టీ,విపక్షపార్టీలు పోటాపోటీ బరులను నిర్వహిస్తున్నాయి. విద్య, వృత్తి నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లిన వారంతా పండుగ సందర్భంగా సొంతూళ్లకు చేరుకున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని పలు కీలక ప్రాంతాల్లో కోడిపందాల సందడి నెలకుంది. కొవిడ్‌ను సైతం లెక్కించకుండా పందాలు కాస్తున్నారు.ఈ సందర్భంగా ఆయా బరుల సమీపంలో వేసిన డేరాల్లో ల్యాప్‌ల్యాప్‌ల నుంచి ఆన్‌లైన్‌లోంచి బరుల్లో పందాలు చేస్తూ బెట్టింగ్‌కు పాల్పడుతున్న బ్యాచ్‌లున్నారు.అంతే కాకుండా బరిలో జరుగుతున్న పందాలను స్క్రీన్‌లపై కొన్ని శిబిరాల్లో ప్రదర్శిస్తూ పోటీలు నిర్వహించారు.ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా,గుంటూరు జిల్లాల శివారుల్లో నదీతీరంలోని లంకల్లో సాగుతున్న కోడి పందాలకు వివిధ రాష్ట్రాల నుంచి భారీగా పందాలు చూసేందుకు తరలివస్తున్నారు.పలు బరుల వద్ద పోటీలను నియంత్రించలేక పోలీసులు చేతులు ఎత్తేసారు. బరులకు తోడు చక్రజూదం.పేకాట.మూజువాణి ఆటలు,ఇతర కార్యక్రమాలకు కొదవ లేదు.దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. తెలుగు వారి పెద్ద పండుగలో మొదటిదైన భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే చిన్నా పెద్ద అంతా భోగి వేడుకల్లో పాల్గొన్నారు. గంగిరెద్దులు, హరిదాసులు, మేలాల నడుమ రంగవల్లులపై గొబ్బెమ్మలు ఉంచి భోగి మంటలు వేశారు. వాటి చుట్టూ ప్రదక్షిణలు చేసి సందడి చేశారు. కరోనా.ప్రకృతి వైపరీత్యాల వలన చోటు చేసుకున్న చేదు జ్ఞాపకాలను భోగిమంటల్లో వేసి.. తీపి గురుతులతో సంక్రాంతికి ఆహ్వానం పలుకుదామని రాష్ట్ర దేవాదాయశాఖ నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులతో కలసి భోగి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర ్భంగా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగ సంబరాలు సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. అనంతరం భోగి చుట్టూ ప్రదక్షిణలు చేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. సాయంత్రం బొమ్మల కొలువు వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవ మూర్తుల వద్ద చిన్న పిల్లలకు భోగి పళ్లు పోస్తామని ఇవో భ్రమరంబా తెలిపారు. సంక్రమణ మహాపర్వానికి ముందురోజు చేసుకునే భోగి పండుగను ఆధ్యాత్మిక నగరి తిరుమలలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. కృష్ణా- గుంటూరు నది తీరంలో అశ్లీలనృత్యాల ప్రదర్శనలు జరిగాయి.ఒక దశలో ఈ ప్రదర్శనల్లో దుస్తులు లేకుండా డ్యాన్స్‌లు చేసినట్లు సమాచారం. దెందులూరు, ఆకివీడు, పెదవేగి, కుక్కునూరు, భీమవరం, అయిభీమవరం, వెంప, పాలకొల్లు, లింగపాలెం, చింతలపూడి, జంగారెడ్డి గూడెం, తాడేపల్లిగూడెం, మొగల్దూరు, పోడూరు, కామవరపుకోట, ఏలూరు,భీమివరం, నరసాపురం పందాలు అదురుతున్నాయి. ఈ ప్రాంతాలకు తెలంగాణ, మహారాష్ట్ర, చెన్నయి లతో పాటు విదేశాల నుంచి భారీగా పందెందారులు వచ్చి చేరుతున్నారు. బరుల్లో రూ.లక్ష నుంచి 10 లక్షల వరకు పందెం కడుతున్నారు. కొన్ని చోటల రూ.2లక్షల చొప్పున ముసుగు పందాలు నిర్వహిస్తున్నారు. అయితే పందాల్లోని బరుల్లో దాదాపు అత్యధికశాతం కోళ్ళ కాళ్ళకు కత్తులు కట్టడం వంటి అమానవీయ సంఘటనలు చోటు చేసుకోక పోవడం,ఉన్నంతలో మాస్కులు ఉంటే పోటీల బరుల దగ్గరకు అనుమతించడం వంటి చర్యలను నిర్వాహకులు చేపట్టారు.కోడిపందాల ప్రాంతంలో జూదం, వ్యభిచారం. పేకాట, గుండాటలను అదుపు చేస్తున్నట్లు ఏపీ పోలీసులు తెలియజేస్తోంది. రాజకీయాంశాల నేపథ్యంలో పోలీసులు వీటిని చూసిచూడనట్లు వదిలేసినా వ్యభిచారం.జూదం. ఆన్‌లైన్ గాంబ్లింగ్‌ను పట్టించుకోకపోవడం ఆక్షేపణీయంగా మారింది. ఈ నెల 12నుంచే ఈ పోటీలు జరుగు తున్నాయి. కొన్నిచోట్ల భోగి,సంక్రాంతి రోజుల్లో పందాలు అనుహ్యంగా తారా స్థాయిలో సాగాయి. పందాల మొత్తం రూ.కోట్లులో ఉంది. నందిగామ. జగ్గయ్యపేట.మైలవరం. తిరువూరు, గన్నవరం,జిల్లాలోని నదీ తీర ప్రాంతాల్లో బరులు నిర్వహించారు.ఇదే తరహాలో గుంటూరు జిల్లాల్లోను కోడి పందాల బరులు సాగాయి. గురజాల ప్రాంతంలో హుషారుగా పందాలు సాగాయి. తూర్పు గోదావరి జిల్లాలో కోడిపందాలు సైరా.సై అన్నట్లు సాగాయి. 500లకు పైగా బరులు ఏర్పాటు చేసి పందేలు నిర్వహించారు. వీటికి అనుసంధానంగా పేకాట, గుండాట, ఇతర కార్యక్రమాలు సాగాయి. 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉందని.. కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని పోలీసులు పదేపదే హెచ్చరించారు. అయినా రాజకీయ ఒత్తిళ్లతో రూ.కోట్ల జూదానికి తెరలేచింది. గుంటూరు జిల్లాలో పెదకూరపాడు, వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో 19 బరులు ఏర్పాటయ్యాయి. వీటిలో కోడి పందేలతో పాటు పేకాట కొనసాగింది. పెదకూరపాడు నియోజకవర్గంలోని బలుసుపాడులో ఏర్పాటు చేసిన బరుల వద్దకు వైకాపా ఎంపిలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వల్లభనేని బాలశౌరి, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డితో పాటు పలువురు నాయకులు తరలివచ్చారు. బలుసుపాడు శిబిరం వద్దకు తెలంగాణకు చెందిన తెరాస ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై పందేలు చూశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో గురువారం కోడి పందాలు జోరుగా సాగాయి. దెందులూరు, ఆకివీడు, పెదవేగి, కుక్కునూరు, భీమవరం, అయిభీమవరం, వెంప, పాలకొల్లు, లింగపాలెం, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, తాడేపల్లి గూడెం, మొగల్దూరు, పోడూరు, కామవరపుకోట,ఏలూరు,భీమివరం,నరసాపురం పందాలు అదురుతున్నాయి.ఈ ప్రాంతాలతో పాటుగా కాకినాడ,నరసాపురం,అమలాపురం తదితర ప్రాంతాల్లో భారీగా పందాలు వేశారు.ఈ ప్రాంతాలకు తెలంగాణా,మహారాష్ట్ర,చెన్నయిలతో పాటు విదేశాల నుంచి భారీగా పందెందారులు వచ్చి చేరుతున్నారు.

# 16న లేపాక్షి ఆలయాన్ని సందర్శించనున్న ప్రధాని మోడీ

## ప్రధాని భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్‌ఎల్ పి.కె.యాదవ్

**లేపాక్షి, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా, వీరభద్రస్వామి దేవాలయాన్ని ఈ నెల 16వతేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి సందర్శించనున్నట్లు కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. అదేవిధంగా మోడీ పర్యటనలో కేంద్రమంత్రి నిర్మలాసీతా రామన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు కూడా పర్యటలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్‌పి మాధవరెడ్డి హెలిప్యాడ్ నిర్మాణం కోసం జవహర్ నవోదయ విద్యాలయం, మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాల, చిలమత్తూరు జాతీయ రహదారి పక్కనే వున్న పల్లపు భూములను పరిశీలించారు. చివరికి లేపాక్షి, చిలమత్తూరు రహదారిలోని పల్లపు భూములను ఎంపిక చేసి నాలుగు హెలిప్యాడ్‌ల నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. పాలసముద్రం సమీపంలోని నాసిన్ ఇనిస్టిట్యూట్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోడి ఈ నెల 16న రానున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం లేపాక్షి ఆలయ సందర్శనకు ప్రధాని మోడీ పర్యటన ఖరారు అయింది. ప్రధాని మోడి పర్యటన ఏర్పాట్లను ఏఎస్‌ఎల్ పికె యాదవ్, కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్‌పి మాధవరెడ్డి, టూరిజంశాఖ అధికారి నాగేశ్వరరావు, భారతీయ పురాతత్వ సర్వేక్షణ శాఖ దక్షిణ భారతదేశ రీజినల్ డైరెక్టర్ నవరత్నకుమార్ పాఠక్ తదితరులు పర్యవేక్షణ ఏర్పాట్లను సమీక్షించారు. హెలిప్యాడ్ నుండి ఏ మార్గం ద్వారా ప్రధాని ఆలయానికి తీసుకు రావాలో రూట్ మ్యాప్‌ను ఖరారు చేశారు. హెలిప్యాడ్ నుండి ప్రధానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను ఏ విధంగా చేయాలో సమీక్షించారు. అనంతరం ఆలయంలో ప్రధాని రూట్‌మ్యాప్‌లో కూడా ఖరారు చేశారు. ఆలయంలో ఏ విధంగా పూజలు నిర్వహించాలో సంబంధిత అధికారులు దేవాదాయశాఖ అధికారులకు అర్చకులకు సూచించారు. ఆలయ కట్టుబాట్లను ఆలయ పురోహితులు లక్ష్మీనరసింహాశర్మను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి పర్యటనపై అధికారులతో సుదీర్ఘ చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి కంజాక్షన్, రూరల్ సిఐ వేణుగోపాల్, తహాశీల్దార్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



లేపాక్షి ఆలయం వద్ద ప్రధాని భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

# సాక్షాత్కరించిన నూరేళ్ల నాటి తిరుమల ఆలయం

## తిరుమలేశుడే దిగివస్తే, ఆ ఆనందం వేరబ్బా!

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగకు ఆ తిరుమలేశుడే మన మధ్యకు వస్తే ఆ ఆనందం వేరుగా ఉంటుంది. దివ్య దర్శ నానికి వరుసలు కట్టించి, తన చెంతకు రప్పించే శ్రీమన్నారాయణుడు, మన ముందు సాక్షాత్కరిస్తే ఆ అలౌకికానందానుభూతిని అక్షరాలు పట్టుకోలేవు. రాష్ట్ర ప్రభుత్వం సీఎంవో ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో అదే జరిగింది. నూరేళ్లనాటి తిరుమలలోని శ్రీవెంకటేశ్వరుని ఆలయ ప్రాంగణ దృశ్యఘ ట్టాన్ని అదే మాదిరిగా టీటీడీ మార్గనిర్దేశంలో ఏర్పాటు చేసారు.తిరుమలలో ఉన్నామా? అనే భావన కలిగించే రీతిలో ఈ ఘట్ట నిర్మాణం జరిగింది.ఆలయంలో తిరుమల వెంకన్న దర్శనమిస్తుంటే భక్తులు పులకింతకు లోనయ్యారు. సీఎం జగన్, ఆయన సతీమణి భారతీ ఇక్కడ స్వామివారికి పూజలు చేసారు. టీటీడీ అర్చక స్వాములు ఈ నమూనా ఆలయంలో స్వామి వారికి వేదమంత్రాల నడుమ అర్చనలు, క్రతువులు నిర్వహించారు.వారు సీఎం జగన్ దంపతులకు వేదాశ్శీస్సులు అందించారు. తెలుగు సంప్రదాయక నృత్యాలు ఈ కళావేదిక ప్రాంగణంలో సుప్రసిద్ధ నాట్యకళాకారులు ప్రదర్శించి అలరించారు. ఆంధ్రనాట్యం, పేరణి, భారత నాట్యం, కూచిపూడి నృత్యాలు ఇక్కడ సంప్రదాయక పద్ధతుల్లో ప్రదర్శించారని నిర్వాహణాధికారులు తెలిపారు. వర్ధమాన గాయకులు అద్భుత పాటలు పాడారు. జానపద నృత్యాలను నవీన నాట్యరీతులతో కలగలిపి ప్రదర్శించారు.



వందేళ్లకు పూర్వం టిటిడి నమునా కట్టడం



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి

**విజయవాడ.జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా కురుమద్దాలిలో ఆదివారం పండుగ పూట విషాదం చోటు చేసుకుంది.రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. పామర్రు మండలం కురుమద్దాలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తానేటి హారిష్, పంది గోవింద్ మృతి చెందారు. బంకు వద్ద పెట్రోల్ కొట్టించుకుని ఈ యువకులు ఇంటికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. యువకులు మరణవార్త విని వారి కుటుంబాల సభ్యులు కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సంఘటనా స్థలంలో పరిస్థితులను సమీక్షించారు. ఘటనకు దారి తీసిన అంశాలపై ఆ పరిసరాలకు చెందిన వారిని, సాక్షులను విచారిస్తూ,సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు.

# ప్రభలతీర్థ మహోత్సవానికి ముస్తాబవుతున్న రుద్రప్రభలు

**అంబాజీపేట,జనవరి 14,ప్రభాతవార్త:** తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని కోనసీమ వ్యాప్తంగా జరిగే ప్రభల తీర్థం,మహోత్సా వాలకు ఈశ్వర రూపాలతోకూడిన రుద్రప్రభలు ముస్తాబవుతున్నాయి. కోనసీమలో సుమారు 80 గ్రామాల్లో ఈ ప్రభల తీర్థం జరుగుతున్నప్పటికీ సంక్రాంతి మరునాడు కనుమరోజున జగ్గన్నతోటలో నిర్వంహించే తీర్థంలో ఏకాదశరుద్రులను దర్శించుకునేందుకు వేలాదిగా జనం తరలివస్తారు.

**జిల్లాలో ఎత్తైన ప్రభలు:** సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే ప్రభలతీర్థ మహోత్స వాలను డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ అంబాజీపేట మండలంతో పాటు జిల్లాలోని పలు ప్రదేశాలలో నిర్వహిస్తారు. మండలంలోని వాకలగరువు,తొండవరం గ్రామాల్లో ఒకేసారి సుమారు 100 నుండి 150 మంది మోసే బరువైన,ఎత్తైన ప్రభలను తయారుచేస్తారు.సుమారు 46 అడుగుల ఎత్తైన ప్రభలను తయారుచేసి కొబ్బరి తోటలు,నీరుపారే కాలువలను దాటుకుంటూ తీర్థం జరిగే ప్రదేశానికి మోసుకువస్తారు.

**జగ్గన్నతోటలో కొలువుదీరే ఏకాదశరుద్రులు వీరే...** అంబాజీపేట మండలంలోని గంగలకుర్రు-చెన్నమల్లేశ్వరస్వామి, గంగలకుర్రు అగ్రహారం-వీరేశ్వర స్వామి,పుల్లేటికుర్రు-అభినవ వ్యాఘ్రేశ్వరస్వామి,వ్యాఘ్రేశ్వరం- వ్యాఘ్రేశ్వర స్వామి, మొసలపల్లి- మధుమానాంత భోగేశ్వర స్వామి,కె.పెదపూడి- మేనకేశ్వరస్వామి, ఇరుసుమండ- ఆనంద రామేశ్వరస్వామి, ముక్కామల- రాఘవేశ్వరస్వామి, వక్కలంక-కాశీ విశ్వేశ్వరస్వామి,అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి,అయినవిల్లి మండలం నేదునూరి నుండి చెన్నమల్లేశ్వరస్వామివార్లు కొలువుదీరుతారు. 9 ప్రభలు రోడ్డు మార్గం ద్వారా తీర్థం జరిగే జగ్గన్నతోటకు రాగా, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం ప్రభలు వరిచేలను త్రొక్కుకుంటూ, పిల్లాకాలువలను దాటుకుంటూ, అప్పరకౌశికను దాటుకుని తీర్థానికి చేరుకుంటాయి. ఈ రెండు ప్రభలు తీర్థానికి వచ్చే,తిరిగి వెళ్ళే దృష్యాలను ఊపిరి బిగబట్టి వీక్షిస్తారు. తీర్థంలోకి అందరికంటే ముందుగా మొసలపల్లి మధుమానాంత భోగేశ్వరస్వామి చేరుకుని మిగిలిన ప్రభలకు స్వాగతం పలుకుతారని ప్రతీక. తీర్థంలోకి అన్ని ప్రభలు చేరిన తర్వాత 11 ఈశ్వర రూపాలలో అత్యంత శక్తివంతమైన వ్యాఘ్రేశ్వరుడి అధ్యక్షతన సమావేశం నిర్వహించి లోక కల్యాణార్థం చర్చిస్తారని వేదపండితులు చెబుతారు. అనంతరం వరుసక్రమంలో ప్రభలు తీర్థం జరిగే ప్రదేశాన్ని వీడతాయి.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ఎత్తైన ప్రభలు (ఫైల్)



# జెండాలు జతకట్టడమే టీడీపీ ఎజెండా : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమాన్ని విస్మరించి స్వార్థ ప్రయోజనాలు కోసం అధికారమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న టీడీపీది జెండాలు జతకట్టడమే ప్రధాన ఎజెండా అని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. ప్రతి ఇంటికి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా జనం గుండెల్లో చోటు సాంపాదించడమే ఏకైక ఎజెండాగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రమిస్తున్నారని వివరించారు.

**జగన్ పాలనలో ఇంటివద్దకే ప్రభుత్వం....**

గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ వంటి విప్లవాత్మక పాలన సంస్కరణలు చేపట్టి సంక్షేమ పథకాలు ప్రభుత్వ సేవలు ప్రజల గుమ్మం వద్దనే అందించి ఇంటివద్దకే ప్రభుత్వాన్ని తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేనని విజయసాయిరెడ్డి అన్నారు. సంక్షేమ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచిన జగన్మోహన్‌రెడి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. గ్రామ స్వరాజ్యం ఇంటివద్దకే ప్రభుత్వం క్షేత్ర స్థాయి అభివృద్ధి పేరు ఏదైనా రూపం మాత్రం ఒకటేనని అన్నారు.

ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023

# చట్టం రద్దు చేయాలి

కేంద్ర న్యాయశాఖ మంత్రి రవీందర్‌రెడ్డిని కలిసిన యువ న్యాయవాదులు



11లో

# నగరం ఊరెళ్ళింది...

**బోసిపోయిన రోడ్లు -కిక్కిరిసిన రైళ్లు, బస్సులు**

విశాఖసిటీ, జనవరి 14 ప్రభాతవార్త

ఎప్పుడూ రద్దీగా ఉండేనగరం ఒక్కసారిగా బోసిపోయింది. సంక్రాంతి సందర్భంగా నగరవాసులు పల్లేబాట పట్టారు పెద్దపండగ అనగానే సోంత ఊళ్ళు రక్తసంబంధికులతో కలసి జరుపుకోవాలని ప్రతీఒక్కరూ ప్రయత్నిస్తారు. దీంతో ఊరికి వెళ్ళవలసిన వారు తమ సోంత వాహనాలలో అవకాశం ఉన్నాంత వరకూ వెళ్ళుతున్నారు. అవకాశం లేనివారు బస్సులలో మిగతా 11లో



# జగన్‌పై ఉన్నన్ని కేసులు ప్రపంచంలో ఎవరిపైనా లేవు...



**దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గండి వెల్లడి**

విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

జగన్‌పై ఉన్నన్ని కేసులు ప్రపంచంలో ఎవరిపైనా లేవని మాజీ శాసనసభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గండి బాబ్జీ అన్నారు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహ న్‌రెడ్డి అనే వ్యక్తికి ఒకప్పుడు కోటి రూపాయలు ఆస్తి కూడా లేదు ముఖ్యమంత్రి కాకముందు ఆయన దగ్గర 40వేల కోట్లు మిగతా 11లో

# ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో భోగి సంబరాలు



విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయం వద్ద ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు ఆధ్వర్యంలో ఆదివారంభోగి మంటలు వేసి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్క కుటుంబం ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అందరూ అభివృద్ధి చెందాలని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ప్రజలకు వైఎస్సార్ కుటుంబ సభ్యులకు మిగతా 11లో

# విశాఖ ఉత్తర నియోజకవర్గం వైశాఖీ స్పోర్ట్స్ పార్క్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



11లో

ముఖ్య అతిథిగా హాజరైన కెకె రాజు



# వారసత్వ సంపదను చాటిచెప్పేవే మన పండుగలు

కేంద్ర న్యాయశాఖమంత్రి అర్జున్ మేఘావాల్



11లో

# విశాఖ ఎయిర్‌పోర్ట్ విమాన సర్వీసులు రద్దు

ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు -సిబ్బందితో ఘర్షణకు దిగిన ప్రయాణీకులు



11లో

# ఏయూ గ్రౌండ్స్‌లో ఘనంగా భోగి మంటలు

బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహారావు



11లో

# రాజవొమ్మంగిలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



9లో

# పెదవాల్తేరు గ్రామంలో విషాదం

సైనికుడు మృతికి కారణం గాలిపటం దారం



జగదాంబ, జనవరి 14,ప్రభాతవార్త

పెదవాల్తేరు కాగితాలవీధిలో నివసిస్తున్న వర ప్రసాదరెడ్డి మాజీ సైనికుడు కుమారుడు కాగితాల కోటేశ్వరరెడ్డి ఆర్మీలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం సాయంత్రం ప్రస్తుతం హైదరాబాదులో ఉన్న ఆర్మీక్యాంపులో విధులు ముగించుకుని తిరిగి తమ క్వార్టర్స్‌కివస్తూ ఉండగా, గాలిపటం ఎగరువేసే మాంజాదారం బైక్‌పై వస్తున్న అతని మెడకిగట్టిగా చుట్టుకుని అక్కడికక్కడే మెడకి తగిలి మరణించారు. మృతునికిఒక సంవత్సరం పాప ఉంది. ఆదివారం రాత్రికి తమ స్వగ్రామం పెదవాల్తేరు అమరవీరుని భౌతికఖాయం చేరుతుంది. రేపు ఉదయం 10గంటలకు అంతిమ యాత్ర జరుపుతామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణం



10లో

# అసాంఘిక జూద క్రీడల జోలికెళ్లొద్దు

**సంక్రాంతి పండుగను సాంప్రదాయాల మేళవింపుతో జరుపుకోండి -శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలి : విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్**

విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త

నగర పరిధిలో కోడిపందాలు, పేకాట, బల్లాటలు ఇతర గాంబ్లింగ్‌లను ఎవరైన నిర్వాహించినా, పాల్గొన్నా సదరు నిర్వాహుకులపై పాల్గొనే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యాన్నార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పండుగను సాంప్రదాయాల మేళవింపు, పిండివంటలు కమ్మని రుచులతో జరుపుకోవాలనీ పేర్కొన్నారు. అసాంఘిక జూద క్రీడల జోలికి పోరాదన్నారు. అటువంటి చట్ట వ్యతిరేక కార్యరలాపాలలో పాల్గొని కేసులలో చిక్కుకోవద్దని మిగతా 11లో



## ఆదేశాలిచ్చే'సారు'..'ఆశ'గా చూస్తున్నారు!

### వైసిపి అధిష్టానం ఆశీస్సులకై మాజీమంత్రి బాలరాజు ఎదురుచూపు?



కొయ్యూరు, జనవరి14. ప్రభాతవార్త

ఉమ్మడిరాష్ట్ర గిరిజనసంక్షేమశాఖ మంత్రిగా, ఉమ్మడివిశాఖజిల్లాకు కొన్నాళ్లపాటు ఏకైకమంత్రిగా ఒక చక్రంతిప్పిన మాజీమంత్రి పసుపులేటిబాలరాజు ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో టికెట్‌కోసం ఆశగా ఎదురుచూస్తున్నట్టు కనబడుతోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మాజీమంత్రి బాలరాజు పాడేరు అసెంబ్లీ నుండిగాని, అరకుపార్లమెంటు నుండిగాని వైసిపి అభ్యర్థిగా పోటీచేస్తారనే గట్టిప్రచారం సాగింది. ఈ అనుమానాలను తావిస్తూ మాజీమంత్రిబాలరాజు కూడా నియోజకవర్గంలో పలుచోట్ల పర్యనలు చేస్తూ తన అనుకూల క్యాడర్‌తో కలిసి కార్యక్రమాలు నిర్వహించేవారు. అయితే ఇటీవల వైసిపి అధిష్టానం ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో పాడేరు వైసిపి ఇన్‌ఛార్జిగా విశ్వేశ్వరరాజును, అరకుపార్లమెంటు ఇన్‌ఛార్జిగా ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి పేరును ప్రకటించిన విషయం విధితమే. దీనితో 2024సార్వత్రిక ఎన్నికల్లో బాలరాజు పోటీచేయడం ఇక కలేనని పలువురు వాఖ్యానిస్తున్నారు. అయితే ఎన్నికల సమీపించేవేళ జరగబోయే మార్పులు,చేర్పుల్లో మాజీమంత్రి బాలరాజుకు అవకాశం రావచ్చుననే సరికొత్త ప్రచారం కూడా సాగుతోంది. దీనితో వైసిపి అధిష్టాన ఆశీస్సులకై మాజీమంత్రి బాలరాజు వేచిచూస్తున్నట్టు అతని అభిమానులు గుసగుసలాడుకుంటున్నారు. అలాగే వాల్మీకి సామాజికవర్గానికి ప్రాధాన్యత కల్పించాలని వైసిపి అధిష్టానం భావిస్తే ఖచ్చితంగా బాలరాజుకే అవకాశం కల్పిస్తుందన్న వాదన కూడా వినబడుతోంది. ఉమ్మడిరాష్ట్ర మంత్రిగా ఒకవెలుగు వెలిగిన మాజీమంత్రి బాలరాజు అప్పట్లో కాంగ్రెస్‌నేతగా జిల్లా రాజకీయాలను శాసించారు. మారుమూల గ్రామాల్లో రోడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలతో అతను ప్రత్యేకమార్క్ సాధించుకున్నారు. ఇంత ప్రాధాన్యతగల గిరిజననేత కాంగ్రెస్‌ను వీడిన తరువాత రాజకీయంగా అడ్డంకులు ఎదుర్కొంటున్నారని, ఒకప్రత్యేక క్యాడర్‌గల బాలరాజు తొలుత అప్పట్లో జనసేనలోనికి వెళ్లడమే ఒక తప్పిదమని, ఒకవేళ వెళ్లినా అలా ఉండిపోతే ప్రస్తుత పరిస్థితిలో అతనికి టిడిపి,జనసేన ఉమ్మడిఅభ్యర్థిగా అవకాశం దక్కిఉండేదేమోనని? ఇలా పలురకాల వాదనలు,అభిప్రాయాలు రాజకీయవర్గాల్లో ప్రస్తుతం జోరుగా సాగుతున్నాయి.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికే ప్రజల మద్దతు

### 90 రోజుల్లో రాష్ట్ర ప్రజల దశదిశ మారుతాయి -టీడీపీ - జనసేన విజయంతో అది సాధ్యం -వైఎస్ జగన్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖసిటీ, జనవరి 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ చేస్తున్న రా కదిలిరా కార్యక్రమంలో ప్రజలు అమరావతి రాజధానికే మద్దతు పలుకుతున్నారని చంద్రబాబు బహిరంగ సభలో స్పష్టమైందని తెలుగుశక్తి అధ్యక్షుడ బి.వి.రామ్ తెలియజేశారు. మరో 90 రోజులలో రాష్ట్ర ప్రజల దశ-దిశ మారిపోతున్నాయని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. తెలుగుదేశం -జనసేన కూటమి అధికారంలోకి రావడంద్వారా రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలు కూడా అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందుతారన్నారు. భీమిలిలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమాశంలో ఆయన మాట్లాడూతూ పవన్‌కళ్యాణ్,చంద్రబాబు నాయుడు కలసి మందడం గ్రామంలో భోగి మంటలు వేశారన్నారు. ఇటు ప్రజలు కూడా తెలుగుదేశం జనసేన కూటమి విజయాన్ని సంపూర్ణంగా స్వాగతిస్తూన్నారు అన్నారు. నా ఎస్సీలు, నాఎస్టీలు,నాబీసీలు నా మైనార్టీలు అని ప్రగల్బాలు పతికే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాస్తవానికి వర్గాల వారిని మోసం చేసారన్నారు. అంగన్వాడీలతో పాటు మహిళలు , యువత, మైనారిటీలు ఇలా అన్ని వర్గాల వారు వైఎస్ జగన్‌పరిపాలనలో తీవ్రంగా మోసపోయారన్నారు. ఈ పరిస్థితులలో జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఇదే క్రమంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్న దుష్టపాలన పై ఇప్పటివరకు 7 ఆడియో సీడీలను విడుదల చేసామన్నారు. ఎనిమిదవ ఆడియో సీడీని దివంగత ఎన్‌టీఆర్ వర్ధంతి రోజున జనవరి 18న ఎదురులేనిమనిషి ఆడియో సిడీ విడుదల చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఆర్.వెంకట్రావు, ఎం.రాజేంద్రప్రసాద్,జె.పి.రాజు,కె.కిషోర్ తదితరులు పాల్గొన్నారు. జీవిఎంసీ ఎదురుగా ఉన్నా గంధీ విగ్రహంవద్ద అంగన్వాడీ కార్యకర్తలకు తెలుగుశక్తి సంఘీభావం తెలిపింది.

## నిరుద్యోగలను మోసం చేసింది..

### జగన్‌రెడ్డి ఎన్నికలముందు డీఎస్సీ -టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్ గోపాల్



విశాఖసిటీ, జనవరి 14 ప్రభాతవార్త

ఎటా డీస్సీ ప్రత్యేకహోదా ,2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు , ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇలా ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా 99.5 శాతం హామీలు అమలు చేశామని జగన్‌రెడ్డి ప్రకటించుకోవడం హాస్యాస్పదం అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్‌గోపాల్ అన్నారు. ప్రపంచ బ్యాంకు వద్ద ఉపాధ్యాయల పోస్టుల భర్తీని తాకట్టు పెట్టి రూ 1800 కోట్లు అప్పు తెచ్చుకున్న ఘనుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన దుయ్యబట్టారు. ఇప్పుడు మళ్ళీ ఎవరిని మోసం చేసేందుకు ఈ డీఎస్సీ నాటకమాడుతున్నారని మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులకు మెగా మోసం చేసారని యువతన అన్ని రకాలుగా మోసంగించిన జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారు. మరో 50 రోజుల్లో జగన్‌రెడ్డి పదవి ఊడుతుందని కాబట్టి ఎన్నికల కోసం డీఎస్సీ ప్రకటించడం హేయనీయం అని చెప్పారు. ఏటా డీఎస్సీ అని హామీనిచ్చి ఎన్నికలకు రోజుల వ్యవధిలో తిరిగి డీఎస్సీ అనడం ఎమిటని ఆయన ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం 5 ఏళ్ళల్లో 18 వేల టీటర్ల పోస్టులను భర్తీ చేస్తే జగన్‌రెడ్డి ఒక్క ఉపాధ్యయ ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఎద్దేవాచేసారు. 20 వేల మంది నిరుద్యోగులు ఆత్మ హత్యలకు కారణం జగన్‌రెడ్డి నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ పాఠశాల విద్యలో నాణ్యత లోపించి దాదాపు 7.50 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయారని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు పోతుందా అని యువతనిరుద్యోగులు రోజులు లెక్కపెడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

## రైల్వే ప్రయాణీకుల కోసం వాల్తేరు డివిజన్ సేవలు



విశాఖసిటీ, జనవరి 14 ప్రభాతవార్త

సంక్రాంతి సందర్భంగా తమ సొంత ఊర్లు వెళ్ళేందుకు ప్రయత్నిస్తూన్నా రైల్వే ప్రయాణికుల కోసం రైల్వేశాఖ తమ సేవలు అందిస్తూంది, ప్రయాణికులు అదనపు రద్దీని తగ్గించేందుకు వాల్తేరు డివిజన్ లో 45 ప్రత్యేక రైళ్లలో 100 కంటే ఎక్కువ ట్రిప్పులను నిర్వహిస్తోంది. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ అతని బృందం మార్గదర్శకత్వంలో డివిజన్‌లోని ప్రధాన గమ్యస్థానాలకు అనుసంధానం చేయడానికి ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించారు. రైళ్ల, స్టేషన్లలో పెద్ద సంఖ్యలో ప్రయాణీకులు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా రైల్వేశాఖ చర్యలు తీసుకుంటూ ఉండగా రిజర్వేషన్ చేయించుకున్నావారికి ఎటువంటి ఇబ్బదులు కలగకుండా ఆర్‌పిఎస్ సిబ్బంది చర్యలు తీసుకొని సాధారణ టికెటలు కొన్నావారికి ఒక లైనులో నిలబెట్టి రైలు రాగానే బోగీలో ఎక్కిందేందుకు చర్యలు తీసుకుంటుంటున్నారు.



## కెవిపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

జగదాంబ, జనవరి 14,ప్రభాతవార్త

కెవిపిఎస్ జిల్లా ధానకార్యదర్శి ఎం.సుబ్బన్న అధ్యక్షతన సిఐటియు జగదాంబ కార్యాయంలో కెవిపిఎస్‌క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు టి.చిరంజీవి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితలపై దాడులు పెరిగాయని, దీన్ని దళితుల అందరూ కలిసికట్టుగా ఎదురుకోవాలని పిలుపునిచ్చారు. దళజత నాయకులు కె.అప్పారావు మాట్లా దుతూ ఈ సమస్య దళితులచే కాదని, ఉత్తం అణగారిని వర్గాల స్యని కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజు,ఎంవి ప్రసాద్, ఈశ్వరరావు, పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## 19న కనకమాలక్ష్మి అమ్మవారి తీర్థం.. గోడ పత్రిక ఆవిష్కరణ



యలమంచిలి, జనవరి 14, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ధర్మవరంలో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం ప్రతి ఏటాఈ ఏడాది కూడా 19న నిర్వహించేందుకు కమిటీ వారు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీర్థ మహోత్సవం గోడ పత్రికను ఆలయ కమిటీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నెల రోజులు పాటు మార్గశిర మహోత్సవాలు నిర్వహించి సంక్రాంతి అనంతరం భారీ స్థాయిలో అమ్మవారి తీర్థ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ తీర్థానికి మహోత్సవానికి ఉత్తరాంధ్ర నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారు. ఇందులో భాగంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూలైన్లు ఏర్పాటు చేసి ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసే బాధ్యత కమిటీ వారు తీసుకుంటున్నట్లు తెలిపారు. 19న శుక్రవారం తెల్లవారుజాము నుండే కనకమాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు అదే రోజు మధ్యాహ్నం నుండి రాత్రి వరకు అన్న ప్రసాద్ అన్న కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొఠారు సాంబా, కోఠారు కొండబాబు, మడగల సత్యనారాయణ కొఠారు శ్రీనివాసరావు, పిల్లా శివ పాల్గొన్నారు.

## ఘనంగా నూకలమ్మ తల్లి పండుగ



యలమంచిలి, జనవరి 14, ప్రభాతవార్త

యలమంచిలి మండలం జంపపాలెం గ్రామంలో నూకలమ్మ తల్లి పండుగ సందర్భంగా ఆదివారం గ్రామంలో జిల్లాస్థాయి గుర్రపు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 17 జట్లు పాల్గొన్నాయి. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో గుర్రపు పోటీలను తిలకించడానికి జంపపాలం గ్రామం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు భారీగా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు పోలమరశెట్టి వెంకట్, సేలపరిశెట్టి నాయుడు, వై.శ్రీరాములు, కర్రీ శివ, వై గోపి, ఏ సోమనాయుడు, ఏ.వెంకట శివ పాల్గొన్నారు.

## ఘనంగా భోగి పండుగ



యలమంచిలి, జనవరి 14, ప్రభాతవార్త

తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగలో మొదటి రోజైనా భోగి పండగను యలమంచిలి పట్టణంతోపాటు చుట్టుపక్క గ్రామాల్లో వేకువజామనే ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారి లేచి సున్నిపిండితో నలుగు పెట్టుకుని అభ్యంగన స్నానాలు గావించి గ్రామస్తులంతా ఒకే చోట చేరి తెల్లవారక మునుపే డప్పుల మోతలతో హరినామ సంకీర్తనతో భోగి మంటలు వెలిగించి భోగిమంట వెచ్చదనాన్ని ఆస్వాదించారు. భోగి పండుగ తోటే పల్లెల్లో పండగ వాతావరణం సంతరించుకుంది. చుట్టుపక్క గ్రామాలలోని ఆదివారం నుండి పది రోజులు పాటు పండగ వాతావరణం నెలకొని ఉంటుందని ప్రతిరోజు ఒక గ్రామంలో తీర్థ మహోత్సవంలో ఘనంగా నిర్వహిస్తారు.

## రాష్టానికి పట్టిన కీడు పోవాలి.... చంద్రన్న రాజ్యం రావాలి : ప్రగడ నాగేశ్వరరావు ....

యలమంచిలి, జనవరి 14, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం జాతీయ టీడీపీ పార్టీ పిలుపు మేరకు భోగి పండుగ సందర్భంగా వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ రాష్ట్రానికి పట్టిన కీడు తొలగాలని కోరుతూ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు టీడీపీ నాయకులు కార్యకర్తలు కలిసి వివిధ సమస్యలుకు సంబంధించిన కర్ర పత్రాలను భోగి మంటలో వేసి, దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వర రావు మాట్లాడుతూ అధిక పన్నులు, కరెంట్ బిల్లులు బాదుడే బాదుడు, రోడ్లపై గుంతలు, జాబ్ క్యాలెం డర్ ప్రకటించక పోవడం, ప్రజలను, మహిళలను యువతను, రైతులను నట్టేట ముంచారని ఆరోపిం చారు. కనీసం రోడ్డుపై గుంతలు పూడ్చలేకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతుంటే కూడా పట్టించుకోలేని పరిస్థితిలో ముఖ్యమంత్రి జగన్ పరిపాలన చేయడం చాలా దౌర్భాగ్యమన్నారు. భోగి మంటలతో రాష్ట్రానికి పట్టిన కీడు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ బొద్దపు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ బొద్దపు నాగేశ్వరరావు, ఐటిడిపి ఇంఛార్జి పెయ్యల రామకృష్ణ, గుర్రాల రాము, దుప్పట్ల శంకర్, గొర్లె బాబురావు, బోజ గంగరాజు, అర్జునమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో మరింత దిగజారిపోయిన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర




నర్సీపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో వైద్యం అందని ద్రాక్షలా మారిందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. ఆదివారం జనసేన నాయకులతో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ఆసుపత్రి మరింత దిగజారిపోయిందన్నారు. పేదలకు వైద్యం అందని పరిస్థితి ఉందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డలను ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారన్నారు. చిన్న పిల్లల వైద్యులు ఎవరూ అందుబాటులో లేరన్నారు. విశాఖ నుంచి వైద్యులు రావడంతో సమయానికి వైద్యం అందటం లేదన్నారు. ఇక్కడి కొంత మంది వైద్యులు బయట ప్రైవేటు ప్రాక్టీస్ చేయడంతో వారి ఆసుపత్రులకు రోగులను రిఫర్ చేస్తున్నారని దుయ్య బట్టారు. ఆసుపత్రిలో మందుల కొరత ఉందన్నారు. ప్రైవేటు ల్యాబ్లకు చెందిన వ్యక్తులు ఆసుపత్రిలోనే త్రిష్ట వేశారన్నారు. డాక్టర్లు. ల్యాబ్ నిర్వాహకులు కుమ్మక్కై పేదలను నిలువునా పిండేస్తున్నారని ఆరోపిం చారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్యే ఒక్కసారి కూడా ఆసుపత్రిపై దృష్టిసారిం చలేదన్నారు. ఇక్కడ కనీసం లిఫ్ట్ బాగు చేయలేని పరిస్థితి నేటి పాలకులు ఉన్నారని విమర్శించారు. తాము సమస్యలపై నిలదీస్తే దానికి సమాధానం చెప్పకుండా వారి నాయకులతో విమర్శలు చేయిస్తారు గానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రిని మాత్రం పట్టించుకోరన్నారు. ఇప్పటికైనా ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్యం అందేలా చూడటంతో పాటు మందుల కొరత తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ నాయకులు కొత్తకోట రామశేఖర్, పెనుపోతల నాగు, నర్సీపట్నం యూత్ ప్రెసిడెంట్ అల్లు నరేష్, మాకవరపాలెం మండల యూత్ ప్రెసిడెంట్ పైడ సతీష్, యామేష్, వెంకటరమణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరిపై యుటిఎఫ్ నిరసన

నర్సీపట్నం, జనవరి 14, ప్రభాతవార్త



నర్సీపట్నం డివిజన్ యుటిఎఫ్ నాయకుల ఆదివారం నర్సీపట్నంలో ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా భోగి మంటల్లో ప్రభుత్వ వైఖరి పేపర్ కటింగ్లు, ప్రకటనలు వేసి నిరసనలను తెలియజేశారు. అనంతరం విశాఖ జిల్లా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగ, ఉపాధ్యాయులను శత్రువులుగా చూస్తూ తమకు రావలసిన బకాయిలను సైతం ప్రభుత్వం వాడుకుని బకాయిలు అడిగినం దుకు తిరిగి ఉద్యోగ ఉపాధ్యాయుల పైనే అక్రమ కేసులు పెడుతూ, పైగా మేము ఉద్యోగుల పక్షపాతం అని మోసపూరిత మాటలు చెబుతున్నారన్నారు. జిల్లా కార్యదర్శి కళింగ సతీష్ మాట్లాడుతూ మా బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు యుటిఎఫ్ పోరాటం ఆగదన్నారు. అనకాపల్లి జిల్లా సహ అధ్యక్షులు పి.గాయత్రీ రాష్ట్రమంతా ఎంతో సంతోషంగా జరుపుకొనే భోగి పండగను ఉ పాధ్యాయ ఉద్యోగ వర్గాలు ఈ విధంగా నిరసనలు తెలియజేసే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి చొరవ తీసుకొని సమస్యల పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు గడ్డి నాయుడు, చిట్టియ్య, జల్లూరు ప్రసాద్, లోవరాజు, సాంబమూర్తి, గంట్యాడ అప్పలరాజు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, జనవరి 14, ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు సంక్రాంతి సంబరాలు -24 సందర్భంగా నిర్వహించు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భోగి పండుగ సందర్భంగా శ్రీ శివ సాయి భరతనాట్య కళా బృందం, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు జరిగాయి. ఈ సందర్భంగా పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ శిల్పారామం, విశాఖపట్నం నందు సంక్రాంతి సంబరాలలో భాగంగా 15న శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యాలయం, విశాఖపట్నం వారిచే జానపద నృత్యాలు ప్రదర్శించ బడునని తెలిపారు.

## తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు



అనకాపల్లి, జనవరి14, ప్రభాతవార్త

సుఖసంతోషాలను, కమనీయమైన అనుభూతులను అందించాలని అలాగే ప్రతి ఇంట కొత్త వెలుగులు నింపి ఆనందాన్ని ఇచ్చి సరదానిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ, కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులను నింపాలని, చెరకులోని తీయదనం పాలలోని తెల్లదనం గాలిపటంలోని రంగుల అందంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ఈ సంక్షేమ అభివృధితో నిండిన సంక్రాంతి అందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, సిరిసంపదలతో కనుమ కనువిందుగా జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తారువ క్యాంప్ కార్యాలయం నుండి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## నిబంధనలను ఉల్లంఘించిన 37 బస్సులపై కేసులు నమోదు

### అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు



మాధవధార, జనవరి 14, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 13 నుంచి ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన 37 బస్సులపై కేసులు నమోదు చేశామని, ఈనెల 17 వరకు తనిఖీలు నిర్వహిస్తామని ఉప రవాణా కమిషనర్ జిసి రాజారత్నం తెలిపారు.

## ఘనంగా గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవం...

### అశేషంగా హాజరైన భక్తులు..



విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

విశాఖ అప్పయ్య నగర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గోదా రంగనాదుల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ నుండి స్వామివారికి విశేష పూజలు అర్చనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణం అనంతరం గోదార రంగనాధుల కళ్యాణ వైభవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు ప్రసంగ రూపంలో వివరించారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి మధ్యాహ్నం నుండి అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహక అధికారులు నిర్వహించారు.

## భారతీయ సంస్కృతిని చిన్నారులకు తెలియజేయాలి

గాజువాక, జనవరి 14,ప్రభాతవార్త



భారతీయ సంస్కృతిని చిన్నారులకు తెలియజేయవలసిన బాధ్యత పెద్దలపై, ఉపాధ్యాయులపై ఉందని విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రజా నాయకులు పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) అన్నారు. సింహాచలంలోని బస్‌స్టాప్ వద్దగల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శివ కుమార్, విమల దంపతుల ఆధ్వర్యంలో గోదాదేవి కళ్యాణం, గోదాదేవి వేషధారణ పోటీలను ఆయన ప్రారంభిస్తూ సంగీతం, సాహిత్యం, నాట్యం, గానం మొదలైన లలిత కళలను అంతా ప్రోత్సహించాలని అన్నారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించిన శివకుమార్‌ను అభినందించారు. కార్యక్రమాల్లో శ్రీకృష్ణ నృత్య భారతి ఆధ్వర్యంలో గోదాదేవి నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. నృత్య కళాకారిణి శిరీషను ప్రత్యేకంగా అంతా అభినందించారు. శ్రీ సాయి సూర్య మ్యూజిక్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పాశురాలను 20 మంది చిన్నారులు ఆలపించారు. సంగీత ఉపాధ్యాయురాలు లక్ష్మీ స్వాతిని సన్మానించారు. లలిత సంగీత శిక్షణాలయానికి చెందిన ఉగ్గిన రోజారాణి బృందంచే వీణ కచేరి నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ఐ.ఎం.యు. ప్రతినిధులు బి.వి.రామలింగేశ్వరరావు, డాక్టర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడాల్లో రాణించాలి




గాజువాక, జనవరి 14,ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డులో సంక్రాంతి సందర్భంగా వైఎస్సార్ విండ్ బాల్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైంది. గాజువాక హైస్కూల్ క్రీడా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ క్రీడలకు వైకాపా పెద్దపీట వేస్తుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొదటి రోజు భోగి సంక్రాంతి కనుమ మూడు రోజులు టోర్నమెంట్ కొనసాగుతుందని, ఈ టోర్నమెంట్ మొదటి విజేతకు రూ.12వేలు రెండో విజేతకు రూ.6వేలు బెస్ట్ బౌలర్‌కు రూ.2వేలు బెస్ట్ బ్యాటమేనుకు రూ.2వేలు ఇవ్వటం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా చిన్న తల్లి ఎస్సీ సెల్ నాయకులు పరదేశి, మండల కన్వీనర్ గౌస్, పల్లాపెంటరావు, చిత్రాడ అప్పారావు, అన్నపూర్ణ లక్ష్మి, నిర్వాహకులు ప్రశాంత్, పల్లా నరేష్, సాహిద్ క్రీడాకారులు యువత పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కెఎన్ఆర్

గాజువాక, జనవరి 14,ప్రభాతవార్త



విశాఖలో ఎంపి జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేగమాలని ఆదివారం గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాద పూర్వకంగా కలిశారు. గాజువాకలో పార్టీ బలోపేతానికి నరసింగరావు పూర్తి సమయం కేటాయించిన కార్యకర్త అని ఎంపి జీవీఎల్ కేంద్ర మంత్రికి తెలియజేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ మరింత బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి తెలిపినట్లు కెఎన్ఆర్ తెలిపారు.

## సినీ హీరో సాయికుమార్‌ని కలిసిన కెఎన్ఆర్ దంపతులు



గాజువాక, జనవరి 14, ప్రభాతవార్త

సంక్రాంతి సందర్భంగా ఆదివారం విశాఖ వచ్చిన సినీ హీరో సాయికుమార్‌ని కరణంరెడ్డి నరసింగరావు కుటుంబ సభ్యులు జ్యోతి, సాహితి, చిరు మర్యాద పూర్వకంగా కలిశారు. సినీ రంగంలో సాయికుమార్ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షినట్లు తెలిపారు.

## అభిరామ్స్ బ్లూ హవెన్స్‌లో సంక్రాంతి సంబరాలు



గాజువాక, జనవరి 14,ప్రభాతవార్త

జీవీఎంసీ 89వ వార్డు పరిధిలోని అభిరామ్ బ్లూ హవెన్స్ గ్రేటెడ్ కమ్యూనిటీ గృహ సముదాయంలో సంక్రాంతి సంబరాలను ఆదివారం వేడుకగా నిర్వహించారు. చిన్నారులు గోదాదేవి, హరిదాసుల వేషధారణతో ఆకట్టుకున్నారు. అపార్ట్మెంట్లోని కుటుంబ సభ్యులంతా కలిసి ఆటపాటలతో, భోగిమంటలతో, గంగిరెద్దుల ఆటపాటలతో, చిన్నా పెద్దా అని తేడా లేకుండా సంతోషంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఆటల పోటీలకు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. గోదాదేవి వేషధారణలో ఉన్న జాన్విక మొదటి బహుమతిని గెలుచుకోగా, హరిదాసు అలంకరణలో ఉన్న గొడబ వీక్షిత్ ద్వితీయ బహుమతిని గెలుచుకొని అందరిని అలరించారు. వేగు జామునే లేచి రంగురంగుల రంగవల్లిలతో అలంకరించి వాటి మధ్య భోగి మంటలను వేసి, కోలాహలంగా నిర్వహించారు. అపార్ట్‌మెంట్ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుడు కత్తితో హల్‌చల్



హుకుంపేట, జనవరి 14, ప్రభాతవార్త

మద్యం మత్తులో యువకుడు కత్తి పట్టుకొని హల్‌చల్ సృష్టించాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో ఆదివారం ఒక యువకుడు మద్యం సేవించి రహదారిపై వాహనాలపై వాహన చోదకుపై కత్తిలో దాడి చేస్తూ వీరవిహారం సృష్టించాడు. యువకుడి చేతిలో కత్తి పట్టుకొని తిరగటంతో మండల కేంద్ర వాహనలు చోదకులు భయందోళనతో పరుగులు తీశారు. ఈవిషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ సతీష్ కత్తిపట్టు కొన్న యువకుడి స్థానిక మద్యం దుకాణం వద్ద ఉన్నట్లు తెలుసుకొని అక్కడికి పోలీస్ బలగాలతో వెళ్లాడు. అప్పటికే మద్యం దుకాణం వద్ద భారీ గొడవ జరిగిందని కత్తి పట్టు కొన్న యువకుడు మరో యువ కుడిని గాయపర్చాడని పలువురు తెలిపారు. కత్తిపట్టుకొన్న యువకుడి వద్ద నుంచి కత్తి తీసుకోనేందుకు ప్రయత్నించగా యువకుడు కత్తి ఇవ్వకపోగా తనను ఎవ్వరైనా పట్టుకుంటే వారిని నరికేస్తానంటూ అనటంతో ఎవ్వరు దగ్గరకు వెళ్లాటానికి ధైర్యం చేయ లేదు. దీంతో పోలీసులు ఎస్ పిఐ యువకుడిని నడిపించుకుంటూ పోలీస్ స్టేషన్‌లో తీసుకెళ్లారు. గాయాలైన యువకుడిని ఆసుపత్రికి పోలీసులు తరలించారు. కత్తిపట్టుకొని వీరంగం సృష్టించిన యువకుడి పేరు శ్రీకాంత్ అని ములియాపుట్టు గ్రామంగా పలువురు తెలిపారు. గాయపడిన మరో యువకుడిది బాబీ పాడేరు వాసీగా పలువురు యువకులు తెలిపారు. మండల కేంద్రంలో గత రెండు రోజుల నుండి రాత్రి పూట యువకులు మద్యం మత్తులో కత్తులతో వీరంగం సృష్టిస్తున్నట్టు స్థానికులు చెప్తున్నారు. వైన్‌షాప్ లోనే మందు కొనుక్కొని అక్కడే త్రాగి మాటమాటకు పెరిగి గొడవలు జరుగుతున్నాయని ఇవే కాకుండా వారపు సంతల్లో దొంగతనాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పలు గ్రామాల్లో కోడి పందేలు, పేకాటలు, జూదాలు జరుగుతున్న స్థానిక పోలీస్‌లు పట్టించుకోకపోవడం కారణంగానే ఇలాంటి సమస్యలు పునరావృత్తం అవుతున్నాయని మండల వాసులు పలువురు ఆరోపిస్తున్నారు.

# సింహగిరిపై భక్తజన సంద్రం వేలాది మంది భక్తులతో రద్దీ

## ఘనంగా ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు -పల్లె వాతావరణంతో ఉట్టిపడిన తెలుగుతనం -విశిష్టమైన పండుగ భోగి



సింహాచలం,జనవరి14,ప్రభాతవార్త

సింహగిరిపై భక్త జనసంద్రం నెలకోంది, శనివారం తెల్లవారుజామునుంచే వేలాదిమంది భక్తులు సింహగిరికి తరలిరావడంతో ఎటుచూసిన భక్తులు కోలాహలమే కనిపించింది. కొండపైన కొండదిగువా వేలాది వాహనాలతో సింహగిరి కిక్కిరిసిపోయింది. శనివారం సింహాద్రినాధునికు ప్రతికరమైన రోజుకావడం,భోగి పర్వదినానికి గ్రామీణ ప్రాంతాలతో పాటు భారీగా భక్తులు తరలిరావడంతో స్వామిని దర్శించుకోవడానికి భక్తులు గంటల తరబడి భారీగా క్యూలైన్లులో ఎదురు చూశారు. తరలి వచ్చిన భక్తులను అదుపు చేయడం ఒక దశలో ఎవరి తరం కాలేదు.ఆలయ అధికారులు భక్తులకు వీలైనంత త్వరగా దర్శనం కల్పించే ఏర్పాట్లు చేశారు. సంక్రాంతి పర్వదినం నేపధ్యంలో సింహగిరిపై గ్రామిణ ప్రాంత వాతావరణం కల్పించే విధంగా ఏర్పాట్లు చేశారు. పల్లెలను తలపించే విధంగా దాన్యం, బస్తాలు వరికుప్పలు ఎద్దుల బళ్ళు,నివాసాలు,దూడుబసవన్నలు,హరిదాసులు,బొమ్మలుకొలువు,కోలాటం, తప్పెటగుళ్ళు, ఏర్పాటు చేశారు. సింహాద్రినాదుడు ఆలయము విశేష అలంకరణలతో తీర్చిదిద్దారు.

# వైధికంగా విశిష్టమైన పండుగ భోగి : స్వాత్మానందేంద్ర స్వామి

## సింహాచలంలో సంక్రాంతి సంబరాలకు శ్రీకారం



సింహచలం,జనవరి14,ప్రభాతవార్త

సింహచలం పుణ్యక్షేత్రంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. భోగి మంటలతో వేడుకలకు శ్రీకారం చుట్టారు. నాలుగురోజుల పాటు సాగే సంక్రాంతి సంబరాలను విశాఖ శ్రీశారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి ప్రారంభించారు. భోగి మంటల వద్ద దేవస్థానం పండితులు పూజలు నిర్వహించారు.మంటల్లో పిడకలు వేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం వరహాలక్ష్మీనృసింహస్వామివారిదర్శం చుకున్నారు. ఈ సందర్బంగా స్వాత్మానందేంద్ర స్వామి మాట్లడుతూ సంక్రాంతి పండుగ సామాన్యుల పండుగగా అభివర్ణించారు. భోగి పండుగకు వైదికంగా ,పౌరాణికంగా విశిష్టత ఉందని అన్నారు.పల్లె సంప్రాదాయలను పాటిస్తూ పట్టణ ప్రాంతాల్లోను విశేషంగా పండుగలను జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు. సింహచలం దేవస్థానం ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలను నిర్వహించడం అభినందనీయం ప్రశంసించారు. భగవంతుని అనుగ్రహం ,తమ గురువులు స్వరూపానందేంద్ర స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పైనా ఉండాలని స్వాత్మానందేంద్ర స్వామి ఆకాంక్షించారు. రైతులు బాగుండలని, పాడిపంటలతో తెలుగు రాష్ట్రలు సస్యశ్యామలంగా కళకళలాడుతూ ఉండాలని అప్పన్నను ప్రార్థించనట్లు చెప్పారు. ఆయా సింహచలం దేవస్థానం దర్మకర్తలమండలిసభ్యులు గంట్ల. శ్రీనుబాబు, దినేష్‌రాజ్, దొడ్డి.రమణ, శ్రీదేవిశర్మ, సువ్వాడ.శ్రీదేవి, ప్రత్యేక ఆహ్వానితులు చందుయాదవ్ పాల్గోన్నారు.

# ఒకరి జన్మదినం..మరికొందరికి సేవాకార్యక్రమం!

## 50కుటుంబాలకు చీరలు పంపిణీ చేసిన అనిశెట్టి చిరంజీవి దంపతులు



కొయ్యూరు, జనవరి14, ప్రభాతవార్త

పుట్టినరోజు ఏదోఒక సేవాకార్యక్రమం చేయడంలోనే నిజమైన సంతృప్తి దాగిఉంటుందని భావించిన ఆ దంపతులు జన్మదినం సంధర్భంగా 50నిరుపేద కుటుంబాలకు చీరలు పంపిణీచేసి ఆదర్శంగా నిలిచారు. మేము ఉన్నాం టీం అధ్యక్షులు, టిఎన్‌టియుసి పాడేరుప్రధాన కార్యదర్శి అనిశెట్టి చిరంజీవి సతీమణి శ్రీలక్ష్మి జన్మదినం సంధర్భంగా ఆదివారం మండలంలోని బూదరాళ్లపంచాయితీ, జువ్విరేవుల గ్రామానికి చెందిన సుమారు 50 నిరుపేద కుటుంబాల మహిళలకు చీరలు పంపిణీచేసి వారితో చిరంజీవి దంపతులు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సంధర్బంగా మహిళలకు దంపతులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు పార్టీలు, పబ్‌లు అంటూ హడావుడిచేస్తున్న ఈరోజుల్లో పుట్టినరోజును సేవాకార్యక్రమంగా మార్చుకున్న అనిశెట్టిచిరంజీవి, శ్రీలక్ష్మి దంపతులను పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఇటువంటి సేవాతత్పరులు నూరు పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. కాగా ఈ కార్యక్రమంలో మాకాడబూర్గులయ్య, జర్సి ంగినాగేశ్వరావు, పోతురాజు సత్తిబాబు, కూనిశెట్టిరమణ, జర్తామల్లేసు, జుర్రాశ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# సఖ్యతగానే ఉన్నాం..కలిసి నడుస్తాం..!

## వైసిపిలో విభేదాలు పుకార్లే- : ఎంపిసి చైర్మన్ జైతిరాజులమ్మ



కొయ్యూరు, జనవరి14, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపుకు కృషిచేస్తామని, క్యాడర్ అంతా కుటుంబంగా ఉన్నామని, తమ మద్య విభేదాలులేవని చింతపల్లి ఎంపిసిచైర్మన్ జైతిరాజులమ్మ అన్నారు. పాడేరు టికెట్ సిట్టింగ్ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి కేటాయించకుండా, విశ్వేశ్వరరాజుకు కేటాయించడంపై కొంతమంది భాగ్యలక్ష్మి ఫాలోవర్స్ అసంతృప్తిగా ఉన్నారంటూ, విశ్వేశ్వరరాజుల మద్య ఉన్న సఖ్యత, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ,విశ్వేశ్వరరాజుల ఫాలోవర్సు మద్య ఉంటుందా?అని పత్రికల్లో ప్రచురితం కావడంపై ఆమె ఇలా స్పందించారు. పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా తమకు పార్టీ గెలుపు ప్రధానమన్నారు. అయినా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి అరకుఎంపిగా అవకాశమివ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఎటువంటి అసంతృప్తి లేదన్నారు. తమలో ఎంపి,ఎమ్మెల్యే,విశ్వేశ్వరరాజు అంటూ వేర్వేరువర్గాలు లేవన్నారు. తామంతా ఒకటే వర్గమన్నారు. ఇటీవల మంప పంచాయితీ, తుమ్మలబంద గ్రామానికి ఒక శుభకార్యక్రమంలో పాల్గొనేందుకు పాడేరుఇన్‌చార్జి విశ్వేశ్వరరాజు వచ్చినట్టు చాలామంది క్యాడర్‌కు తెలియదని, తెలిసిఉంటే అంతా పాల్గొనేవారమన్నారు. తమపార్టీలో ఎటువంటి వర్గాలకు తావులేదని, ఒకవేళ ఎవరైనా వర్గాలు నడిపితే వారికే నష్టంతప్పా, పార్టీకి ఎటువంటి నష్టంలేదని ఆమె వ్యాఖ్యానించారు.

# విద్యార్థి దశనుంచే ఇవ్వడం అలవర్చుకుంటే ఫలితాలు అద్భుతంగా ఉంటాయి



మాకవరపాలెం జనవరి 14 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే ఇవ్వడం నేర్చుకుంటే తద్వా రెంటింపు వస్తుందన్న విషయం గ్రహించాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్అఫ్(సిబిసిఐడి) కె.సత్య యన్నారాయణ అన్నారు. ఈమేరకు అదివారం మండలంలోని కొండల అగ్రహారం నర్సి ంగ్‌విద్యార్థులతో అత్మీయ, అవగాహన కార్యక్రమం జరిగింది. సంస్థ డైరెక్టర్ కె.జీవన్‌రాయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నర్సి ంగ్ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక భాధ్యతగా మెలగడం వలన కలిగే ప్రయోజనంపై క్షుణంగా వివరించారు.ప్రతీ వ్యక్తి చిన్నతం నుంచి ఇతరుకు ఏదో రూపేణా ఇవ్వడం అనే పద్దతిని అలవచుకోవడం వలన అంతకు అంతగా రెంపుతో తిరిగివచ్చే ఫలితాలు చవిచూడవచ్చున్నారు.మరి ముఖ్యంగా చదువుతున్న సమయంలో మనసు కేంద్రీకరించి దృష్టిసారిస్తే ఉన్నతమైన ఫలితాలు సాధించడం సాధ్యమన్నారు.ఈప్రాంతంలోని విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్దమయ్యేందుకు తన వంతుగా నర్సీపట్నం లైబ్రరీకి రూ,2లక్షల ఖర్చుతో పుస్తకాలు అందజేయడ ం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంతకముందు ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ అదినేత జీవన్‌రాయ్ మాట్లాడుతూ నర్సీపట్నం మారుమూల ప్రాంతం నుంచి పట్టుదలతో చదివి దేశంలోనే అత్యున్నతమైన సివిల్ సర్వీసెస్ ఐపిఎస్ సాధించిన సత్యన్నాయణను ప్రతీ విద్యార్థి అధర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో జ్యోతిరావ్‌పూలే అలిండియా ఓబిసి అధ్యక్షులు పోతల ప్రసాద్‌నాయుడు మాట్లాడుతూ ఐపిఎస్ సత్యన్నారాయణ ఉత్తర ప్రదేశ్‌లో డైరెక ్టర్ జనరల్ స్థాయిలో పనిచేయడం మన ప్రాంతానికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో గెయిల్ ఇండియా లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎల్.సంజీవరావ్ మాట్లాడుతూ అపోలో ఆసుపత్రి చికిత్స అనంతరం డిచార్జి సమయంలో వైద్యులు లేని సమయంలో అపస్మార స్థితకి చేరుకున్న తనను సిపిటి చేసి ప్రాణబిక్ష పెట్టిన నర్సును జీతాంతం మరువలేనన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు రుత్తల యర్రాపాత్రుడు నర్సి ంగ్ విద్యార్థులు ఇమ్మానియేల్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# వృధాగా పోతున్న మంచి నీరు



జగదాంబ,జనవరి 14,ప్రభాతవార్త

జివిఎంసి పరిధిలోని డాబాగార్డెన్స్ నుండి పెన్‌స్కూల్ మీదుగా జగదాంబ వెళ్లే రోడ్డులో నర్సి ంగ్‌హోమ్ ఎదురుగా పైప్‌లైన్ లీకై మంచినీరు వృధాగా పోతున్నా పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ రోడ్డులో ట్రాఫిక్ విపరీతంగా ఉండడంతో ఇదే పగిలిన పైపు మీద నుండి వాహనాలు వెళ్ళడంతో మరింత స్పీడ్‌గా నీరు బయటికి వచ్చి ధారాపాతంగా పారుతుంది. ఇప్పటికైనా జివిఎంసి అధికారులు స్పందించి పైప్‌లైన్ నుంచి వృధాగా బయటికి వస్తున్న నీటిని ఆపుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

# తెలుగువారింట కాంతినింపే సంక్రాంతి

## రైతన్నల పాలిట ఆశాదీపం



మాడుగుల,జనవరి14.,ప్రభాతవార్త

ఈ ఏడాదిలో వచ్చే మొట్టమొదటి పండుగ తెలుగువారి కలల కాంతినిచ్చే సంక్రాంతి పండుగను సోమవారం వాడవాడలా నిర్వహించుకునేందుకు సిద్దమవుతున్నారు. తెలుగువారు జరుపుకునే అతిముఖ్యమైన పెద్దపండుగల్లో సంక్రాంతి ఒకటి. ముఖ్యంగా వ్యవసాయ దారులకు నిజంగా ఇదొక పెద్దపండుగే. ఆరు కాలల పాటు శ్రమించి, పండిన పంటను సంక్రాంతి రోజుల్లో ఇంటికి తరలించి, ఆనందోత్సవాలతో ఊగిసలాడుతుంటారు. మరొక పక్క పల్లెగ్రామాలు కళలు, కళాకారులకు పుట్టినిళ్ళుగా ఉండేది. కానీ నేడు మచ్చుకైనా అవికానరావడం లేదు. అలాగే ఈ ఏడాది రైతన్నల్లో కూడా కాంతిరేఖలు కనిపించడం లేదు.సంక్రాంతి పండుగ వచ్చిందంటే నెలరోజుల ముందునుంచే గ్రామాల్లో సందడి నెలకొనేది. ఇళ్లను ఊడ్చి వెల్లవేసి రంగురంగుల ఆకృతులతో ఇంటిని తీర్చిదిద్దుతూ, పసుపు చూర్ణంతో ద్వారాలను అద్ది, కుంకుమ బొట్లు పెట్టి, మామిడి తోరణాలతో ఇళ్లను అందంగాతీర్చిదిద్దుకుని ఇష్టదైవాలను పూజించుకుంటారు. ఈక్రమంలోనే సంక్రాంతి వేడుకల్లో గ్రామాల్లో హరిదాసు, గంగిరెడ్లు, కొమ్మదాసరి, జంగందేవరులు వంటి వారు సంక్రాంతి వేడుకల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంటారు.అలాగే సంక్రాంతి రోజున ముఖ్యమైనప్రధాన ఘట్టం పితృదేవతలను పూజించడం. ఆరోజు సంక్రాంతి శుభగడియల్లో ఆ వంశానికి చెందిన పితృదేవతలను పూజిస్తూ, వారికి పప్పు, బియ్యం, వివిధ రకాల కూరగాయలు, ఆకకూరలతో బ్రాహ్మణులకు పొత్తర్లు అందజేసి, పితృదేవతల ఆశీర్వరచనం కోరుతారు. తెలుగురాష్ట్రాల్లో సంక్రాంతి రోజుల్లో ఇది ప్రధాన ఘట్టంగా చెప్పుకోవచ్చు. ఇదే సందర్భంలో ఇంటిలో ప్రతీ ఒక్కరూ నూతన వస్త్రాలు ధరించడంతో పాటు కొత్త అల్లుడ్లతో ఇల్లని సందడి చేసుకుంటాయి. సాయంత్రం పలుచోట్ల సంక్రాంతి సంబరాలను నిర్వహించడం ద్వారా ఆ గ్రామాల్లో శోభాయమానాన్ని తెచ్చిపెడుతుంటాయి. అయితే ఈ సంక్రాంతి రోజుల్లో ప్రధాన భూమిక పోషించే వివిధ వ్యక్తుల గురించి పరిశీలించుకుంటే హరిదాసు, ఉదయం నుంచే హరిలోరంగ హరి అంటూ శ్రీహరి గాదలు కీర్తిస్తూ, ఇంటిముందుకు వచ్చి ఆ ఇంటివారి క్షేమసమాచారాలతో దీవిస్తూ, వారందించిన ఉపబియ్యాలను ఆనందంగా స్వీకరిస్తూ, శ్రీహరార్పణం మంటూ ఆశీర్వచనాలు అందిస్తుంటారు. అలాగే కొమ్మదాసరులు కూడా చెట్టుకొమ్మలను భుజాన వేసుకుని పాటలుపాడుతూ, అందరినీ ఆనందింప చేస్తుంటారు. పూర్వపురోజుల్లో అయితే ఇలాంటి కొమ్మదాసరులు గ్రామాల్లో ఆటపట్టించేవారు. అయితే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అంతా ఫ్యాషన్ మయం కావడంతో వారు కూడా కాలానుగుణంగా వ్యవహరిస్తూ పోతున్నారు. అయితే తాము నెలరోజుల పాటు కీర్తనలు పాడుతూ, తమవంశపారపర్యంగా వస్తున్న ఈ వృత్తిని కాపాడుకుంటున్నామని, వేరేసమయాల్లో చిన్నచిన్న సామాన్లును అమ్ముకుంటూ కాలంవెల్లదీస్తున్నామని పాలన్న అనే కొమ్మదాసరి ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సర్కారువారు చక్కనైన జీవితాన్నిప్రసాదించాలని, ప్రజల క్షేమం కోరే తమను తమక్షేమం కోసం చర్యలు చేపట్టాలని కోరుతున్నాడు. అలాగే బుడబుక్కలవాడు సంక్రాంతి కళాకారుల్లో బుడబుక్కల వాడు అగ్రతాంబూళం అందుకునేవాడు. వేకువఝామునే ఊరు పొలిమేరల్లో సంచరిస్తూ, గ్రామంలో కట్టుబాట్లుకు ఇబ్బంది లేకుండారైతన్నకు చేదోడువాదోడుగా, వారి పంటకు కాపాలాదారుడుగా ఉండేవాడు. అదే కోవకు చెందుతారు జంగమదేవర. శివనామస్మరణతో శివుని ఆకృతితో శంఖాణాధాల శబ్దాలతో ప్రజానికానికి శుభంపలుకుతూ, సంచరిస్తుంటారు. ఇక ముఖ్యంగా చెప్పవలసింది. గంగిరెడ్ల వారు. ఈ గంగిరెడ్ల వారు సంధ్యాసమయాల్లో ఇంటింటికి తిరుగుతూ, అమ్మగారికి దండంపెట్టు, అయ్యగారికి దండం పెట్టు అంటూ భసవన్నల చేత దండాలుపెట్టిస్తూ, ప్రజల క్షేమాన్ని కోరుతూ, సన్నాయివాయిద్యాలు వాయిస్తూ సింహాద్రప్పన్నను స్మతిస్తూ, స్వయం పాకం స్వీకరిస్తూ, ఇంటిల్లపాదిని దీవించివెలతారు. ఎవరేమి చేసినా మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించుతూ, అందరూ సుఖఃసంతోషాలతో జీవించాలన్నదే అందరి అభిమతంగా ఉంటుంది. అయితే రానురాను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన పోకడలు చోటు చేసుకుంటుండంతో పలుచోట్ల సంక్రాంతి సంబరాలు నామమాత్రంగానే సాగుతుండగా, మరికొన్నిచోట్ల సాంప్రదాయాలుకొనసాగుతున్నాయి. ఇంకా సంక్రాంతిమరుసటి రోజు వచ్చే కనుమపండుగ కూడా అన్ని వర్గాలు భక్తి శ్రద్దలతోనిర్వహించుకుంటారు. కాకీ కూడా కనుమరోజు స్నానమాచరిస్తుందన్నది నానుడి. కనుమరోజున కొన్ని వర్గాలను మత్స్యమాంసాలను స్వీకరిస్తూ, ఆనందంగా గడుపుతుంటారు.



# జగన్ రెడ్డి ప్రజల ఓట్లను దొంగలించే గజదొంగ

## మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



కశింకోట జనవరి 14,ప్రభాతవార్త

జగన్ రెడ్డి ప్రజల ఓట్లను దొంగలించే ఒక గజదొంగ అని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ శాసనసభ్యులు నియోజకర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు .జగన్ రెడ్డి భూములను, ఇసుక,గ్రావెల్ ను దోచుకొని ఇప్పుడు ఏకంగా ఓట్లపై పడ్డాడని ఆరోపించారు.ఎన్.టీ.ఆర్ ఒక యుగ పురుషుడు అని,వారి పేరు పై తీర్ధం(పండుగ)చేయడం చాల ఆనందంగా ఉందని అన్నారు.టీడీపి కార్యకర్తలు అండగా ఉంటామని,వారిపై అక్రమ కేసులు పెట్టిన పోలీసులను,వైకాపా నాయకులను వదిలిపెట్టం అనీ హెచ్చరించారు.దేశంలో ఎక్కడ లేని అవినీతి ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అనీ అన్నారు.ఈ ప్రాంతం తనకు ఎంతో ఇచ్చిందని ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు.రానున్నది టీడీపీ జనసేన సంయుక్త ప్రభుత్వం అనీ అన్నారు.ఈ రోజు కశింకోట మండలం,తీడ గ్రామంలో జరిగిన ఎన్.టీ.ఆర్ తీర్ధం కార్యక్రమంలో వారు పాల్గొని ఎన్.టీ.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం టీడీపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోగి పండుగలో వారు పాల్గొని వైకాపా ప్రభుత్వం ఇచ్చిన చీకటీ గో లను వారు భోగి మంటల్లో వేసి తగలుబట్టరు.ఈ సంధర్భంగా టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.100 రోజులలో సైకో జగన్ రెడ్డి పాలన అంతం అయ్యి,నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని అన్నారు.ఆడుదాం ఆంధ్ర అని చెప్పి120 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి మంత్రి రోజాతో మాత్రమే జగన్ రెడ్డి ఆడుతున్నారని ఆరోపించారు.ప్రజలందరు జగన్ రెడ్డిని భోగి మంటల్లో వేసి రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయుకులు దాడి రత్నాకర్,కాయల మురళి,కొట్ని బాలాజీ,ఉగ్గిన రమణమూర్తి,గోంతిన శ్రీనివాసరావు,సిద్ది రెడ్డి శ్రీనివాసరావు,మెడిశెట్టి సన్యాసి నాయుడు,దుర్గా ప్రసాద్,అక్కు నాయుడు,వేగి గోపీకృష్ణ,పెంటకోట రాము,చిరికి చైతన్య,సత్తిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ బౌద్ధసాంప్రదాయంలో చేయాలి


## బోధి సొసైటీ అధ్యక్షులు బోర వేణుగోపాల్ గౌతమ్



జగదాంబ, జనవరి 14, ప్రభాతవార్త

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ బౌద్ద సంప్రదాయంలో చేయాలని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డికి మహాభోది సొసైటీ అధ్యకులు బోర వేణుగోపాల్ గౌతం,షెడ్యూల్ కులాల సంఘం సెక్రటరీ గుడాల ఈశ్వరరావు విజుప్తిచేసారు.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఉపాలీ బుద్ద విహార ఆర్గనైజర్ సెక్రటరీ పెయ్యిల సిద్దార్థ మాట్లాడుతూస్వరాజ్ మైదాన్ అంబేడ్కర్ స్మృతివనంలోని 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణ బౌద్ద సాంప్రదాయం ప్రకారంగానే జరిపించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి బౌద్ద ఉపాసకులు అంబడ్కేర్‌అనుయాయులు ఎప్పటికి మర్చిపోలేరని, బ్యాక్ లాగ్ ఓస్టలు కూడా తక్షణం అమలుచేసి అంబేడ్కర్‌కు నిజమైన నివాళిర్పించాలి అనీ ప్రభుత్వానికి విజుప్తిచేసారు. ఈకార్యక్రమంలో రవడ అప్పారావు, శ్రీధర్,యువిరావు,నర్సి ంగ్, మూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి గ్రామ నూకాలమ్మతల్లి ఆలయం వద్ద బోగి సందర్భంగా ముగ్గుల పోటీలను మండల టిడిపి అద్యక్షులు, లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈపోటీల్లో మొదటి బహుమతిని త్రిపురాల సరస్వతి, రెండో బహుమతిని దేవర దేవి (వార్డుమెంబరు), మూడో బహుమతిని మరిచర్ల హేమహినిత గెలుపొందారు. ఈపోటీల్లో బారీస్థాయిలో మహిళలు పోటీపడ్డారు. పెద్దలు చేతులు మీదుగా బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, జెట్టి అప్పారావు, జెట్టి మధుశేఖర్, అప్పాని సత్తిబాబు, మరిచర్ల గోపి, విరోధుల శ్రీనివాస్, చెక్కా లోవరాజు, కాకర్లపూడి సీతారామరాజు (బాబు), కోరువాడ బాబూరావు, నురుకుర్తి రామకృష్ణ, పినపాతుల బుజ్జి, మహిళలు పాల్గొన్నారు.

# నవ్వులలో ముంచెత్తిన 'సరదా సరదా'గా హాస్యాధానం



జగదాంబ, జనవరి 14,ప్రభాతవార్త

ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ ఆధ్వర్యంలో నెలనెల జరిగే వినోదాల విందులోభాగంగా ఈనెల 'సరదాగా నవ్వుకుందాం రండి' అవధాన రూపకం 184వ ప్రదర్శన ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జెవెల్ నరసింహం, (అవధాని') కామేశ్వరరావు, (చమత్కారకవి (అప్రస్తుతం) ఎం.వి.సుబ్రహ్మణ్యం (సమన్వయం) నిర్వహించారు. పృచ్ఛకులుగా నందూరి రామకృష్ణ (సందేం), బి.రజనొ (దత్తపది) జబర్ధస్త్‌ప్రకాష్ (అశువు), డేవిడ్‌రాజు (పేరడి), శివజ్యోతి (వర్ణన), తులసి గణేష్‌క (విచిత్ర అంశం)సంధ్యా ప్రియదర్శిని.ఎస్ఎస్ నాయుడు తదితరులు ప్రశ్నల వర్షం కురిపించగా అవధాని హాస్యం జోడించి సమాధానాలతో ప్రేక్షకులను నవ్వులలో ముంచెత్తారు.ఆత్మీయ అతిధులుగా తిలక్ పట్నాయక్,మాల్యాద్రి, పురుషోత్తం, సన్‌మూర్తి, దాడి సత్యనారాయణ, తదితరులు విచ్చేసి కళాకారులను అవధానిని సతరించారు. ఇటీవల రెండు సార్లు ఉత్తమ హాస్యనటుడిగా నంది అవార్డుఅందుకున్న డేవిడ్‌రాజును సత్కరించారు. రంగసాయి నాటక గ్రంధాలయం వ్యవస్థాపకుడు బాదంగీర్‌సాయి కళాకారులందరిని అభినందించారు. ఒక నుండి ప్రతినెలా ఒక హాస్యనటుడికిరేలంగి ఆత్మీయ సత్కారం చేసి వార్షికోత్సవంలో 'రేలంగిలైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు ఇవ్వడం జరుగుతుందని క్లబ్ వ్యవస్థాపకుడు, నటుడు ఎంవి సుబ్రహ్మణ్యం తెలిపారు.

# జెడ్డంగిలో ఇంటింటా అయోధ్య అక్షింతల పంపిణీ

రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో బోగి పండుగ సందర్భంగా సర్పంచ్ కొంగర మురళీకృష్ణ ఆధ్వర్యంలోఆదివారంతో బాటు బోగి పండుగ సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను పెద్దలు ఇంటింటా పంపిణీ చేసారు. అత్యంత పవిత్రమైన ఈఅక్షింతలను పూజాగదిలో ఉంచుకోవాలని గురుబవాని తోట సూరిబాబు, సిద్ధాంతి కాళ్ళకూరి రాంబాబు ప్రతీ ఒక్కరికీ తెలిపారు. ప్రతీ ఇంటా అయోధ్య రాముని ఆశీస్సులతో ఆనందంగా ఉండాలని పండుగ రోజున ఈఅక్షింతలను పంపిణీ చేస్తున్నామని ఆర్యవైశ్యులు పూర కామేశ్వరరావు (అమ్ములు), పూర వీర్రాజు(తాతాజీ) లు అన్నారు. శ్రీరామ నామస్మరణతో అక్షింతలు పంపిణీ కార్యక్రమం సాగింది. ఈకార్యక్రమంలో సింగిరెడ్డి రవి, దొంగర శ్రీనివాస్, యానాపు గంగాధర్, అడపా వెంకటరమణ,గుడివాడ రాజేష్, కూంద్రపు నాగేశ్వరరావు, ఆవురిపల్లి పెదకాపు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# మూడు గిరిజన గ్రామాల్లో ముగ్గుల పోటీలు

రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయితీలో గల మూడు గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు జరిగాయిన సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. గడుఒకుర్తి, బూసిలిపాలెం, చీడిపాలెం గ్రామాల్లో జరిగిన ముగ్గులు పోటీలకు గిరిజన మహిళలు పోటీపడ్డారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, వై.సామిరెడ్డి, కాకూరి బుచ్చిరెడ్డి, కాకర చిన్నారావు, యర్రంశెట్టి వీరబాబు. మహిళలు పాల్గొన్నారు.

# నాలుగో విడత డ్వాక్రా రుణమాఫీ రూ.2కోట్ల 70 లక్షలకు ఏర్పాటు

## ఏపియం ఆదినారాయణ

రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో నాలుగో విడత రుణమాఫీలో భాగంగా 759 గ్రూపులకు చెందిన 7,149 మందికి రూ.2కోట్ల 70లక్షలు మాఫీకి ఏర్పాట్లు జరుగతున్నట్లు రాజవొమ్మంగి మండల వెలుగు ఏపియం ఆదినారాయణ తెలిపారు. ఎన్నికల ముందు రూ.11 కోట్లు అప్పు ఉండగా నాలుగో విడతతో పూర్తి కావడం జరుగుతుంది. జనవరి 23 తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి చేతులు మీదుగా కార్యక్రమం జరుగుతుందని ఏపియం వెల్లడించారు. ఈకార్యక్రమంలో సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, నానిబాబు, సింహాచలం, సూర్యనారాయణ, సిబ్బంది రాజవేఖర్, విజయరాజ్ పాల్గొన్నారు.

# పండుగపూట అంగన్వాడీలు జోలిపట్టడం బాధాకరం

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు



రాజవొమ్మంగి, జనవరి 14, ప్రభాతవార్త

పండుగ పూట కుటుంబం మంతా ఆనందంగా గడపాల్సిన రోజున అంగన్వాడీలు జోలిపట్టుకుని బిక్షాటన చేయడం చాలా బాధాకకరమని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ సర్పంచ్, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. ఆదివారం లోదొడ్డి పంచాయతీలో లోదొడ్డి, పూదేడు, పాకవెల్తి గ్రామాలకు చెందిన అంగన్వాడీవర్కర్లు జోలిపట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణ వారి సమస్యలను పరిష్కరించాలని రామారావు డిమాండ్ చేసారు.

# భోగి మంటల్లో జగన్ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులు దహనం

## టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, జనవరి 14, ప్రభాతవార్త

భోగిమంటల్లో వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు చేస్తూ జీవోలను విడుదల చేసిన వాటిని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం ముందు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు ఆధ్వర్యంలో భోగి మంట వేసి దాన్లో చీకటి జీవోల కాపీలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భోగి మంట చుట్టూ నిల్చోని ఒక ప్రక్క నాగజగదీష్, మరో పక్క పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఎ నారాయణరావు జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి పక్ష పార్టీలను అణిచివేయడానికి బ్రిటిష్ కాలం నాటి జోవో 1 తీసుకొచ్చి తెలుగుదేశం పార్టీ జనసేన రోడ్లుపైకి రాకుండా సభలు సమావేశాలు నిర్వహించకుండా జీవోలను అడ్డం పెట్టుకొని పోలీసుల సహకారంతో నిలువరించాలని చూసినా హైకోర్టు మొట్టికాయలుతో జీవోను రద్దు చేయడం జరిగిందని అలాగే పత్రిక మీడియా స్వేచ్ఛని హరించే విధంగా జరిగిందని జీవో నెంబర్ 24 ,38 ని తీసుకువచ్చారని పేజీ చదవుకున్న బీసీ ఎస్సీ ఎస్టి విద్యార్థులు ఫీజు రీయంబర్స్మెంట్ కోసం జీవో నెంబర్ 27 తీసుకువచ్చి వారి చదువులకు ఆటంకం కల్పించారని అలాగే అమరావతి రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం చేస్తూ సీఆర్‌డి ఏ చట్టానికి తూట్లు పొడుస్తూ రకరకాల జీవోలు తీసుకొచ్చి వారికి అన్యాయం చేశారని అంగన్వాడి ఉద్యోగులపై జీర్తాల కోసం పోరాటం చేస్తున్న వారిపై ఎస్మా చట్టాన్ని తీసుకొచ్చి వారిని బెదురిస్తున్నారని ఇటు వంటివి ఎన్నో రకాల జీవోలను ప్రజలకు వ్యతిరేకంగా వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చినందుకు నిరసనగా భోగిమండల్లో పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో జీవో కాపీలలను మంటల్లో వేసి నిరసన తెలియజేశారని అన్నారు. పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ జగన్‌రెడ్డి నియంతృత్వ అరాచకపాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ప్రతి పక్ష పార్టీలపై అరకమ కేసులు గృహనిర్భంధనలు దాడులు విధ్వంసం వంటి చర్యలకు పాల్పడ్డారని పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాలను రోడ్లపై తిరగనీయకుండా చేయాలని చూశారని చంద్రబాబునాయుడుకు వస్తున్న ప్రజాదరణ చూసి అక్కస్సుతో అక్రమ కేసులు పెట్టి53రోజులు జైల్లో పెట్టారని అప్పులు ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని నిండా ముంచారని కరెంటు చార్జీలు పదిసార్లు పెంచి వినియోగదారులను దోచుకుంటున్నారని నారాయణరావు మండిపడ్డారు. ఈకార్యక్రమంలో బొలి శెట్టి శ్రీనివాసరావు, కొట్టిన రామకృష్ణ కుప్పిలి జగన్మోహన్, బోడి వెంకటరావు మల్ల గణేష్ సాలాపు నాయుడు గుర్రాల వాసు కర్రి మల్వేశ్వరరావు, కాంద్రేగులు శివ, బోద్దేడ మురళి, షేక్ ఖాదర్, భిశెట్టి హేమ కాయల ప్రసన్న బుద్ధ ఈశ్వరరావు, పెంటకోట వరప్రసాద్ కోణతాల బాల కాంద్రేగుల రవీంద్ర విల్లూరి రమణబాబు కాంద్రేగుల సత్యనారాయణ వేగి వెంకటరావు, తిప్పాన అప్పారావు, కోరిబిల్లి మహాలక్ష్మీనాయుడు, త్రినాథ్, శ్రీకాకుళం గణపతి, సిమ్మిటి రామకృష్ణ, చదరం శివ వీపు రాజు దాడి జగన్నాధరావు, మల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జగదాంబ, జనవరి 14, ప్రభాతవార్త

జివిఎంసి పరిధిలో గల35వ వార్డులో అనారోగ్యంతో మృతిచెందిన రామమూర్తి కుటుంబానికి దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు32వ వార్డు కార్పొరేటర్ డా.కందులనాగరాజు ఆర్థిక సహాయం అందచేసారు. వారికి ఎటువంటి సమస్య వచ్చినా తాను ముందుడి ఆదుకుంటానని తెలిపారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఆయన పలు వార్డులలో పర్యటిస్తు వారి సమస్యలను అడిగి తెల్సుకుంటున్నారు.జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో నియోజకవర్గరలో పార్టీ నాయకత్వ సమన్వయంతో ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 35వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు లంక త్రినాథ్, జనసేన నాయకులు రఘు, నగేష్ అశోక్,జనసేన యువనాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం

నక్కపల్లి, జనవరి 14, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక క్షేత్రంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం ఉపమాకలో భక్తుల సమక్షంలో నేత్రపర్వంగా గోదాదేవి, శ్రీరంగనాథుడి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఆలయా నికి ఆనుకుని వున్న స్వామివారి పుష్పతోటలో గోదాదేవి, రంగనాధస్వామి వారి కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకుడు గొట్టుముక్కల ప్రసాద్, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, సాయి గోపాలాచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు ఆలయ ఆచారాల మేరకు జరిపించారు. ప్రతీ ఏటా భోగిపండుగ రోజున అమ్మవారి కల్యాణోత్సవం నిర్వహించడం పూర్వం నుంచి ఈ క్షేత్రంలో ఆనవాయితీ గా వస్తోంది. ధనుర్మాసంలో గోదాదేవి అమ్మవారు రోజుకో పాశురంతో రంగనాధుడిని కీర్తించిన అనం తరం భోగిపండుగ రోజున స్వామివారిని వివాహమాడినట్టు చెబుతారు. ధనుర్మాస వ్రత సమాప్తిలో భాగంగా స్వామివారి పుష్పతోటలో గోదారంగనాధుల కల్యాణాన్ని పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం వైభవంగా నిర్వహించారు. ముందు విష్వక్సేజన పూజ, పుణ్యాహావాచనం, పరిషత్తు రక్షాబంధనం, భూత బలి, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, ప్రవరలు, లగ్నాష్టకాలు, కన్యాదానం, చూర్ణిక వంటి ఘట్టాలు భక్తుల సమక్షంలో నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి కల్యాణానికి తిరుమల, తిరుపతి దేవస్థానం తరపున టీటీడీ అధికారులు జీలకర్ర, బెల్లం, పట్టుపీతాంబరాలను అర్చకులకు సమర్పించారు. కళ్యా ణోత్సవాన్ని తిలకించేందుకు పలువురు భక్తులు హాజరయ్యారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కళ్యాణోత్సవం అనంతరం మాఢవీధుల్లో స్వామివారి ఊరేగింపు కన్నుల పండువగా జరిగింది. పుణ్యకోటి వాహనంపై స్వామివారు, ఇత్తడి శేష వాహనంపై గోదాదేవి అమ్మవారిని అలంకరించి మాఢవీధుల్లో మంగళవాద్యాల నడుమ ఊరేగించారు. భక్తులు తమ ఇంట ముంగిటకు వచ్చిన స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## పల్లె పిలుస్తోంది రా -కదలి రా పేరుతో టీడీపీ నిరసన
### భోగిమంటల్లో జీవోలు దగ్ధం

నక్కపల్లి, జనవరి 14, ప్రభాతవార్త

భోగి పండుగ సందర్భంగా టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నక్కపల్లి క్రిష్ టౌన్ షిప్‌లో టీడీపీ శ్రేణులు భోగి మంటల్లో ఏపీ సమస్యల ఫోటోలు వాటితో పాటు కొన్ని జీవోలను జగన్ ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ మంటల్లో వేసి టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తగులు పెట్టి దగ్ధం చేశారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ జిల్లా మండల పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, వైబోయిన వెంకటరమణ అల్లాడ తాతారావు సన్యాసిరావు, మీసాల ఉమామహేశ్వరరావు, అద్దూరి లోవరాజుతోపాటు పలువురు టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యా.. మీ రుణం తీర్చుకోలేం...
### నరసింహమూర్తి కుటుంబీకులు...



నక్కపల్లి, జనవరి 14, ప్రభాతవార్త

అయ్యా మీరు ఎన్నటికీ తీర్చుకోలేమని వైకాపా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు ముందు అంటూ కన్నీరు పర్యంతం అయ్యారు. నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై విశాఖపట్నం ఎంబి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.! రోడ్డు ప్రమాదం గురైనప్పటి నుంచి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు నరసింహమూర్తిని ప్రతిరోజూ కొని మెరుగైన వైద్యం అందించి ఇంటికి తీసుకొచ్చి ఆ కుటుంబ సభ్యులకి ముందు ఉంచాలని పడిన తపన పట్ల ఆ కుటుంబ సభ్యులు గుర్తు చేసుకుని కన్నీరు పెడుతున్నారు. మీరే అండగా లేకపోతే మేము అవుతాం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఆసుపత్రికి వెళ్లి బాధ్యతగా శాసనసభ్యులు నరసింహమూర్తి విషయంలో తీసుకున్న శ్రద్ధ ఏ కాకుండా వైకాపా రీజినల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ వీరందరి సమన్వయపరుస్తూ ఎమ్మెల్యే బాబూరావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 15 లక్షలు తీసుకురావడం పట్ల అటు పార్టీ శ్రేణులు ఇటు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బాబూరావును అభినందిస్తున్నారు. ఇటువంటి ఎమ్మెల్యే దొరకడం అదృష్టమం టు సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల్లో మన ముందుకి నరసింహమూర్తి వస్తారంటూ కుటుంబ సభ్యులకు 15 లక్షలు చెక్కును ఆదివారం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యులకి అందజేశారు. పార్టీ నాయకులు గొల్ల బాబూరావు, యలమంచిలి తాతబాబు, రమేష్ ఉన్నారు.

## ముగ్గులు పోటీలకు విశేష స్పందన





నక్కపల్లి, జనవరి 14, ప్రభాతవార్త

మండలంలోని గునుపూడి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు స్పందన లభించింది విజేతలకు టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా బహుమతి అందజేశారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు అల్లూరి సురేష్ రాజు ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించి ఈ పోటీల్లో కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఎంపీటీసీ చేపల రాజారావు, మాజీ సర్పంచ్ కె.లక్ష్మణరావు, గంటా నూకరాజు, పిట్టా కృపానందం, బాబ్జి, రమేష్ పాల్గొన్నారు.

## భోగి సంబరాల్లో ఎమ్మెల్యే గొల్ల బాబురావు...



నక్కపల్లి, జనవరి 14, ప్రభాతవార్త

భక్తిశ్రద్ధలతో భోగి పండుగ సందర్భంగా పాయకరావు పేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు ఎస్.రాయవరం మండలం అడ్డ రోడ్డు క్యాంపు కార్యాలయం సమీపంలో భోగి సంబరాల్లో పాల్గొన్నారు. పాయక రావు నియోజకవర్గం ఈ సంవత్సరం మేలు కలగా లంటూ పూజలు చేశారు. పరువు టిడిపి నాయకులు ఉన్నారు పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ...



నక్కపల్లి/ఎస్.రాయవరం, జనవరి 14, ప్రభాతవార్త

సంక్రాంతి సందర్భంగా వైకాపా నాయకులు శ్రీవతి రాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వ హించారు. ఎస్.రాయవరం మండలం లింగరాజుపాలెం శ్రీవతిరాజు వ్యవసాయ క్షేత్రం వద్ద జరిగిన కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, గొల్ల బాబూరావు పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయ కర్త, రాజా శాసనసభ్యులు కంబల జోగులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మామిడి చంటి సర్పంచ్ శ్రీను తదితరులు ఉన్నారు.

## గంటాను కలిసిన టిడిపి, జనసేన నాయకులు...

పాయకరావుపేట/నక్కపల్లి, జనవరి 14, ప్రభాతవార్త



మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావును పాయకరావు పేట నియోజకవర్గానికి చెందిన టిడిపి జనసేన నాయకులు ఆదివారం కలిశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా విశాఖపట్నం నుంచి భీమ వరం వెళ్తున్న గంటా శ్రీనివాసరావును నక్కపల్లి, పాయకరావుపేట ప్రాంతంలో కొంతసేపు ఆగడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఆయనను కలిసిన వారిలో జనసేన నాయకులు గెడ్డం బుజ్జి మాజీ ఎమ్మెల్సీ అంగూరి శివకుమారి, టిడిపి జిల్లా నాయకులు గొర్ల రాజబాబు, మజ్జూరి నారాయణ రావు, మీగడ సత్యనారాయణమూర్తి కర్రి వెంకట సత్యనారాయణ, అల్లాడ రాము, గిడు తూరి బాబ్జి, అద్దూరి చిన్న తదితరులు ఉన్నారు.





నక్కపల్లి మండలం చిన్న దొడ్డిగొల్లు గ్రామంలో శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వంగలపూడి అనిత మండల టిడిపి శ్రేణులు ఉన్నదృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ముగ్గుల పోటీలకు విశేష స్పందన...
### వచ్చిన మహిళలను అభినందించిన అనిత....

నక్కపల్లి, జనవరి 14, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గ స్థాయిలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యు రాలు, పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఆదివారం నక్కపల్లి సమీపంలో ఉన్న క్రిష్ టౌన్‌షిప్‌లో తన ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు పాయకరావుపేట నియోజకవర్గ స్థాయి నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఎవరు సామర్థ్యాన్ని బట్టి వారు ముగ్గులు వేశారు. ప్రతి ముగ్గురు క్షుణ్ణంగా పరిశీలించిన అనితమ్మ అందరిని అభినందించారు. క్యాంప్ కార్యాలయం సంక్రాంతి సందడి కనిపించింది. ఆడుతూ పాడుతూ నృత్యాలు చేస్తూ చిన్నారులు అలజడి చేశారు. పాయకరావుపేట నియోజకవర్గంలో మొట్ట మొదటిసారిగా ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం అనితమ్మ చేతుల మీదుగా ముగ్గులు పోటీలో శ్రీవాణి విద్యాసంస్థలో ఇంటర్ చదువుచున్న కరందాసు వరలక్ష్మి రూ.10 వేలు మొదటి బహుమతితో పాటు వివిధ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర



మంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌తో పాటు జిల్లా మండల నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి కొండబాబు వైబోయిన వెంకటరమణ, నాణేపల్లి రాఘవులు, గుర్రం రామకృష్ణ, అల్లాడ తాతారావు, వెలగా శ్రీను, పిక్కి గంగరాజు, మీసాల ఉమా మహేశ్వరరావు, అడ్డూరి లోవరాజు, అల్లాడ సన్యాసిరావు, కొప్పిశెట్టి వీరబాబు, నడిగట్ల వెంకటరమణ తోపాటు నియోజవర్గం చెందిన టిడిపి నాయకులు ఉన్నారు.

## అరకులోయలో ఘనంగా భోగి పండుగ



అరకులోయ, జనవరి 14, ప్రభాతవార్త

అరకులోయ మండలంలో భోగ భాగ్యాల బోగి పండగ అత్యంత ఘనంగా జరిగింది. సంక్రాంతి వేడుకల్లో భాగం గా ముందుగా జరిగే భోగి పండుగను మండల వాసులు ఘనంగా జరుపుకున్నారు. వేకు జామున నిద్రలేచి భోగి మంటలు వేసి సంక్రాంతి వేడుకలను ఘనంగా ప్రారంభించుకున్నారు. ముందుగా ఒకరికి ఒకరు భోగి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. భోగి సందర్భంగా పాత సామాన్లను మంటల్లో వేసి, నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని వేడుకున్నారు. భోగి పండగ సందర్భంగా ప్రతి ఒక్కరు నూతన వస్త్రాలు ధరించి కుటుంబాలు, స్నేహితులతో ఆనందంగా గడిపారు. అరకులోయ పురవీధుల్లో భోగి మంటలు దర్శనమివ్వగా, మంటల వద్ద చలికాసేందుకు స్థానికులతో పాటు పర్యాటకులు కూడా ఎగబడ్డారు.

## భోగి మంటల్లో వైసిపి హామీల ప్రతులు
### సివేరి దొన్ను దొర ఆధ్వర్యంలో సంబరాలు

అరకులోయ, జనవరి 14, ప్రభాతవార్త



టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి సివేరి దొన్ను దొర ఆధ్వర్యంలో ఆదివారం భోగి సంబరాలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా స్థానిక గణేష్ నగర్ వద్ద జరిగిన భోగి వేడుకల్లో దొన్ను దొర ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు వైసిపి హామీలకు చెందిన ప్రతులను మంటల్లో వేసి తగలబెట్టారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ భోగ భోగ్యాల భోగి పండగ ను, సంక్రాంతి, కనుమ వేడుకలను రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన మానిఫెస్టోలో ఉన్న హామీలను నెరవేర్చలేదని, అందుకే ఆ హామీలకు చెందిన ప్రతులను భోగి మంటల్లో వేసి కాల్చి వేయడం జరిగింది అన్నారు. రాష్ట్ర ప్రజలు టిడిపి పాలనను కోరుకుంటున్నారని, ప్రజల ఆశీస్సులతో నారా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్య మంత్రిగా రావడం తధ్యమని ఆయన చెప్పారు. అరకులోయ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురు తుందని, ఇక్కడ టిడిపి విజయాన్ని కైవసం చేసుకుని చంద్రబాబు నాయుడుకి గిఫ్టుగా ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప సర్పంచ్ విజయనిర్మల, మాజీ పద్మాపురం సర్పంచ్ లోకోయి మహదేవ్, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, రాజ్ కుమార్, చందు పాడి, నీరజ, వార్డు సభ్యులు త్రినాథ్, ఆర్తి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## జన్‌మన్ ప్రోగ్రాం ప్రారంభానికి సర్వం సిద్ధం



అరకులోయ, జనవరి 14, ప్రభాతవార్త

భారత ప్రధానమంత్రి నేడు ప్రారంభించనున్న జన్‌మన్ కార్యక్రమం ప్రారంభానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సభా ప్రాంగణాన్ని సుందరంగా తీర్చి దిద్దారు. గత మూడు రోజుల నుండి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. స్టాల్స్ ఏర్పాట్లు, డిజిటల్ స్క్రీన్, సీటింగ్ అరేంజ్మెంట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారులు వివిస్ ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు కే.వేణుగోపాల్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలతో కలిసి పండుగ చేసుకున్న లెక్కల ఫ్యామిలీ
### గత పది ఏళ్ల నుండి బట్టలు పంపిణీ

గొలుగొండ, జనవరి 14, ప్రభాతవార్త



తమ కుటుంబ సభ్యులతో కలిసి పంచాయితీలో ఉన్న పేదలందరు పండగ చేసుకోవాలని సేవా దృక్పథంతో గత 10 ఏళ్లగా వారికి కొత్త బట్టలు పంపిణీ లెక్కల సత్యనారా యణ ఫ్యామిలీ చేశారు. పాత మల్లంపేట పంచాయితీ మాజీ సర్పంచ్ లెక్కల కాశీరత్నం భర్త లెక్కల సత్యనారా యణ ఇద్దరు సర్పంచులుగా పనిచేశారు. 15 ఏళ్ల పాటు పంచాయితీలో ఆదరించిన ప్రజలను మరవకుండా లెక్కల కుటుంబీకులు అందరూ కలిసిలో ఉన్న పేదలందరిని క్రోడీకరించి పండుగ పూట బట్టలు పెట్టి తమలాగే ఆనందంగా గడపాలని ఉద్దేశంతోనే ఈ సేవా కార్యక్రమం చేసుకొస్తున్నారు. ప్రతి ఇంటిలో సంతోషం చూడాలని ఆకాంక్షతో భోగి పండుగ రోజు పేదవారందరికీ పంపిణీ చేస్తూ వస్తున్నారు. భోగి పండుగ రోజు ఆదివారం పంచాయితీలో ఉన్న 14 గ్రామాల నుండి పేదలను తీసుకొచ్చి తమ ఇంటి వద్ద అల్పాహారం అందించి అనంతరం కుటుంబ సభ్యుల చేతుల మీదుగా బట్టలను పంపిణీ చేశారు. సుమారు 200 మందికి. బట్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లెక్కల కుటుంబ సభ్యులు లెక్కల సతీష్, బాలాజీ, విజయ్, అనిల్, శ్రీను, శరత్ నానాజీ శాందినీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నాగులపల్లిలో ధ్యాన భోగి కార్యక్రమం



మునగపాక, జనవరి 14, ప్రభాతవార్త

నాగులపల్లి చంద్రశేఖర్ మహాస్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ధ్యాన భోగి సంబరాలు అంగరంగ వైభవం గా జరిగాయి. ధ్యాన గురువు సుజాత మేడం ఆధ్వర్యం లో చిన్నపిల్లలచే భరతనాట్యం, మహిళలచే పాశురాలకు నృత్య ప్రదర్శన, వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ విష్ణుమూర్తిచే అన్నమయ్య సంకీర్తనల ఆలాపన, హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్, జేఎంజె స్కూలు విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ సేసెట్టి గిరీష్ కుమార్, సంఘ సేవా నాయకుడు కాండ్రేగుల చందు చందు, ఎంఈఓ సూర్యరావు, పిల్ల శ్రీరామ్ తదితరులను అభినందించారు.

## నాగులపల్లిలో ముగ్గుల పోటీలు

మునగపాక, జనవరి 14, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పీ.ఏ.సీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సుందరపువిజయ్ కుమార్ ఆధ్వర్యంలో నాగులపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళాచే ముగ్గుల పోటీలు నిర్వహించారు. జనసేన వీర మహిళ ముగ్గు ప్రత్యేకంగా నిలిచింది. అనంతరం ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టెక్కలిపరశురాం, ప్రధాన కార్యదర్శి కె.చంద్రమోహన్, వీర మహిళ సరోజినీ, కోశాధికారి యల్లపు సంతోష్, డొక్కా మురళి, కోయిలాడ చైతన్య జన సైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## భోగి భాగ్యాల నడుమ అభివృద్ధి పనుల ప్రారంభం



మాడుగుల, జనవరి14, ప్రభాతవార్త

భోగి పండగ రోజున గొట్లాం, సూదివలస గ్రామాలలో ఘనంగా అభివృధి భవనాలను డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు ప్రారం భించారు. కోలాట నృత్యాలు, డీజే గానాలు దారంతా పూల నడుమ మంత్రికి గ్రామాలలో ఘన స్వాగతం పలికారు. మండలంలోని గొట్లాం గ్రామంలో రూ.20 లక్షల ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డు, కాలువలను సూదివలస గ్రామంలో రూ.43.60 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.23.94 లక్షల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని గ్రామంలో జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.61 లక్షల నిధులతో ఇంటింటికి కుళాయి నిర్మాణం పూర్తవున పనులను వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు.

### కోలాటం గ్రూప్ సభ్యులకు చీరల వితరణ

గ్రామ వైసీపీ పార్టీ అధ్యక్షులు కిలపార్తి నాయుడు సహకారంతో రాధ కృష్ణ కోలాటం, సీత రామ కోలాటం రెండు గ్రూప్ సభ్యులకు డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు చేతుల మీదుగా మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భోగి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



మాడుగుల, జనవరి 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ స్వగ్రామం కెజె పురంలో కుటుంబంతో భోగి మంటలు వేసి భోగి జరుపుకున్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ అందరికీ ఈ భోగి భోగ భాగ్యాలతో మీ కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ చోడవరం నియోజవర్గం ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు అని తెలిపారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి నిలుస్తుందని ధర్మశ్రీ అన్నారు. సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలని ఆకాంక్షించారు. సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి నిలుస్తుందన్నారు. తెలుగు లోగిళ్లు శుభాలకు, సుఖ సంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం కృషిచేస్తోందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అంది స్తోందన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ప్రజలు యావన్మందికి అధికార, అనధికారులకు ధర్మశ్రీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## భోగిమంటల్లో ఎస్మా జీవో కాపీను దగ్ధం చేసిన అంగన్వాడీలు
### జగన్ ప్రభుత్వ మొండి వైఖరి వల్ల గత 34 రోజులుగా సమ్మె -సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స

పాడేరు,జనవరి14,ప్రభాతవార్త



జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ మొండి వైఖరి వల్ల అంగన్వాడీ కార్యకర్తల సమ్మె చేస్తున్నారని, సమస్య లను పరిష్కరించడంలోని చిత్త శుద్ధి నిర్బంధంతో సమ్మె విచ్ఛిన్నం చేయడానికి ఎస్మాను ప్రయోగించా రని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స విమర్శించారు. పాడేరు జిల్లా కేంద్రంలో గత 33 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడీలు శిబిరం వద్ద ప్రభుత్వ వైఖరి కి నిరసనగా ఎస్మా విధిస్తూ జారీచేసిన జీవో నెం.2 కాపీని భోగి మంటలలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం జిల్లా కార్యదర్శి పి.అప్పల నర్స మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు వివిధ రూపాల్లో వినూత్నంగా నిరసన కార్యక్రమాలు శాంతియుతంగా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు సమస్యలను పరిష్కరించడంలోని చిత్త శుద్ధిలేని జగన్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం జారీ చేసిన షోకాజు నోటీష్, ఎస్మా చట్టాలు రద్దు చేయాలని, తమకున నిరసనను మంటల రూపంలో తెలిపారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలసారి వేతనం రూ.26 వేల పెంచాలని గత కొన్ని రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో అంగనవాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ నిరసన తెలియజేస్తున్న విషయం తెలిసిందే. ఐదోదాప చర్చల్లో కూడా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోక ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తున్నారు. పండుగ సమయాల్లో అంగన్వాడీలో రోడ్డుపై పోరాటం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మహిళల పట్ల సీఎం జగన్కు ఉన్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. అంగన్వాడీలకు ప్రతిపక్షాలు ప్రోత్సహిస్తున్నాయని అనడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చించి సమస్యల పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యమానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో లబ్ధిదారులు, ప్రజాసంఘాలు, ఇతర రాజకీయ పార్టీలతో సహకారం తీసుకొని అంగన్వాడి పోరాటానికి ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.సుందర్రావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి కార్మికుల చిన్నారి అంబిక, దేవి, జానకి, బాగ్యా, సావిత్రీ, కొండమ్మ, భువనేశ్వరి, భవాని, చిన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

## దాద్రా నగర్ హవేలీలో 31వ ఆదివాసీ మహాసభలకు అల్లూరి జిల్లా జెపిసీ నాయకులు

పాడేరు,జనవరి14,ప్రభాతవార్త



ఈ నెల 13 నుండి 14 తేదీలలో దాద్రా నగర్ హవేలీ అను కేంద్ర పాలిత ప్రాంతంలో జరుగుతున్న 31వ ఆదివాసి సాంస్కృతిగా ఏక్త మహా సమ్మేళనం అను భారీ బహిరంగ సభను అక్కడ ఆదివాసీ ప్రజలు ఏర్పాటు చేశారు ఈ సభకు ఆంధ్రప్రదేశ్ నుండి అల్లూరి జిల్లా ముఖ్య అతిథులుగా రామా రావు దొర (జేఏసీ జిల్లా కన్వీనర్), గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు. వివిధ దేశాలు, రాష్ట్రాల ఆదివాసిలు పాల్గొన్నారు. వారి సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అలాగే ఆ సభలో ఆదివాసులకు ఉన్నటువంటి హక్కులు చట్టాలు గురించి క్లుప్తంగా వివరించారు. ఆదివారం దాద్రా నగర్ హవేలీలో గల అతోళ నుండీ శిల్వస్సా అనే కూడలి వరకు భారీ బహిరంగ ర్యాలీలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొరతో పాటు గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిదే, మాధవరావు కిరాసాని, కిషోర్. మణుగూరు, బాబి, భద్రాచలం నుంచి శివరాజ్ కుమార్, నాగరాజు, రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపితో జనసేన యుద్ధం
### జనసేనపార్టీ పాడేరు ఇన్‌చార్జ్ జనసేన ఇన్‌చార్జి డా.వంపూరు గంగులయ్య



పాడేరు,జనవరి 14,ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం వంజరి పంచాయితీ గొందిమెలక గ్రామంలో జనసేనపార్టీ నాయ కులు పాడేరు జనసేనపార్టీ ఇన్‌చార్జ్ డా.వం పూరు గంగులయ్య, చింతపల్లి, జి.మాడుగుల మండల నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డా.గంగులయ్య మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు గిరిజన జాతికి గిరిజన ద్రోహులకు మధ్య జరిగే యుద్ధం వంటిదన్నారు. అనేక పర్యాయలుగా దగాపడుతున్న గిరిజనులు ఈ సారైన జాతి మనుగడకోసం నిజమైన పోరాట దృక్పథంతో ఉన్న నాయకులను ఎన్నుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల తెలివి ఎటువంటిదంటే వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు గిరిజనజాతికి ముప్పు తెచ్చే చీకటి తీర్మానాలు గిరిజన హక్కులు, చట్టాలు నిర్వీర్యం అవుతుంటే చూస్తూ వుంటారనీ ఎన్నికలు వస్తుంటే మేము అధికారంలోకి వస్తే అధిచేస్తాం ఇదిచేస్తామంటూ ఉత్త ప్రగల్భాలు దంకబజాయించి చెప్తారు. అసలు ప్రస్తుతమున్న వైసిపి ప్రజాప్రతినిధులకు ఇంకోసారి ఓట్లు అడిగే నైతిక హక్కు ఎక్కడుం దని ఘాటు విమర్శలు గంగులయ్య విమర్శించారు. గిరిజన అస్తిత్వం రాజకీయంగా వాడుకోబడే అంశమైపోవడం ఏమిటో వీరి రాజనీతిజ్ఞత గిరిజనప్రజలు ఇప్పటికే అర్థం చేసుకున్నారన్నారు. సంయుక్త కార్యదర్శి కిల్లో రాజన్ మాట్లాడుతూ గిరిజన ద్రోహులు వైసీపీ నేతలు ప్రతి గ్రామానికి ప్రచారనికొస్తే యువకులు నిలువునా వారి ద్రోహపు విధానాలపై కడిగేయ్యాలన్నారు అలాగే ఇంకెన్నాళ్ళు ఇలా గిరిజన జాతి ప్రజలను మీ రాజకీయధికారం కోసం నీతిమాలిన పనులు చేస్తారని ప్రశ్నించాలన్నారు. జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేనపార్టీ కచ్చితంగా పాడేరు అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకుంటుందని ఓటమి అంగీకరించడానికి గిరిజన ద్రోహులు సిద్ధం కావాలన్నారు వైసీపీ కన్నీబాలిజం రాజకీయాలకు త్వరలోనే గిరిజన ప్రజలు ముగింపు పలుకుతారన్నారు అనంతరం గొందిమెలక గ్రామ యువత, గ్రామస్తులు స్థానిక నాయకులు పరశురామ్, సుబ్బారావు జనసేనపార్టీ ఇన్‌చార్జ్ ఆధ్వర్యంలో జనసేనపార్టీలో చేరారు వారికి సాదరంగా పార్టీ కండువాలు కప్పి జనసేనపార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కిల్లో రాజన్, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, భానుప్రసాద్, చింతపల్లి మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు, ఉపాధ్యక్షులు రాజారావు, రమేష్, బుజ్జిబాబు, స్థానిక గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

## మన్యంలో ఘనంగా భోగి సంబరాలు

పాడేరు,జనవరి14,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో భోగి పండుగ సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించను న్నారు. భోగి సందర్భంగా జిల్లా కేంద్రం పాడేరు పట్టణం మెయిన్ రోడ్డులో పెద్ద భోగీ మంటను యువకులు ఏర్పాటు చేశారు. అలాగే లోచలిపుట్టు, గుడివాడ, కాంప్లెక్స్ రోడ్డులో భోగి మంటలను వేసి ఘనంగా జరుపుకున్నారు. మన్యంలో చలి తీవ్రత ఉన్నా యువకులంతా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద పెద్ద మానులను తీసుకు వచ్చి భోగి మంటలు వేసుకుంటూ భోగీ సంబరాలను జరుపుకున్నారు. మన్యంలో ఉన్న అన్ని మండలాల్లో భోగీని సరదాగా జరుపుకున్నారు. భోగి మంటలు వద్ద యువకులు, చిన్న పిల్లలు మహిళలు సైతం వచ్చి భోగీ మంటలను కాస్తు సరదాగా గడిపారు.

## నగరం ఊరెల్లింది....

7వ పేజీ తరువాయి..

వెళ్ళేందుకు ప్రయత్నిస్తూన్నారు ఏపీఎస్ఆర్టీసీ సంక్రాంతి స్పెషల్ అంటూ లోకల్ సర్వీస్ (సిటీ బస్సు) లు కూడా విజయనగరం, శ్రీకాకుళం, సాలూరు, పలాస, టెక్కలి, పాలకొండ ,పార్వతీపురం వైపు తుని కాకినాడ, రాజమండ్రివరకు కూడా నడుపుతున్నారు. విజయవాడ ,హైదరాబాద్ కు ఉన్నా బస్సులతో పాటు మరికొన్ని ఎక్స్‌ప్రెస్‌లను కూడా నడుపుతున్నారు. అయితే వీటితోపాటుగా రైల్వే శాఖ కూడా ప్రతేక వాహనాలు నడిపేందుకు నిర్ణయం తీసుకుంది. దీంతో వారు కూడా కొన్ని ప్రత్యేక రైళ్ళు బెంగుళూరు నుండి విశాఖ, చెన్నై నుండి విశాఖకూ చెన్నైనుండి హౌరాకు కూడా నడుపుతన్నారు. అయితే ప్రయాణికిలతో అటు ఆర్టీసీ కాంప్లెక్స్, ఇటు రైల్వే స్టేషన్ రద్దీగా మారింది. బస్సులు 24 గంటలు నడుపుతున్నాప్పటికీ ప్రతీ బస్సులోనూ ప్రయాణికులు కిక్కిరిసి ప్రయాణిస్తూన్నారు. రైలు కూడా రిజర్వేషన్‌లు మూడునెలల ముందునుండే బుక్‌చేసుకొని ప్రయాణికులు రిజరేర్వషన్ చేయిం చుకుంటే సాధారణ (జనరల్)టికెట్‌లు కొన్నవాళ్లు జనల్‌బోగీలు ఖాళీ లేకపోవడంతో రిజర్వేషన్ కమపార్టు మెంట్స్‌కూడా ఎక్కిపోతున్నారు. దీంతో రిజర్వేషన్ చేయించుకున్నా వారు కొంత మేర ఇబ్బందులు పడుతున్నారు. ఏది ఏమైనా ప్రతీ ఏడాది నగరవాసులు తమ సోంత ఊరు వెళ్ళుతుం డటంతో ఆ కిక్కే వేరబ్బా అంటూ ఆనందం వ్యక్తం చేస్తూన్నారు. నగరం ఒక్కసారిగా నిశబ్ధం అయిపోవటంతో పోలీసులు గస్తీని పెంచి దొంగలు స్వయం విహారం చేయకుండా తమవంతు ప్రయత్నిస్తూన్నారు.

## ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023 ...

విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

విశాఖపట్నంకు చెందిన యువ న్యాయవాది నేమాలి విశ్వతేజ మరో న్యాయవాది బి కే జోసెఫ్ కలిసి బిజెపి విశాఖ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెగావల్ ని కలిసారు. ఈసందర్భంగా ఏపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023 ను వెంటనే రద్దు చేయాలని ఈ చట్టంలో అంశాల వలన ప్రజలకు ఎంతో నష్టం కలుగుతుందని అంతేకాకుండా సివిల్ కోర్టు యొక్క పరిధిని తగ్గించేటటువంటి ఇబ్బందులు ఈ చట్టం వల్ల కలుగుతాయని ఈ చట్టం కోడిఫైడ్ చట్టాలకు అనుగుణంగా లేదని ఇందులో కొన్ని అంశాలు రాజ్యాంగ హక్కులను కూడా ఉల్లఘించే విధంగా ఉన్నాయని వారికి విఫలంగా వివరించడమే కాకుండా ఈ చట్టాన్ని రద్దు పరుచుటకు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోగలరని విన్నవిస్తూ వినతి పత్రం అందించడం జరగింది.

## జగన్‌పై ఉన్నన్ని కేసులు ప్రపంచంలో ఎవరిపైనా లేవు...

7వ పేజీ తరువాయి..

వున్నాయి అని అన్నారు 2019లో చూసుకుంటే అతని సంపాదన నాలుగు లక్షల కోట్లు ప్రభుత్వాన్ని సొంతంగా నడిపే అంత డబ్బు జగన్ దగ్గర వుంది అని అన్నారు. జగన్‌పై వున్నకేసలుట్ల ఏ ఒక్క కేసులో శిక్ష ఖరారైనా మదేళ్ల జైల్లో వుంటాడు జగన్ వాయిదాలకి వస్తే ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 40వేల కోట్లు ఎలా సంపాదించారో చెప్పమని కోర్టులు సైతం విస్మయం వ్యక్త చేశాయని అన్నారు. మెడా ఓడిపోతే మొదట జైలుకు వెళ్ళేది జగన్ అని అన్నారు. పులివెందలలో బిటెక్ రవి పోటీచేయడానికి సిద్ధమైతే అతడ్ని హత్య చేయడానికి కుట్రచేస్తున్నారు. జగన్ 16నెలలు జైల్లో వున్నప్పుడు ఏ ఒక్కరూ తప్పుపట్టలేదు చంద్రబాబును 53రోజులు అన్యాయం గా అరెస్ట్ చేస్తే మాత్రం 70దేశాల నుంచి నిరసన వ్యక్తమైంది. అని చెప్పారు. తెలంగాణలో బిఆర్ఎస్ ఓడిపోవడానికి కారణం చంద్రబాబు అరెస్ట్‌పై కేటీఆర్ దురహంకార వ్యాఖ్యలే అని అన్నారు. జగన్ పై కేసులన్ని ట్రైల్‌కి వచ్చేశాయి ఇప్పుటి వరకూ 3,600వాయిదాలు తీసుకున్నారు. ఇంకెన్ని తీసుకుంటారో అని వ్యంగ్యంగా అన్నారు. కోర్టులు ఒక షెడ్యూల్ ఖారారు చేసి సాక్షులను ప్రవేశపెట్టమనే పరిస్థితి వచ్చింది అని వ్యాఖ్యానించారు.

## ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో భోగి సంబరాలు

7వ పేజీ తరువాయి..

భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మండల అధ్యక్షులు కటుమూరి సతీస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు అల్లు శంకర్రావు, 14వ వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజు కె వి యన్ శశికళ, స్టాండింగ్ కమిటి సభ్యులు సేనాపతి అప్పారావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలిరవి, పైడి రమణ, అమర్ రెడ్డి, హరిపట్నాయక్ బొడ్డిటి గంగా మహేష్, ఐ రవికుమార్, కె చిన్న, బోడేటి కిరణ్, నూకరాజు, శేషు, కృపా, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ సంపదను చాటిచెప్పేవే మన పండుగలు

విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

మన సంస్కృతి సంప్రదాయాలే మనదేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిపాయని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘువాల్ పేర్కొన్నారు. విశ్వగురువుగా తరించేందుకు అడుగులు వేయ దానికి కూడా ఇది కారణమయ్యింది. ప్రపంచ సాంస్కృతిక నాయకత్వాన్ని మనదేశం కలిగి ఉందన్నారు. యోగాలో మన ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. అలాగే అంతరిక్ష పరిశోధనల్లో మనదేశమే అగ్రస్థానంలో ఉందని, భావిబారతానికి బలమైన పునాదులు మన సంస్కృతి సంప్రదాయాలతోనే ముడిపడి ఉంద న్నారు. ఇది మనం ఎప్పటికీ జ్ఞప్తికి ఉంచుకోవాలన్నారు. భావిభారత పౌరులకు మన వారసత్వ సంపద ను చాటిచెప్పేవి మన పండుగలు..అయోధ్య రామమందిర నిర్మాణం 500 ఏళ్ళనాటి అడ్డంకులను అధిగమించిందని, ఎట్టకేలకు దేశవ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం మొదలయ్యిందని ఆంధ్రా యూనివర్సిటీలో ఎంపీ జీవీఎల్ ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఆయన అన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం వైశాఖీ స్పోర్ట్స్ పార్క్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం విశాఖ పరిధి మురళినగర్ వైశాకి స్పోర్ట్స్ పార్క్ లో భోగి ,సంక్రాంతి సంబరాలు ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామీణ వాతావరనాన్ని తలపించేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు తలపై రుగు పల్లు వేసి ఆశీర్వదించారు ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ భోగి భోగభాగ్యాలను సంక్రాంతి సుఖ సంతోషాలను కనుమ కమ్మని కనువిందులను అందించాలని సంక్రాంతి పండుగను సుహృద్భావ వాతావరణంలో తెలుగు సంస్కృతి సంప్రదాయాల మేలవింపుతో కుటుంబ సభ్యులు బంధుమిత్రుల నడుమ జరుపవుకోవాల న్నారు. ఈ పండుగ అందిరి జీవితాలలో వెలుగులు నింపాలని అన్నారు. ఈకార్య క్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, వైసీపీ రాష్ట్ర కార ్యదర్శి రొంగలి జగన్నాధం, పేడాడ రమణి కుమారి జోనల్ కమిషనర్ సింహాచలం వైశ్యాకి స్పోర్ట్స్ పార్క్ ప్రెసిడెంట్ సనపల వరప్రసాద్, సెక్రటరీ పొట్టు నూరి నాగరాజు, కృష్ణారావు, మాస్టర్, ఏం లక్ష్మి, సీపాన రాము, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఎయిర్‌పోర్ట్ విమాన సర్వీసులు రద్దు

జగదాంబ, జనవరి 14,ప్రభాతవార్త

విమాన సర్వీసులురద్దు కావడంతో విమానప్రయాణికులు పలు ఇబ్బందులకు గురయ్యారు. గంటలకొద్దీ సమయం ఎయిర్‌పోర్టులో వేచి చూడాల్సి రావడం, తర్వాత ఫైట్ ఎప్పుడు ఉంటుందనే వివరాలపై సిబ్బంది అప్‌డేట్ ఇవ్వకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పండగ పూట గమ్యస్థానానికి చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారుయుదయం నుంచి వాతావరణం అనుకూలించకపోవడంతో విశాఖ రావాల్ని సర్వీసులురద్దుచేసినట్టు తెలుస్తుంది. విశాఖ నుంచి ఢిల్లీ ఇండిగో, ఢిల్లీ ఎయిర్ ఇండియా, విజయవాడ, ముంబాయి, హైదరాబాద్, చెన్నై, ఇండిగో ఎయిర్ ఇండియా విమానాలు విశాఖకు వెళ్లేవి..విశాఖ నుంచి వెళ్ళేపలు సర్వీసులు రద్దయ్యాయి. దాంతో విశాఖ విమానాశ్రయంలో యిర్ఇండియా ఇండిగో సంస్థ సిబ్బందితో కొందరు వాగ్వివాదానికి దిగారు, ప్రయాణికుకు సరైన అప్‌డేట్ ఇవ్వకపోవడంతో వారుమరింత ఆవేశానికి గురయ్యారు.అసలే సంక్రాంతి పండుగ కావడంతో జర్నీకి ఇబ్బంది ఉండకూడదని కొందరు రైలుకు బదులుగా విమాన టిక్కెట్లు బుక్ చేసుకున్నారు. ఎయిర్‌పోర్ట్లో విమానంకోసం వేచి చూస్తున్న వారిలో కొందరు పండుగకోసం వెళ్తుంటే, మరికొందరు అత్యవసర పనులపై పనిమీద ప్రయాణం ఖరారు చేసుకున్నారు. దీంతో ఆ ప్రయాణికులు ఫైట్‌కోసం సిబ్బందితో గొడవకు దిగారు.

## ఏయూ గ్రౌండ్స్‌లో ఘనంగా భోగి మంటలు

విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త

బిజెపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఎంతో ఘనంగా 12వ తేదీ నుంచి 15వరకు నిర్వహిస్తున్న జీవీఎల్ మహా సంక్రాంతి సంబరాలు భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ నటుడు సాయి కుమార్‌తో కలిసి గంగిరెద్దుల సందడి హరిదాసుల కీర్తనలు, గిరిజన సంప్రదాయదింశ నృత్యం సంప్రదాయ మేళతాళాలు రంగుల రంగవల్లుల తో వీటి నడుమ ఆవు పిడకలు తో భోగి మంట వేయటం జరిగింది. ఈసందర్భంగా ఎంపి జీవీఎల్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ వాసుల కోసం ఎంతో ఘనంగా చేస్తున్న ఈసంబరాలకు ఆశేష జనం రావటం సంతోషం గా వుందన్నారు. అడిగిన వెంటనే తమ కోరిక మేరకు విశాఖ ప్రజల కోసం వచ్చిన నటుడు సాయికుమార్‌కి ధన్యవాదములు తెలిపారు.

## అసాంఘిక జూద క్రీడల జోలికెళ్లొద్దు

సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందనీ, సంఘ వ్యతిరేక కార్యాకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులో ఉపేక్షించమనీ తెలియజేసారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్యప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందనీ, సంఘ వ్యతిరేతకంగా కోడిపందాలు, జూదం, బల్లాటలు డబ్బు పణంగా పెట్టి జూదం ఆదేవాళ్ల సులభంగా డబ్బు సంపాదించవచ్చనే దురాశతో పందాలు కాసే వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. దీని వలన శాంతి భద్రత సమస్యలతో పాటు వారి కుటుంబాలు విచ్ఛినం అయ్యే అవకాశం ఉందన్నారు. కావున నగరంలో ఎక్కడ కోడి పందాలు, జూదం నిర్వహించకుండా ఉండేందుకు నగర శివారు పోలీసు స్టేషన్లతో పాటు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో గతంలో వీటినినిర్వహిస్తూ ఆడుతూ పట్టుబడిన వారు మరల వాటి జోలికి వెళ్లకుండా బైండోవర్ చెయ్యడం జరుగుతుందన్నారు. గతంలో కోడి పందాలు, పేకాట, బల్లాటలు, నిర్వహించిన ప్రదేశాలపై నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా, ఆశీల్ల నృత్యాలు ప్రదర్శించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదం అనే వ్యసనానికి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. జూదంలో కోల్పోయిన డబ్బులను సంపాదించడానికి నేరాలకు పాల్పడటానికి వెనుకాడట్లేదన్నారు. శాంతి భద్రతలను అదుపులో ఉంచుట కొరకు అంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎరిని ఉపేక్షించబోమనానరు. ప్రజలందరూ కుటుంబ సభ్యులందరితో కలిసి సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. నగరంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌కు లేదా సీపీ వాట్సప్ నెంబర్ 9493336633, పోలీస్ హెల్ప్ లైన్ 112కు తెలియజేయాలని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని తెలిపారు.

# కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు



ప్రభాతవార్త, విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలం లో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...



సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....



ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత ్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...

ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి–అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ



మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్‌ల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు



పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...

అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్లు దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్‌గ్ఆ రూపొందించడానికి ఏపీ పర్యాటక మ ంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరుకు నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తోంది.



# విశాఖ మన్యంలో ఎముకలు కొరికే చలి

## తగ్గిన ఉష్ణోగ్రత.. చలికి వణుకుతన్న మన్యం



పాడేరు, ప్రభాతవార్త

విశాఖ ఏజెన్సీలో గత కొన్ని రోజులుగా ఎముకలు కొరికే విధంగా చలి తీవ్రత ఎక్కువైయింది.విశాఖ మన్య ప్రజలు చలికి గజగజ వణుకుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మన్యంలో గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రత కనిష్ట స్థాయికి చేరుకోవడంతో మన్యం వాసులు చలికి తట్టుకోలేకపోతున్నారు. దీంతో మన్యంలో ఉన్న రహదారులన్ని జన సంచారంలేక బోసుపోతున్నాయి. విశాఖ మన్యంలో ఎముకలు కొరికే చలి పెరగడంతో మన్యం వాసులు నానా ఇబ్బందులుపడి చలి ఉద్రిక్తతను తట్టుకోలేక చలి మంటలు వేసుకుంటూ ఆ కొంత సేపు ఉపసమనం పొందుతున్నారు. ఎన్నడు లేని విధంగా మన్యంలో చలి గాలులతో పాటు చలిమంచు ఉదయం దాదాపుగా 11 గంటల వరకూ వీడకపోవడంతో మన్యప్రాంత గిరిజనులు ఇళ్లకే పరిమితమవుతున్నారు. మన్యంలో చలి తీవ్రత మరికొన్ని రోజులు ఉండే అవకాశాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. మన్యంలో ఎముకలు కొరికేలా చలివేయడంతో ముఖ్యంగా వృద్ధులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుంది. మన్యంలో ఎన్నడు లేని విధంగా చలి తీవ్రత ఎక్కువ కావడంతో ఉష్ణోగ్రత భారీగా



పడిపోవడంతో ప్రజలు ఇబ్బందులు తప్పటం లేదు. బయటకు రావాలంటే స్వెట్టర్లు, జర్కినీలు, మంకీ టోపీలు, శాలువాలు కప్పుకొని రావలసిందే. ఒక వేళ అలాగే రాకపోతే చేతులు కాళ్లు తిమ్మిరి ఎక్కిపోయి చలి తీవ్రతకు ఇబ్బందులు పడాల్సిందే. అలాగే మంచు ఉదయం 11 గంటల వరకూ వదలటంలేదు.దీంతో ద్విచక్ర వాహనాలు.. లారీలు, బస్సులు, కార్లు, జీపులు ఎల్లో లైట్లు వేసుకొని అప్రమత్తంగా వాహనాలు నడిపే పరిస్థితి ఏర్పడింది. పాడేరు ఘాట్ రోడ్డులో అయితే రాత్రి ఎనిమిది గంటల నుంచే మంచు కురవడంతో రాత్రి పూట వాహనాలు నడిపే చోదకులకు లైట్లు వేసి ఉన్నా రోడ్డు క్లీయరెన్స్ లేక చాలా జాగ్రత్తగా ఉంటూ వాహనాలను నడుపుతున్నారు.అలాగే ఉదయం కూడా 10.30 గంటల వరకూ మంచు వీడక పోవడంతో పగలైనా లైట్లు వేసుకొని వాహనాలు నడిపే పరిస్థితి మన్యంలో నెలకొని ఉంది.

### మన్యంలో పడిపోతున్న ఉష్ణోగ్రత...

గత కొన్ని రోజులుగా విశాఖ మన్యంలో ఉష్ణోగ్రత భారీ తగ్గిపోతూ వస్తుంది.దీంతో ఎముకలు కొరికే చలి వేస్తూ గిరిజన ప్రాంత జనం ఇబ్బందులు పడుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు రక్తహీనత పరీక్షలు

## సంక్రాంతి తరువాత స్క్రీనింగ్ టెస్ట్‌లు ప్రారంభం

## 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహణ

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పరీక్షలను సంక్రాంతి పండుగ తరువాత నుంచి ప్రారంభించాలని భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్కూల్స్‌లోని 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించనున్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు సంక్షేమ పాఠశాలల్లోని విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో రక్తహీనత పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో రక్తహీనత పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించడానికి జిల్లాస్థాయిలో విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులతో ఒక నోడల్ బృందాన్ని ఏర్పాటు చేసి అనంతరం స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహించనున్నారు. జిల్లాను యూనిట్‌గా తీసుకుని మండలాల వారీగా ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్లు ఏర్పాటు చేయనున్నారు. 7 రోజుల్లో జిల్లాలోని అన్ని బడుల్లో ఉన్న విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేలా టార్గెట్‌ను నిర్ధారించారు. ఇందుకు సంబంధించి జిల్లాల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా హిమోగ్లోబిన్ కిట్లను ఆయా జిల్లాల టీకా నిర్వహణ అధికారులకు పంపించారు. హైదరాబాద్‌తోపాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉంటారు కాబట్టి.. ఆయా జిల్లాలకు ఎక్కువ కిట్లను పంపిణీ చేయగా.. మిగిలిన జిల్లాలకు కొంచెం తక్కువగా కిట్లను పంపించినట్లు తెలిసింది. అయితే విద్యార్థులకు నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్‌లను మూడు అంశాలను రికార్డు చేయాలని అధికారులను కలెక్టర్లు ఆదేశించారు. ప్రతి విద్యార్థిని పరీక్షించిన అనంతరం ఆ విద్యార్థికి సంబంధించిన రక్తహీనత స్వల్పంగా ఉందా? మధ్యస్థంగా ఉందా? లేకపోతే తీవ్రంగా ఉందా? అనేది నమోదు చేయాలని అధికారులను కలెక్టర్లు ఆదేశించారు.

ఇందులో రక్తహీనత తీవ్రంగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి తక్షణమే వైద్య సేవలను అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.



# ఆంక్షలు ఉన్నా జోరుగా కోడి పందాలు పేకాట జూదాలు

**జగ్గయ్యపేట, జనవరి 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో సంక్రాంతి సందర్భంగా ఎన్ని ఆంక్షలు ఉన్నా కోడి పందాలు-పేకాట జూదాలు యధావిధిగా మొదలయ్యాయి. కోర్టులో వేసిన ఫిర్యాదు కారణంగా కోర్టువారి ఆదేశాలతో పందాలు నిరోధిస్తామని ప్రకటించిన పోలీసులు పూర్తిస్థాయిలో ఈశిబిరాలను కట్టడి చేయటంలో విఫలం అవుతు న్నారు. అయితే ఆదివారం భోగి రోజున జగ్గ య్యపేట సర్కిల్ పరిధిలోని జగ్గయ్యపేట, చిల్లకల్లు, వత్సవాయి, పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్లలో రెండు కేసుల వంతున మొత్తం 8 కాక్‌ఫైట్ కేసులు నమోదు చేసినట్లు సిఐ జానకిరామ్ ప్రభాతవార్తకు తెలిపారు. 16 మంది నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి 16 కోడిపుంజులను స్వాధీ న పర్చుకున్నట్లు చెప్పారు. చిల్లకల్లు-షేర్‌మ హ్మద్‌పేట- బూదవాడ-జగ్గయ్యపేటల్లో జోరుగా కోడి పందాలు జోరుగా ప్రారంభమయ్యాయి. గ్రామాల శివార్లలో పొలాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి బెట్టింగ్స్ బృందాలు విజృంభించాయి. భారీ బెట్టింగ్స్‌తో కత్తులు కట్టి పందాలు జరిపారు. కత్తివేటుకు నేరకొరుగుతున్న పుంజుల రక్తం శిబిరాల్లోని సందర్శకుల కేరింతలకు దారితీస్తూ పందెంలో గెలిచిన వారి ఆనందోత్సాహాలు, ఓడిన వారి మౌనముద్రలతో వాతావరణమంతా ఉద్వేగభరితంగా మారిపోయింది. ఇదిలా ఉంటే ఒకపక్క కోడి పందాలు జరుగుతుండగా మరోపక్క పేకాటలు, మూడుముక్కల జూదాలు, మద్యం అమ్మకాలతో చట్టం అపహాస్యంపాలైంది. ఒకపక్క పాలకులు, మరోపక్క ఉన్నతాధికారుల ఆదేశాల నడుమ పోలీసులు సత మతమవుతున్న పరిస్థితులు సుస్పష్టం అవుతున్నాయి.

## రాష్ట్రంలో 162 గిరిజన ఆవాసాలకు త్రీఫేజ్ విద్యుత్ నిల్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని 162 గిరిజన ఆవాసాలకు ఇప్పటికీ త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. ఈ గ్రామాల ప్రజలు పలుమార్లు విద్యుత్ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ విద్యుత్ శాఖ మాత్రం అటవీ నిబంధనల పేరిట ఆ గ్రామాలకు విద్యుత్ కల్పించకుండా చోద్యం చూస్తోందనే విమర్శలు ఉన్నాయి.

రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలని 162 ఆవాసాలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉండడంతోనే త్రీ ఫేజ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం సాధ్యం కావడం లేదని విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

కాగా ఇటీవల కేంద్రం ఫారెస్ట్ కన్జర్వేషన్ రూల్‌ను సవరించిన కారణంగా అటవీ శాఖ కరెంటు సౌకర్యం కోసం సేకరించే అటవీ భూమికి బదులు నాన్ ఫారెస్ట్ ల్యాండ్‌ను మరో చోట కేటాయించాలని నిబంధన విధించింది.

# రోడ్లపై వాహనాల బారులు

## జాతీయ రహదారులపై ఎడతెగని రద్దీ

## సంక్రాంతి ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లన్నీ వాహనాలతో నిండిపోతున్నాయి. ఈ పండుగను జరుపు కోవడానికి నగర వాసులు భారీ సంఖ్యలో పల్లె బాట పట్టారు. సొంతూళ్లలో పండుగను జరుపుకోవడానికి వ్యక్తిగత వాహనాలలో పయనమయ్యారు. దీంతో జాతీయ రహదారులపై వాహనాల సంఖ్య పెరిగి గంట ప్రయాణానికి గంటల పాటు ప్రయాణించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో టోల్‌బూత్‌ల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై శుక్ర, శని, ఆదివారాల్లో రికార్డు స్థాయిలో వాహనాలు ప్రయాణించాయి. దీంతో రద్దీ తీవ్రమై వాహనచోదకులతో పాటు ప్రయాణికులు కూడా ఇబ్బంది పడ్డారు. సాధారణంగా హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నుంచి 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న చౌటుప్పల్‌కు కారులో ప్రయాణానికి కేవలం గంట సమయం మాత్రమే పట్టేది. కాగా, ప్రస్తుతం సంక్రాంతి రద్దీ నేపథ్యంలో నాలుగు గంటల దాకా పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. సంక్రాంతి ప్రయాణికుల రద్దీతో పాటు ఈ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి దండుమల్కాపురం వరకు ఆరు వరుసల రహదారి విస్తరణ పనులు జరుగు తుండటం కూడా వాహనదారుల ఇక్కట్లకు కారణమైంది. చౌటుప్పల్ పురపాలిక పరిధిలో మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నెమ్మదిగా ముం దుకు సాగాయి. దీంతో వాహనాలను క్రమబద్ధీక రించడానికి పోలీసులు నానాయాతన పడాల్సి వచ్చింది. ప్రధానంగా చౌటుప్పల్ వద్ద అండర్ పాస్ లేకపోవడం కూడా వాహనదారుల ఇబ్బం దులకు కారణమవుతోంది. ఇదిలా ఉండగా, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి టోల్‌ప్లాజా వద్ద శుక్ర, శని, ఆదివారాల్లో దాదాపు లక్షకు పైగా వాహనాలు ప్రయాణించి ఉండవచ్చని రవాణా శాఖ అధికారులు భావిస్తున్నారు.

## ప్రభుత్వంపై కుట్రలు చేసే పార్టీని ప్రజలే మట్టి కరిపిస్తారు

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్రలు చేసే ఏ పార్టీ అయినా తెలంగాణలో నామ రూపాలు లేకుండా ప్రజలే చేస్తారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి డా.అద్దంకి దయాకర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ బిజెపి ఎంపి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు బిజెపికి, టిఆర్ఎస్‌కు మధ్య ఉన్న మైత్రిని మరోసారి బయటపెట్టిందని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న అనైతిక రాజకీయంపై మాకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ఈ రెండు పార్టీలకు మించిన రాజకీ యం చేయగల శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని, ప్రజలే అన్ని విధాలుగా కాపాడుకుంటారన్నారు. తెలంగాణ ప్రభుత్వంవైపు కన్నెత్తి చూసినా, హాని చేయాలని తలపించినా ప్రజలే సమాధానం చెప్తారన్నారు.





ఆదివారం పెద్దన్నకు పార్థీవ దేహం వద్ద నివాళులు అర్పిస్తు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నేతలు

# సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నేత కామ్రేడ్ పెద్దన్న ఇక లేరు

## ఉద్యమ సూరీడుకి ఘనంగా అంతిమ యాత్ర

## చివరి శ్వాస వరకు పేదలకు అండగా నిలిచిన నేత

**అనంతపురం, జనవరి 14 ప్రభాతవార్త బ్యూరో:** ఎఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ ఎం ఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు, అనంతపురం జిల్లాలో సుదీర్ఘ కాలం ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ పెద్దన్న (75) ఆదివారం ఉదయం వేకువ జామున 2 గంటలకు గుండె పోటుతో మరణించారు. అనంతపురం నగరంలోని నాల్గవ రోడ్‌లో ఆయన స్వగృహం వద్ద పెద్దన్న పార్థివ దేహానికి పలువురు నేతలు, ఉద్యమకారులు, వివిధ ప్రజా సంఘాల ముఖ్యులు ఘనంగా నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, న్యాయవాదులు ఐదుకల్లు రవీంద్రరామ్ కుమార్, రవి, సిపిఎం జిల్లా నేతలు ఓబులు, రాంభూపాల్, వైసీపీ నాయకులు ఫయాజ్, వీర రామకృష్ణారెడ్డి, సిపిఐ నాయకులు లింగమయ్య, రాజారెడ్డి, నారాయణస్వామి, పలు ప్రజా సంఘాలు, ఉద్యమ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. యువకుడిగా కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి సారథ్యంలో పని చేయడం మొదలెట్టారు. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిగా ప్రజా ఉద్యమం కోసం కృషి చేశారు. అనంతపురం పట్టణంలో ఇండ్లు లేని పేదలకు యువజన కాలనీతో మొదలుకొని స్టాలిన్, రజక నగర్, మండ్ల సుబ్బారెడ్డి (ఎంఎస్) నగరవరకు వేలాది మందికి ఇంటి వసతి కల్పించారు. ఎన్‌జిఒ నాయకునిగా ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేశారు. పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో పంప్ మెకానిక్‌ల రాష్ట్ర సంఘాన్ని, తెలుగు గంగ హెచ్‌ఆర్ వర్కర్స్ యూనియన్‌లకు సారథ్యం వహించారు. ఆయిల్‌ఫెడ్ కార్మికుల, హమాలీలను ఆర్గనైజ్ చేశారు. రజకవృత్తిదారుల సంఘాలకు బాసటగా నిలిచారు. కో ఆపరేటివ్ సొసైటీ నడుపుతున్నారు. గత 2 సంవత్సరాలు నుంచి గుండె సంబంధించిన ఆరోగ్య సమస్యలతో దూర ప్రయాణాలు చేయలేకపోయినప్పటికీ అనంతపురంలోని ప్రజా కార్యకలాపాలలో చివరి క్షణం వరకు పాల్గొన్నారు. కాగా కామ్రేడ్ సి.పెద్దన్న పార్థివ దేహానికి ఘనంగా అంతిమ యాత్ర నిర్వహించి రజకనగర్ పార్క్ స్థలంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

# అన్నదాతలను ముంచిన నకిలీ వరి విత్తనాలు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** అన్నదాతలను నకిలీ విత్తనాలు నట్టేట ముంచుతున్నాయి. తెలంగాణలో కోతలు కోసే సమయం వచ్చినా వివిధ జిల్లాల్లో వరి చేలల్లో సగం పంట మాత్రమే కాపునకు వస్తుండటం రైతుల కంట నీరు తెప్పిస్తోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 1224 రకానికి చెందిన వరి విత్తనాలను కొందరు రైతులు కొనుగోలు చేశారు. మంగళ సీడ్ 1224 రకంలో నకిలీ సీడ్‌లో లాట్ నెంబరు 7796, 7792/3ని కొనుగోలు చేశారు. 150 రోజుల కాలం కలిగిన ఈ విత్తనాలు ఇప్పటికే కోతకు రావాల్సి ఉంది. కానీ చేలల్లో సగం పంట కోతకు రాగా, మరి కొంత ఇప్పుడే పిలకలు వేస్తుండటం గమనార్హం. దీంతో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయినట్లు పలువురు వాపోతున్నారు. వరి చేలుకు పెట్టి పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు కన్నీటి పర్యాతమవుతున్నారు. ఎకరానికి దాదాపు 30 వేల రూపాయలు నష్టపోయినట్లు రైతులు చెబుతున్నారు. ఈ విధంగానే వరంగల్ జిల్లా నర్సంపేట్ నియోజకవర్గంలోని చెన్నారావుపేట్ మండలంలోని కొందరు రైతులు పెద్ద మొత్తంలో 1224 వరి విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేశారు. అయితే పొలాల్లో ఇంత వరకూ పంట చేతికి రాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగు చేసిన చేలో సగం కంకులు వేయడంతో తాము నకిలీ విత్తనాలు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. దీనిపై సంబంధిత రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# దేవుడిని రాజకీయాలకు వాడుకోవడం సరికాదు

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం



**వేములవాడ, ప్రభాతవార్త:** దేవుడు అందరివాడని.. రాజకీయాలకు వాడుకోవడం సరికాదని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భోగి పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా వేములవాడకు చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం కోసం ఆలయంలోకి చేరుకున్న మంత్రికి అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడి రైతులు బాగుండాలని స్వామివారిని వేడుకున్నానని అన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడంపై మండిపడ్డారు. హిందూ సంస్కృతి ఉన్న ప్రతీ ఒక్కరూ దేవుళ్లను గౌరవిస్తారని, బిజెపి మాత్రం దేవుడు తమ సొంతం అన్నట్లుగా వ్యవహరిస్తోందని అన్నారు. దేశంలో ఆరు శాస్త్రాలు, 18 పురాణాలు, 12 ద్వాదశ, 12 జ్యోతిర్లింగాలు, 4వేదాలు, నలుగురు జగద్గురులు ఉన్నటువంటి దేశంలో వాళ్ల చేతుల మీదుగా రామాలయం ప్రారంభం చేయాల్సి ఉండగా, ప్రధానమంత్రి చేయడం బాధాకరమని అన్నారు. పవిత్ర భారత దేశంలో దేవుళ్లను రాజకీయాలకు వాడుకుంటున్నారని ప్రశ్నిస్తే కాంగ్రెస్ హిందువులకు వ్యతిరేకమంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విధాలా అండగా ఉంటా..

## మల్లేశ్ కుటుంబానికి మాజీమంత్రి కెటిఆర్ పరామర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** బిఆర్ఎస్ కార్యకర్త మల్లేశ్ కుటుంబాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లిలో మల్లేశ్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కెటిఆర్ మల్లేశ్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా మల్లేశ్ చిత్రపటానికి పూలమాల వేసి కెటిఆర్ నివాళులర్పించారు. మల్లేశ్ కుటుంబానికి కెటిఆర్ మనోధైర్యం కల్పించారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మల్లేశ్ కుటుంబానికి పార్టీ తరఫున రూ.5లక్షల సాయాన్ని అందజేశారు.

# సంక్రాంతికి రికార్డు స్థాయిలో టిఎస్ ఆర్టీసి బస్సులు

## శనివారం ఒక్కరోజే 52.78 లక్షల మంది గమ్యస్థానాలకు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతికి టిఎస్‌ఆర్టీసి బస్సులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క శనివారమే రికార్డు స్థాయిలో 1861 బస్సులను సంస్థ వివిధ ప్రాంతాలకు నడిపింది. అందులో 1127 సిటీ బస్సులు కాగా, మిగతా బస్సులను ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న కరీనంగర్, వరంగల్, విజయవాడ, ఖమ్మం తదితర రూట్లలో తిప్పడం జరిగింది. సంక్రాంతి సందర్భంగా 4484 ప్రత్యేక బస్సులను నడపాలని సంస్థ ప్లాన్ చేయగా, ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉండటంతో ఈనెల 11, 12, 13 తేదీల్లోనే 4400 ప్రత్యేక బస్సులను నడిపింది.

దీంతో శనివారం వరకు మొత్తంగా 6261 ప్రత్యేక బస్సులను నడపడం జరిగింది. ఆదివారం కూడా 652 ప్రత్యేక బస్సులను ప్లాన్ చేయగా, మధ్యాహ్నం వరకు 450 బస్సులను సంస్థ తిప్పింది. కాగా, శనివారం ఒక్కరోజే 52.78 లక్షల మంది ప్రయాణికులను సంస్థ సిబ్బంది సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చగా అందులో సగం మంది మహిళా ప్రయాణికులే ఉన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో సంక్రాంతికి ఎలాంటి ఘటనలు జరురగకుండా ప్రశాంతంగా ప్రయాణికులను సొంతూళ్లకు సంస్థ చేర్చింది. తొలిసారిగా బస్‌భవన్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచింది. సంక్రాంతికి ప్రశాంతంగా ప్రజలను సొంతూళ్లకు చేర్చడంలో పాలుపంచుకుంటున్న టీఎస్‌ఆర్టీసీ సిబ్బంది, అధికారులు ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారనీ భవిష్యత్తులోనూ ఇదే తరహా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తారని ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# వృత్తి విద్యాకోర్సులు చదివే విద్యార్థుల పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలి

## మంత్రి పొన్నంతో ఆర్.కృష్ణయ్య భేటీ

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 14, ప్రభాతవార్త:** వృత్తి విద్యా ఇంజనీరింగ్, మెడిసిన్, పిజి, డిగ్రీ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వమే పూర్తి ఫీజుల రీయంబర్స్‌మెంట్ చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందజేసి ఆర్.కృష్ణయ్య చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నంతో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు 2008లో పూర్తి ఫీజులు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని చేపట్టారని, కాగా 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు సగం గోంతు కోస్తూ ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాన్ని చేపట్టిందని దీన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వందలాది ఉద్యమాలు చేపట్టినా పట్టించుకోలేదని ఆరోపించారు. కనీసం ఇప్పుడైన కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లను అమోదించి విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం చేయాలని ఆయన మంత్రిని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, ఇతర డిమాండ్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దుర్గమ్మ సన్నిధిలో భోగి సంబరాలు



భోగి సంబరాల్లో ఆలయ అధికారులు, బోర్డు సభ్యులు, వైదిక కమిటీ

**ఇంద్రకీలాద్రి, జనవరి 14, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో సంక్రాంతి సంబరాల్లో భోగి సందర్భంగా ఉదయం ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, పాలక మండలి సభ్యులు మరియు వైదిక కమిటీ సభ్యులు, ఆలయ ఇంజనీర్లు, ఆలయ ఈవో మరియు సహాయక ఈవో, పర్యవేక్షలు మరియు ఇతర సిబ్బంది మహా మండపం ఏడవ అంతస్తులో పెద్ద రాజగోపురం ఎదురుగా ఏర్పాటుచేసిన బొమ్మల కొలువు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి, బొమ్మల కొలువు ప్రారంభించారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరి దాసు కీర్తనలు బొమ్మల కొలువు వివిధ వర్ణముల ముగ్గులు, అయోధ్య రామమందిరం ముగ్గు, ఎద్దుల బండి, కోడిపుంజులు, రైతు, నాగలి, గుడిసె, రోకలి, చెరుకు గడలి ముగ్గు తదితరాలతో పండుగ సంబరాల్లో భక్తులు కూడా విశేషముగా పాలుపంచుకున్నారు. సాయంత్రం 5 గంటలకు పెద్ద రాజగోపురం ఎదురుగా ఉన్న స్థలంలో చిన్న పిల్లలకు భోగిపళ్లు పోశారు. డా.కప్పగంతు రామకృష్ణ ప్రవచనం చేయగా, అనంతరం ఆయనకు ఆలయ ఈవో కె.ఎస్ రామారావు అమ్మవారి చిత్రపటం అందచేశారు.

**గోదాదేవి కల్యాణం :** ఇంద్రకీలాద్రి దిగువ భాగం రైల్వేస్టేషన్ సమీపంలో పూర్ణానందం పేటలో శ్రీకోదండ రామ శ్రీ ఆంజనేయస్వామివార్ల దేవస్థానంలో ఆదివారం సంక్రాంతి పండుగ సంబరాల్లో బోగి పండుగ రోజున ఆలయార్చకులు రాఘవ గోపి, అగ్నిహోత్రం నారాయణాచార్యులు, షణ్ముఖశర్మ, వెంకటరమణ శర్మల ఆధ్వర్యంలో గోదాదేవి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మరియు ప్లానింగ్ కమీషన్ చైర్మన్ మల్లాది విష్ణు పాల్గొని కళ్యాణ మూర్తులకు వస్త్రప్రదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాలుపంచుకున్నారు.

## సిద్దిపేట జిల్లా రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా

# రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలి

## ఫోన్‌లో మంత్రి ఉత్తమ్‌ను కోరిన మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా రైతుల ప్రయోజనాల కోసం రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం ఫోన్‌లో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిడ్ మానేరు, అనంతగిరి రిజర్వాయర్‌ల నుంచి 1.50 టిఎంసిల నీటిని పంప్ చేయాలని కోరారు. సిద్దిపేట రైతాంగం యా సం గి పంటకు సాగునీరు లేక అందోళన చెందుతు న్నారని వెంటనే రంగ నాయకసాగర్‌లోకి నీటిని విడుదల చేయాలని కోరా రు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రిని కలిసి రంగనాయక సాగర్ లోకి నీటిని విడుదల చేయాలని లేఖ ఇవ్వడం జరిగిందన్నారు. 45 నుంచి 55 వేల ఎకరాల పంట దిగుబడి పెరిగి సాగునీరు లేక రైతాంగం ఆందోళన ఉన్న విషయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఫోన్‌లో వివరించారు. గత మూడు యేండ్ల నుంచి జిల్లాలోని సాగు భూములకు రంగ నాయకసాగర్ ద్వారా సాగునీరు అందజేయడం జరిగిందని దీంతో పంట దిగుబడి పెరిగి రైతులు సంతోషం నిండిద న్నారు. ఈ యేడు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో యాసంగి పంటకు సరిపోయే నీరు రిజర్వాయర్‌లో లేక రైతులు ఆందోళన చెందు తున్నారని వివరించారు. యాసంగికి నీరు అందించాలంటే 3 టిఎంసిల నీరు ఉండాలని కానీ ప్రస్తుతం రంగ నాయకసాగర్ రిజర్వాయర్‌లో 1.50 టిఎంసి మాత్రమే ఉందన్నారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని నీటి లభ్యత ఉన్న మిడ్ మానేరు నుంచి లేదా అనంతగిరి రిజర్వాయర్ నుంచి వెంటనే 1.50 టిఎంసిల నీటిని రంగ నాయకసాగర్‌లో పంపింగ్ చేయాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఇరిగేషన్ అధికారులతో చర్చించి నీటి పంపింగ్‌కు అదేశాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు మాజీమంత్రి హరీశ్‌రావు తెలిపారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# విద్య, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి కృషి

## ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ సెక్రటరీ జనరల్ సదానందంగౌడ్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 30 యేళ్లకుపైగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న తాను విద్యా, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య(ఏఐఎస్‌టీఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జి సదానందంగౌడ్ తెలిపారు. సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశాలు కర్నూల్‌లో జరగగా.. ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా కొనసాగుతున్న సదానందంగౌడ్‌ను సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలపై విస్తృతంగా చర్చించి అనేక ఉద్యమాలతోపాటు ప్రభుత్వాలకు సలహా సూచనలు ఇస్తుందని సదానందం తెలిపారు. కాలానుగుణంగా విద్యలో, బోధనలో, తరగతి గదుల మౌలిక సదుపాయాలు తదితర అంశాల మీద విస్తృతంగా పరిశోధనచేసి ఆ పత్రాలను సమాజం, ప్రభుత్వాల ముందు ఉంచుతుందన్నారు. నిరంతరం అధ్యయనశీలిగా క్షేత్రస్థాయిలో సమస్యలను సదానందం గౌడ్ స్వయంగా పరిశీలించడం, ఉపాధ్యాయులతో సత్సంబంధాలను కలిగి ఉన్నారని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి తెలిపారు. ఇది ఎస్‌టీయూ టీఎస్‌కి లభించిన గౌరవమని అభివర్ణించారు. సంఘం రాష్ట్ర కార్యవర్గం ఆయనకు శుభాకాంక్షలు తెలిపిందన్నారు.

emtpy file:Layout 1 1/1/02 7:26 AM Page 1



# 'గుంటూరు కారం' మూవీపై షారూఖ్ ఇంట్రెస్టింగ్ పోస్ట్....

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కించిన చిత్రం గుంటూరు కారం.. ప్రస్తుతం మంచి టాక్‌తో థియేటర్లలో కొనసాగుతోంది.. శ్రీలీల, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీలో మహేష్‌బాబు మాస్ యాక్టింగ్‌కి అందరి నుంచి మంచి క్రేజ్ లభి



స్తోంది.. తాజాగా గుంటూరు కారం సినిమా గురించి బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ తన ట్విట్టర్‌లో ఒక ఆసక్తికరమైన పోస్ట్‌ను పెట్టారు.. నా ఫ్రెండ్ మహేష్‌బాబు నటించిన యాక్షన్, ఎమోషనల్, మాస్ ఎంటర్‌టైనర్ గుంటూరుకారం మూవీ చూడాలని ఉందని ఈమూవీ ట్రైలర్‌ను అలాగే హీరో మహేష్‌బాబుని ట్యాగ్ చేశారాయన. అయితే ఈమూవీ చూసిన అనంతరం షారూఖ్ ఎలాంటి రివ్యూ అందిస్తారనే ఆసక్తి అందరిలోనూ ఉంది.. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

# దోశలు వేసిన గ్లోబల్‌స్టార్



టాలీవుడ్ స్టార్‌హీరో , మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్‌చరణ్ తాజాగా దోశలు వేస్తూ కన్పించారు.. ఈ వీడియోను కొణిదెల ఉపాసన సోషల్ మీడియాలో షేర్ చేశారు.. వీరిద్దరు దోశలు వేస్తున్న వీడియోలను ఫ్యాన్స్ జత చేస్తూ కామెంట్లు పెడుతున్నారు. తండ్రికి తగ్గట్టుగా కొడుకు రామ్‌చరణ్ కూడ దోశ వేస్తున్న వీడియో పట్ల ఫ్యాన్స్ సంతోష ం వ్యక్తంచేస్తున్నారు. హీరో రామ్ చరణ్ మూవీ గేమ్‌చేంజర్‌కు సంబంధించి మేకర్స్ ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకపోవటం పట్ల అభిమానులు ఒకింత నిరాశతో ఉనానరు. ఈచిత్రం తర్వాత రామ్‌చరణ్ ఉప్పెన ఫేం దర్శకుడు బుచ్చిబాబుతో మరొక పాన్ ఇండియా మూవీచేస్తున్నారు. ఈచిత్రంపై ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి..

# ప్రభాస్, మారుతి సినిమా విశేషాలు...




తాజాగా పాన్‌ఇండియా హీరో ప్రభాస్ హీరోగా చేస్తున్న పలు చిత్రాల్లో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా దర్శకుడు మారుతితో చేస్తున్నది ఒకటుంది.. మరి ఈసినిమా కంప్లీట్‌గా ఫ్యాన్స్ క ోసమే అన్నట్టుగా మేకర్స్ తెరకెక్కిస్తు న్నారు.. ఈచిత్రంపై ఇపుడు మంచి బజ్ నెలకొంది..తాజాగా ఈసిని మా ఫస్ట్‌లుక్ టైటిల్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. దీనిపై ఆసక్తిక రమైన టాక్ వచ్చింది.. ఈసినిమాకు మేకర్స్ రాజా సాబ్ అనే టైటిల్ రివీల్ చేస్తారనే బజ్ విన్పిస్తోంది.. ఇక ఫస్ట్ లుక్‌గా ఓ మాస్ లుక్ పోస్టర్‌ను ప్రభాస్‌పై విడు దల చేయ న్నారని తెలిసింది.. అయితే వాస్తవం తెలియా ల్సి ఉంది.. ఈ సినిమా తో మాళవిక మోహనన్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వ బోతోంది.. ఈచిత్రా న్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తోంది.

# ఆన్‌లైన్‌లో రికార్డుస్థాయి కలెక్షన్లు

యంగ్ అంట్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో, తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటించిన సూపర్‌హీరో మూవీ హను-మాన్.. థియేటర్లలో రిలీజ్ అయి ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.. ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లతో దూసుకు




పోతోంది. ఈచిత్రం ఆన్‌లైన్‌లో ఒకింత విధ్వంసం సృష్టిస్తోంది.. ఈచిత్రం బుక్‌మై షోలో 9.6 ఐఎండిబిలో 9.0, పేటిఎంలో 93శాతం, గూగుల్‌లో 4.9 రేటింగ్‌తో సెన్సే షన్ క్రియేట్ చేస్తోంది.. హనుమాన్ చిత్రానికి వస్తున్న స్పందన పట్ల చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మించిన ఈచిత్రంలో అమృత అయ్యర్, వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్ తదితరులు నటించారు.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు: అక్కినేని నాగార్జున

'కింగ్' నాగార్జున అక్కినేని హోల్స మ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగా'.. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయమైన ఈచిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి హైబడ్జెట్‌తో నిర్మించారు.. పవన్‌కుమార్ సమర్పించారు.. నాగార్జునకు జోడీగా ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించిన ఈచిత్రంలో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్, మిర్నా మీనన్, రుక్సర్ ధిల్లాన్ కీలకపాత్రలు పోషించారు.. సంక్రాంతి కానుకగా ఆదివారం జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అలరించింది.. పర్ఫెక్ట్ సంక్రాంతి మూవీగా ఘన విజయం సాధించింది.. ప్రేక్షకులు, అభిమానుల, విమర్శకుల ప్రశంసలు అందుకుని సంక్రాంతి కింగ్‌గాఅలరిస్తోంది... ఈనేపథ్యంలో యూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది.. కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని తెలిపారు. మమల్ని ఎంతగానో ఆదరించిన తెలుగు ప్రేక్షకులకులందరికీ ధన్యవాదాలు అని అన్నారు.. చాలా ఆనందంగా ఉన్న నా అభిమానులందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. టీం అంతా ఎంతో కష్టపడి పనిచేసిందన్నారు.. ఇపుడు ఫలితం కూడ అంత గొప్పగా వచ్చిందన్నారు.. ఈసినిమాకు బిగ్గెస్ట్ స్టార్ కీరవాణి గారని మొదటి నుంచి చెబుతున్నానని, ఇపుడు అదే మాట చెబుతున్నా అని అన్నారు. అద్భుతమైన పాటలు, నేపథ్య సంగీతం ఇచ్చారన్నారు.. ఆయనకు కృతజ్ఞతలు అని తెలిపారు.. కొత్త దర్శకుడు విజయ్ బిన్నీచాలా హార్డ్‌వర్క్‌చేశారన్నారు. రోజుకి రెండు మూడు గంటలు మాత్రమే నిద్రపోయేవారన్నారు.. మిగతా సమయం ప్రాజెక్టుమీద పెట్టారన్నారు.తనకి చాలా గొప్ప భవిష్యత్ ఉంటుందన్నారు.. డిఓపి శివేంద్ర హనుమాన్ చేశాడని, అందులో తన వర్క్ గురించి అందరూ గొప్పగా చెబుతున్నారని అన్నారు.. మా సినిమాలో కూడా చాలా చక్కటి వర్క్‌చేశాడని అన్నారు. నరేష్‌తో పనిచేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. తనను చేసిన సీన్స్, డ్యాన్సులు, యాక్షన్ అద్భుతంగా ఉన్నాయన్నారు.



సెకండాఫ్‌లో తమ ఎమోషన్ పండించకపోతే క్లైమాక్స్ ఉండేది కాదని అన్నారు. రాజ్‌తరుణ్ కూడ చక్కని నటన కనబరిచాడని అన్నారు. మిర్నా, రుక్సర్, షబ్బీర్, రావు రమేష్‌గారు,. నాజర్ గారు అందరూ చక్కని పాత్రల్లో ఒదిగి పోయారన్నారు.. ఆషికాకి ప్రత్యేకంగా థాంక్స్ చెప్పాలన్నారు. అలాంటి పాత్ర చేయటం అంత సులువు కాదన్నారు. తన పాత్ర లోని రెండు లేయర్స్‌ను చాలా అద్భుతంగా చేసిందన్నారు. తనకి తెలుగులో చాలా మంచి కెరీర్ ఉంటుందని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విజయ్ బిన్ని మాట్లాడుతూ, నా సామిరంగను ఇంత గొప్పగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.. ఈసినిమాలో వింటేజ్ నాగార్జునగారిని చూపిస్తానని మాటిచ్చాను.. ఇపుడు ప్రేక్షకులు అభిమానుల స్పందన చూస్తుంటే.. చాలా ఆనందంగా ఉందన్నారు. మాట నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా హార్డ్‌వర్క్ చేసి సినిమాను తీశామన్నారు. మా కష్టానికి తగిన ప్రతిభను ప్రేక్షకుల నుంచి వస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. నన్ను దర్శకుడిగా ఎంచుకున్న నాగార్జున గారికి ధన్యవాదాలు అన్నారు.. నరేష్‌గారికి థాంక్స్ ఆయన సీన్స్ చూసి ప్రేక్షకులు థియేటర్లలో చాలా ఎమోషనల్ అవుతున్నారని అన్నారు.. ఆషికా రంగనాథ్ ఈసినిమాతో అందరి ఫోన్‌లో వాల్ పేపర్ అయిపోతారని అన్నారు.. ఈ సినిమా ఇంత స్పీడ్‌గా చేయటానికి , ఇంత గొప్ప క్వాలిటీతో రావటానికి కారణం మా నిర్మాత శ్రీనివాసగారు, పవన్‌గారికి ధన్యవాదాలు అన్నారు.. హీరో అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ బిన్ని, హీరోయిన్ ఆషికా రంగనాథ్, డిఓపి దాశరధి శివేంద్ర తదితరులు మాట్లాడారు.




స్టైలిష్‌కు మారుపేరుగా నిలిచింది అందాల తార శ్రుతిహాసన్.. హిందీ, తెలుగు, తమిళ, మలయాళభాషల్లో నటించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందింది.. ఇటీవల ఆమె డిఫరెంట్ డ్రెస్‌తో ప్రత్యేకమైన నలుపు చీరను ధరించి, దుపట్టాలాగా స్టేల్ ఏసి, ఆమె బన్ స్టైయిల్‌ను ఎంచుకున్న తీరు ఆకట్టుకుంటోంది... తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ఆమె ఫొటోలకు సూర్యాస్తమయాలు, చంద్ర ఆకాశం, రూమినేషన్‌లు అని క్యాప్షన్ పెట్టింది.. అద్భుతమైన రూపానికి క్రెడిట్ ఆమె స్టైలిష్ట్ నయన, అసిస్టెంట్ కాశిష్ సిన్హాకు చెందుతుందని అంటున్నారు.

# 'ఫైటర్' ట్రైలర్ రిలీజ్ డేట్

బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ హీరోగా దీపికా పడుకొనే హీరోయిన్‌గా బాలీవుడ్ యాక్షన్ చిత్రాల స్పెషలిస్టు దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ఫైటర్.. ఈచిత్రం కోసం బాలీవుడ్ ఆడియెన్స్ సహా యాక్షన్ మూవీ లవర్స్ కూడ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈచిత్రం ఇది వరకే టీజర్‌తో మంచి స్పందన అందుకుంది.. ఇపుడు ఈసినిమా మంచి అవైటెడ్ ట్రైలర్ కట్ పై అప్‌డేట్ బయటకు వచ్చింది.. మేకర్స్ ఈచిత్రం ట్రైలర్‌ను జనవరి 15న మధ్యాహ్నం 12 గంటలకు రిలీజ్ చేయటానికి ఫిక్స్ అయ్యారు. ప్రస్తుతానికి కేవలం హిందీ రిలీజ్‌కు మాత్రమే స్టిక్ అయి ఉండగా, పాన్‌ఇండియా రిలీజ్‌కు ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు.




# 'భలే ఉన్నాడే' ఫస్ట్‌లుక్ రిలీజ్

దర్శకుడిగా, నిర్మాతగా ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన డైరెక్టర్ మారుతి యూనిక్ కాన్సెప్ట్‌లతో విలక్షణమైన సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్‌తో పాన్‌ఇండియా చిత్రాన్ని రూపొందిస్తున్న ఆయన తన కొత్త ప్రొడక్షన్ వెంచర్‌ను అనౌన్స్‌చేశారు.. మారుతీ టీం ప్రోడక్ట్ సమర్పణలో రవికిరణ్ ఆర్ట్ స్ ప్రొడక్షన్ నెంబర్1గా ఎన్వీ కిరణ్ కుమార్ ఈచిత్రాన్ని నిర్మించనున్నారు.. విభిన్నమైన సబ్జెక్టుతో ఆకట్టుకుంటున్న యంగ్ హీరో రాజ్‌తరుణ్ ఈ హోల్స మ్ ఎంటర్‌టైనర్‌లో హీరోగా నటిస్తున్నారు. గీతా సుబ్రహ్మణ్యం, పెళ్లిగోల2, యుఅండ్ఐ హాలో వరల్డ్ లాంటి విజయవంతమైన వెబ్‌సిరీస్‌లను అందించిన జి.శివసాయి వ్ధన్ ఈచిత్రానికి దర్శకత్వం వహించనున్నారు.. అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స ఈచిత్రం



టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈసినిమాకు భలే ఉన్నాడే' అనే చక్కనటి టైటిల్ పెట్టారు... ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో రాజ్‌తరుణ్‌ను రాధగా ప్రజెంట్ చేశారు. ఫస్ట్‌లుక్ చాలా ఆసక్తికరంగా ఉంది. రాజ్‌తరుణ్ అందమైన చిరునవ్వుతో నడుస్తున్నపుడు బ్యాగ్రౌండ్‌లో పువ్వులు, అతని డ్రేసింగ్ యాక్సె సరీలు, మేకప్ వస్తువలు కన్పించటం క్యూరియాసిటీని పెంచింది.. ఫస్ట్‌లుక్ పోస్టర్ పాజిటివ్ వైబ్‌లను క్రియే ట్ చేస్తుంది.. కృష్ణ పాత్రలో మనీషా కందూ ్కర్ హీరోయిన్‌గా పరిచయం అవుతుండగా, లెజెండరీ ఫిల్మ్ మేకర్ సంగీతం శ్రీనివాస్ కీలకపాత్రలో కన్పించనున్నారు.. అభిరామి, అమ్ము అభిరామి , లీలా శాంసన్ ఇతర పాత్రల్లో నటించారు..మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నామని మేకర్స్ తెలిపారు.

# 'శ్రీశ్రీశ్రీ రాజవారు' రిలీజ్‌కు సన్నాహాలు

గుర్తుందా శీతాకాలం, రంగమార్తాండ చిత్రాల నిర్మాతగా చిత్రపరిశ్రమలో అందరికీ సుపరిచితమైన చింతపల్లి రామారావు వరుస సినిమాలు నిర్మిస్తూ తెలుగు పరిశ్రమలో దూసుకెళ్తున్నారు. సంక్రాంతి నేపథ్యంలో అశేష ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మీడియాతో ముచ్చటించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. శ్రీవేదాక్షర మూవీస్ పతాకంపై ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ సోలో హీరోగా దర్శకుడు వేగేళ్ల సతీష్ కాంబినేషన్‌లో శ్రీశ్రీశ్రీ రాజావారు నిర్మిస్తున్నారు.. అదిరిపోయే మంచి కమర్షియల్ సినిమా అన్నారు.. ఈనెలలోనే తొలికాపీ సిద్ధం కాబోతోందన్నారు. అలాగే ఈ ఏడాదిలో కన్నడలో ఓ ప్రముఖ స్టార్‌తో భారీసినిమా చేస్తున్నామన్నారు.. అలాగే మరాఠీలో మరో సినిమా నిర్మించబోతున్నామని తెలిపారు. తెలుగులో ఓ స్టార్ హీరోతో ఈఏడాది ఎండింగ్‌లో ఓ భారీ సినిమా నిర్మించబోతున్నామని తెలిపారు నను ఎంత భారీ సినిమాలు చేసినా, మంచి కమర్షియల్ వాల్యూస్‌తో పాటు సమాజానికి మేలు చేసే అంశాలు ఉండేలా సినిమాలు నిర్మిస్తానని తెలిపారు. ఈ క్రమంలో ఏడాదికి మూడు సినిమాలు నిర్మించేలా ప్లాన్‌చేస్తున్నా న్నమన్నారు.



## నా ప్రజలకు సంక్రాతి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి...



హిరమండలం, జనవరి 14, ప్రభాతవార్త

పాత పట్నం నియోజకవర్గంలోని నా బీసిలు, నా మైనారిటీ ప్రజలు కు, నా ఎస్‌సిలు, నా ఎస్టీలు, నా ఓసి ప్రజలకు నా నాయకులకు, నా వైస్సార్సీపీ కార్యకర్తలకు, పేరు పేరు నా సంక్రాతి శుభాకాంక్షలు ఆదివారం పాత పట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పాతపట్నంలో మాట్లాడుతూ ప్రజలంతా ఘనంగా సంక్రాతి వేడుకలు జరుపుకోవాలని, సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కర్షకులు, కార్మికులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుచూ రానున్న అసెంబ్లీ ఎన్ని కల్లో మళ్ళీ ఎమ్మెల్యేగా పాత పట్నం నియోజకవర్గం లో నేను పోటీ చేస్తున్నను నా అభిమానులు అందరూ నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించి మళ్ళీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని సీఎంను చేయాలని పిలుపు నిచ్చారు.

## తెలుగు ప్రజానీకానికి పండగ శుభాకాంక్షలు : స్పీకర్ తమ్మినేని



ఆముదాలవలస, జనవరి 14, ప్రభాతవార్త

భోగి, మకర సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండగల శుభవేళ ప్రతీ ఇంట సిరి సంపదలు కలిగి ఆనందోత్సవాలతో వర్ధిల్లాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం ఆకాంశించారు. ఈ సందర్భంగా స్పీకర్ తెలుగు ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగలను ప్రతీ ఒక్కరూ మీ తల్లిదండ్రులతో, అన్నదమ్ములతో, అక్కచెల్లిల్లతో, కొడుకు కోడళ్ళతో, కూతురు అల్లుళ్లతో, పిల్లపాపలతో హాయిగా భోగభాగ్యలతో, సుఖ సంతోషాలతో, ఆనందముతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు సభాపతి తెలియజేశారు. ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రతీ ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, తెలుగింటి సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని కోరారు. ప్రతి ఇంటిలో సిరిసంపదలు కలగాలని అందరు ఆనందంగా ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గం ప్రజానీకానికి పేరు పేరునా భోగి సంక్రాతి, కనుమ శుభాకాంక్షలు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంను బలపరిచటం ద్వారా సాధ్యం అని స్పష్టం చేశారు. వైసీపీ సర్కార్ పాలనలో సంవత్సరం పొడుగునా ఏపీ ప్రజలు ఆనందోత్సవాల నడుమ జీవనం సాగిస్తున్న విషయాన్ని సభాపతి గుర్తు చేశారు.

## భారత ప్రధాని నరేంద్రుడి ప్రోత్సాహం అందరికీ లభిస్తుంది...

ఆముదాలవలస, జనవరి 14, ప్రభాతవార్త



సమాజంలో సగభాగమైన మహిళలు స్వయం సమృద్ధి సాధించే దిశగా నారీ సంకల్ప శక్తి కోసం, భారత ప్రధాని నరేంద్రుడి ప్రోత్సాహం అందరికీ లభిస్తుందని వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. ఆదివారం వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం లో భాగంగా గాజుల కొల్లివలస సర్పంచ్ ప్రతినిధి సుజాతాకూర్మారావ్ ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. మహిళా రైతు సంఘాలను ప్రోత్సహిస్తూ ప్రకృతి వ్యవసాయ విధానానికి అవసరమైన సహకారంలో భాగంగా చిరుధాన్యాల ఉత్పత్తికి ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఆహార ఉత్పత్తుల తయారీ సంస్థల స్థాపనకు అవసరమైన మిషనరీల కొనుగోలు నిమిత్తం 35 శాతం సబ్సిడీతో మహిళలకు వ్యక్తిగత రుణాలను నేషనల్ రూరల్ లైవ్లీవుడ్ మిషన్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ సూరపునాయుడు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. బిజెపి ప్రతినిధి రాజేష్ మాట్లాడుతూ ఉజ్వల భారత్, జలజీవన్ మిషన్ కార్యక్రమాలను వివరిస్తూ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం వివోఏ జయసుధాగురుమూర్తితో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగ్గులు పోటీలు

ఇచ్చాపురం, జనవరి14,ప్రభాత వార్త



బెళ్లుపడశివానందగిరిపై కనుమ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భోగి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలు కీలు మోహిని (ముడియా వీధి) నీలాపు రాజేశ్వరి (కంసాల వీధి) అంబటి ఇంద్రజ (రైల్వే స్టేషన్ రోడ్డు) బడియా సాయిశ్రీ (బెల్లుపడ) విజేతలుగా నిలిచారు. వీరికి ఆలయ అభివృద్ధి కమిటీ బహుమతులు అందజేశారు.



## కికెట్ టోర్నమెంట్ విజేత వైఆర్‌సిసి

ఇచ్చాపురం, జనవరి14, ప్రభాతవార్త

మండపల్లి, ఎం.తోటూరులో చితంబరేశ్వర క్రికెట్ అసోసియేషన్ టోర్నమెంట్‌లో ఫైనల్స్ జరిగాయి. విన్నర్స్‌గా వై.ఆర్.సీ.సీ టీం నిలిచింది. రన్నర్స్‌గా సీసీసీ టీం నిలిచింది. ఈ కార్యక్రమానికిడాక్టర్ ఉలాల కోదండరాం, దాసరి రాజు, కాళ్ల జైదేవ్, కాళ్ళ దిలీప్, సాలిన గాంధీ, దక్కత గోపి పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

## కొత్తగా త్వరితగతిన ఇల్లును మంజూరు చేయండి
### రాష్ట్ర హౌషింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ భోగి లత

వీరఘట్టం, జనవరి 14, ప్రభాతవార్త

స్వంత స్థలము ఉండి, అర్హులైన లబ్దిదారులను గుర్తించి కొత్తగా త్వరితగతిన ఇల్లును మంజూరు చేయాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.లక్ష్మి షా (ఐ.ఎ.ఎస్), ఆ సంస్థ రాష్ట్ర చైర్మన్ డి.దొరబాబులను రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ భోగి లత కోరారు. సోమవారం విజయవాడలోని తన భర్త వీరఘట్టం పిఏసిఎస్ డైరెక్టర్ భోగి మాణిక్య చంద్రశేఖర్(మణి)తో కలిసి వెళ్లి వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలో చలా వరకు ఇల్లు అవసరమై ఉన్నాయని వీటిని నిర్మించేందుకు అనుమతులు ఇవ్వాలని వారు వినతిపత్రంలో కోరారు. వీటివలన ఎంతోమంది నిరుపేదలకు గృహ వసతి కలుగుతుందని దీనివల్ల ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని వారన్నారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించి వీటిని మంజూరు చేసేందుకు చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఇప్పటికే అధికారులు అర్హులైన జాబితాలను తమకు అందించడం జరిగిందని వారు వారికి విన్నవించారు ఈ సందర్భంగా వీరఘట్టం మండలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాలవలస. విక్రాంత్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మణి, లత దంపతులను ఎండి, చైర్మన్‌లు ప్రత్యేకంగా సన్మానించారు.

## కోడి రామ్మూర్తి నాయుడు సొంతవీధిలో వర్ధంతి వేడుకలు

వీరఘట్టం, జనవరి 14, ప్రభాతవార్త



ప్రపంచ ప్రఖ్యాత గాంచిన మల్ల యోధుడు తను జన్మనిచ్చిన వీర ఘట్టానికే వన్నెతెచ్చిన కోడి రామ్మూర్తి నాయుడు వర్ధంతి వేడుకలను ఆదివారం ఆయన స్వంత గ్రామం వీరఘట్టంలోని తెలగ వీధిలో అత్యంత ఘనంగా జరుపుకొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో బిరుదులు, ఎన్నో విన్యాసాలతో తనదైన శైలిలో రాణించిన కోడి రామ్మూర్తి నాయుడు వీరఘట్టానికి ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చి అందరూ చూపు వీరఘట్టం వైపు ఉండేలా చేసిన మహానీయుడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడారు. ఆయన ప్రదర్శించిన విన్యాసాలకు ప్రపంచపు పఠములో వీరఘట్టానికి ఒక ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన సొంత వీధి తెలగ వీధిలో ఏర్పాటుచేసిన విగ్రహానికి పూలమాలువేసి నివాళులు అర్పించారు. వీరఘట్టం పట్టణ తెలుగుదేశం నాయకులు బల్ల హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దౌలూరు సత్యారావు, కోడి తాతబాబు, నడికట్ల వెంకటరమణ, పుప్పిల పురుష్, నల్లబిల్లి శ్రీహరి పూఋతి రాము తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు గ్రామాల్లో కోటి సంతకాలు సేకరణ

కోటబొమ్మాళి, జనవరి 14, ప్రభాతవార్త



అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ కోటబొమ్మాళి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గల సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ సిబ్బంది ఆదివారం గ్రామాల్లో కోటి సంతకాలు సేకరణ చేపట్టారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు, వేతనంలో సంఘం పించన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి 50సం.కు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలని తదితర డిమాండ్‌లును ప్రభుత్వం చెల్లించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

వీరఘట్టం, జనవరి 14, ప్రభాతవార్త



హైదరాబాద్‌కు చెందిన బద్రి విశాల్ పన్నాలాల్, అగర్వాల్ సేవాదళ్ వారి సహాయ సహకారాలతో మండలంలోని కత్తుల కవిటి గ్రామంలో ఆదివారం 500 దుప్పట్లు నిరుపేదలకు పంపిణీ చేశారు. ఎంతోమంది నిరుపేదలకు ఈ దుప్పట్లు పంపిణీతో ఎంతో ఆసరాగా నిలిచిందని సలికాలంతో అప్పట్లో ఎంత దానం ఉపయోగపడతాయని నిరుపేదల ఆనందం వ్యక్తం చేశారు అలాగే కత్తులు కమిటీ సేవా సొసైటీ ఆధ్వర్యంలో రోడ్డుకిరువైపులా సుమారు 100 మొక్కలను నాటి తమ సేవా నిరతిని చాటుకున్నారు గ్రామంలో నిరుపేదలకు అండగా ఉండి పలు సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కొనసాగిస్తామని సొసైటీ యాజమాన్యం పేర్కొంది సేవా సొసైటీ ఆధ్వర్యంలో జరిగినా ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రతినిధి జంపు ఉమామహేశ్వరరావు, సర్పంచ్ ప్రతినిధి గేదెలు సుదర్శన్ రావు, ఎంపీటీసీ ప్రతినిధి కొత్తవలస మనోజ్, సొసైటీ అధ్యక్షులు వంజరాపు శ్రీధర్, దనుకొండ ఉదయ్ కుమార్, రౌతు సునీల్ కుమార్, మునగపాక శ్రీనివాసరావు, రౌతు ఋషికేశ్వరావు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతిలో పేకాట జోరు
### -పేకాట రాయుళ్లకు సహకరిస్తున్న కొందరు పోలీసులు

సంతబొమ్మాళి, జనవరి 14, ప్రభాతవార్త

మండలంలో అన్ని గ్రామాలలో సంక్రాంతి సందర్భంగా జోరుగా పేకాట దందా నడుస్తోంది. ముఖ్యంగా భావనపాడు శెలగపేట, నౌపడ, సీతానగరం, మూలపేట, దండుగోపాలపురం సంతబొమ్మాళి, బోరుభద్ర, మేఘవరం లక్కివలస తదితర అన్ని గ్రామాలలో పోలీసుల కనుసన్నాలలో లక్షాలాది రూపాయల ఆట సాగుతున్నట్లు తెలుస్తోంది. జూదరులు గ్రామ పొలిమేర ప్రాంతాల లో ఆడుతున్నప్పటికీ కొంతమంది పోలీసులు మామూలు తీసుకొని వారికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ముందుగానే సమాచారం చేరవేసి అడపాదడపా దాడులు నిర్వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. రెండు రోజుల క్రితం భావనపాడు, శెలగపేట గ్రామాలలో పేకాట శిబిరాలపై నౌపడ పోలీసులు దాడులు నిర్వహించి దొరికిన వారిని కాసులకు కక్కుర్తి పడి కేసులు నమోదు చేయలేదని ఆరోపణ బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇటీవల ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వచ్చి మండలంలో దాడులు నిర్వహించి వడ్డితాండ్రలో ఐదుగురు పేకాట రాయుళ్ళలను పట్టుకున్నారంటే స్థానిక పోలీసుల పనితీరు అర్థం పడుతోంది. ఏదేమైనా పేకాటరాళ్ళ తో పోలీసులకు పండగ వచ్చినట్టుంది. అలాగే మండలంలో కొంతమంది పోలీసులు కొన్ని చోట్ల అవినీతి అక్రమాలకు పాల్పడడం వలన మండలంలో ఎక్కడికక్కడ విచ్చలవిడిగా పేకాట శిబిరాలు నిర్వహణ జోరుగా కొనసాగుతున్నట్లు సమాచారం. సంక్రాంతి ప్రారంభంలోని పగలు రాత్రి తేడా లేకుండా ఎక్కువగా లోపల బయట రమ్మీ, సీక్వెన్స్ వంటి పేకాట ఆటలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రకటనల్లో పోలీసులు మాత్రం సంక్రాంతి సందర్భంగా ఎవరైనా పేకాటలు నిర్వహించిన, కోడిపందాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామానడం కొసమెరుపు. ఇప్పటికైనా పోలీసులు నిఘా పెట్టి పేకాట శిబిరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పేదలకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ



కోటబొమ్మాళి, జనవరి 14, ప్రభాతవార్త

మండలంలోగల శ్రీజగన్నాధపురం సర్పంచ్ నూక సత్యరాజు తల్లిదండ్రులు జ్ఞాపకార్థం పేదలకు, వృద్దులకు ఆదివారం దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 150 మందికి సంక్రాంతిని పురస్కరించుకొని చీరలు, పంచెలు, దుప్పట్లుతో పాటు కొంత నగదును, భోజనం పంపిణీ చేశారు. ప్రతి యేటా బోగిపండగనాడు తనవంతు సహాయంగా చీరలు, దుప్పట్లు పేదలకు పంపిణీ చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు.

## గ్రామాల్లో ఘనంగా భోగి మంటలు



కోటబొమ్మాళి, జనవరి 14, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం బోగి మంటలు వెలుతురులతో గ్రామాలు కళకళలాడాయి. ఈ పండుగ నాడు తెల్లవారు జామునే యువకులు, పెద్దలు కలసి వీధుల్లో బోగిమంటలు వేశారు. యువకులు ఈ పండుగ కోసం గత వారం రోజులు ముందుగానే కట్టెలు, పిడకలు సేకరించి, ఈ భోగిమంటలో వేశారు. మహిళల్కెతే ఉదయాన్నే తలస్నానం చేసి కొత్తబట్టలు ధరించి బోగి దండలను మంటలో వేసి భక్తి శ్రద్ధలతో నమస్కరిస్తారు. మండలంలో గల ఊడికలపాడు, కోటబొమ్మాళి, దంత, కురుడు, హరిశ్చంద్రపురం, లఖందిడ్డి, గంగరాం, యలమంచలి, పాకివలస, శ్రీజగన్నాధపురం, నిమ్మాడ, తిలారు తదితర గ్రామాల్లో ఘనంగా బోగి పండుగ నిర్వహించారు. అలాగే స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో ఆలయకార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ ఆద్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భోగి మంటలు, మగ్గులు వేసి సందడిగా గడిపారు.

## చేతకాని సీఎంను బంగాళఖాతంలో కలిపేద్దాం...
### భోగి మంటలలో జీవోలు దగ్ధం - రాష్టానికి ఈ భోగితో పీడవదలాలి
### సంక్రాంతి సంబరాల్లో అబ్బాయ్, బాబాయ్‌లు



కోటబొమ్మాళి, జనవరి 14, ప్రభాతవార్త

నాలుగున్నరేళ్లుగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని బంగాళ ఖాతంలో కలిపేయాలని రాష్ట్ర టిడిపి అద్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడులు అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయ అవరణలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబరాల్లో పాల్గొన్న అబ్బాయ్‌బాబాయ్‌లు ముందుగా భోగి మంటలను వెలిగించి అందులో ప్రభుత్వం విడుదల చేసిన లోపభూయిష్టంగా ఉన్న భూహక్కు చట్టపథకం, అంగన్వాడీలపై ఎస్మా వంటి పలు జీవోలను భోగి మండలో వేసి దగ్ధంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి 2019లో జరిగిన ఎన్నికల మ్యాన్‌పెస్టోలో ఇచ్చిన హమీలను ఏ ఒక్కటి నెరవేర్చకపోగా వాటి కోసం ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, ఎస్మా ప్రయోగం వంటి జీవోలను విడుదల చేయటం వంటి అనిచివేచే కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా అన్ని వర్గాల ప్రజలు ఆందోళన బాట పడుతూ తిరుగుబాటు చేస్తున్నారని, ఇంతటి నీచమైన పాలకులను తాము ఎన్నడు చూడలేదన్నారు. ఈ ముఖ్యమంత్రి రేపు రానున్న ఎన్నికల్లో అభ్యార్దుల ఎంపికలో సైతం విఫలమయ్యాడని అందుకే పార్టీకి నమ్ముకున్న లాంటి సొంత ఎమ్మెల్యేలు సైతం తలోదారి పడుతున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రజావ్యతిరేక విధానాలతో ఇష్టారాజ్యాంగ తమ సొంత ప్రయోజనాలకే చేపడుతున్న కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజలు అతలాకుతలం అవుతున్నారని అందుకోసం అన్ని వర్గాల ప్రజలు నడుంబిగించి టిడిపి, జనసేన ఉమ్మడిగా కలిసి పని చేసి ప్రజలకు వెలుగునిద్దామని అందుకోసమే నేటి ఈ భోగి ద్వారా అందరికి పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ కణితి కిరణ్‌కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, బగాది శేషు, జీరు భీమారావు, పినకాన అంజయ్‌కుమార్, టెక్కలి తెలుగుమహిళ అధ్యక్షులు పూజారి శెలజ, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, ఎల్ఎల్ నాయుడు, కర్రి అప్పారావు, బాడాన రమణమ్మ, గొండు లక్ష్మణరావు, పట్ట సింహాచలం, సాసుమంతు అనందరావు, హనుమంతు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## భోగి పిడకలతో గాలి శుద్ధి



రేగిడి, జనవరి 14, ప్రభాతవార్త

భోగి మంటలో పేడపిడకలు వేయడం ద్వారా గాలిలో శుద్ధి ఏర్పడునని, అగ్నిదేవునికి ఆరాధించినట్లవుతుందని, వాయుదేవునికి గౌరవించడమేనని, ఖండ్యాం శ్రీ విద్యాపీఠం వ్యవస్థాపకులు సహస్ర చండి మహా యజ్ఞ బిరుదాంకితలు అంపోలు రుద్ర కోటేశ్వర శర్మ అన్నారు. భోగిమంట వద్ద పేడపిడకల ప్రాధాన్యత గూర్చి ఆయన మాట్లాడుతూ సూర్యుడు మకరరాశిలోకి సంక్రమణం అనే ప్రవేశాన్ని పురస్కరించుకుని మకర సంక్రాంతిగా పిలుచుకుంటున్నామని, సంక్రాంతికి ముందురోజు ఒక సాంప్రదాయకంగా ఈ భోగిమంటలు వేస్తున్నామని అన్నారు. దక్షిణాయనంలో మనం ఎదుర్కొనే కష్టాలను ఈ భోగిమంటకు ఆహుతినిచ్చి, సౌఖ్యానికి పరమార్థమైన భగ్గి ని ఆహ్వానించడంతో ఈ మంటకు భోగి మంట అని పిలుచుకుంటున్నామని బ్రహ్మశ్రీ రుద్ర కోటేశ్వర శర్మ అన్నారు. పేడ కలిసిన మంట వలన గాలిలో ప్రాణవాయువు విడుదలౌతుందని, సూక్ష్మక్రిములు నశిస్తాయని, చలికాలపు శ్వాస సంబంధిత వ్యాధులను నిర్మూలించేలా ఈ భోగి మంట ఔషదంలా పనిచేస్తుందని అన్నారు. రావి, మామిడి, మేడి వంటి చెట్ల కలపను ఈ పేడపిడకలతో పాటు భోగి మంటలో వేయడం ద్వారా లభించే ఆ వెచ్చదనంవలన శరీరంలో డెబ్బది రెండు వేల నాడులు పరిశుభ్రత పొందునని, మానసిక వికాసానికి దోహదపడునని అన్నారు. శ్రీరంగనాథస్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందే సందర్భానికి సూచికగా ఈ భోగి పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. శ్రీకృష్ణుడు ఇంద్రునికి గుణపాఠం నేర్పే సందర్భంగా గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన రోజు కూడా ఈ భోగి పండుగ రోజేనని ఆయన గుర్తుచేసారు. శాపవశంగా బసవన్నను భువికి పంపీ, రైతుల పాలిట దైవంగా కొలిచే నేపథ్యంలో ఆ ఆవుపేడ పిడకలు ప్రాధాన్యం సంతరించుకున్నాయని అన్నారు. శ్రీవిష్ణువు పాతాళానికి తొక్కి బలిచక్రవర్తిని పాతాళరాజుగా మార్చిననూ, ప్రతి సంక్రాంతికీ ముందు రోజు భూమిపైకి వచ్చి ప్రజలను సమస్త జీవకోటినీ ఆశీర్వదించాలని కోరడంతో బలిచక్రవర్తిని స్వాగతిస్తూ ఈ భోగి మంట ఆచారం మనమంతా పాటిస్తున్నామని వివరించారు. తరతరాలుగా భోగిపిడకలను భోగి మంటల్లో వేయుటను ఒక పూజ్యభావంతో కొలుచుకుంటున్నామని అన్నారు. వీరితోపాటు మకర కుండల బిరుదాన్నికితులు రాంప్రసాద్ శర్మ, రుద్ర కోటేశ్వర శర్మ శిష్య బృందం తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి



జలుమూరు, జనవరి 14, ప్రభాతవార్త

మండలంలోని తిలారు రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళా మృతి చెందిందని జిఆర్‌పి ఎస్సై ఎస్ కే షరీఫ్ తెలిపారు. ఆమెకు కుడిచేతి పైన మహాలక్ష్మి అని పచ్చబొట్టు ఉన్నదని పేర్కొన్నారు. మృతదేహాన్ని గుర్తించిన వారు పోలీసులను సంప్రదించాలని ఎస్సై సూచించారు.

## రాజాం నియోజకవర్గాన్ని అభివృద్ధి అందించడమే నా లక్ష్యం: తలే రాజేష్

రాజాం, జనవరి 14, ప్రభాతవార్త



రాజాం వైఎస్సార్సీపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పత్రికా సమావేశంలో రాజేష్ మాట్లాడుతూ రాజాం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని తెలిపారు. రాజాం నియోజకవర్గ ప్రజలుకు సేవ చేయడానికి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటారని ఈ సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా రాజం రోడ్లు విషయంలో ప్రజలు చాలా ఏళ్లుగా అనేక ఇబ్బందుల పడ్డారని గుర్తు చేస్తూ, ఇకనుండి ఈ సమస్య త్వరలో నెరవేరబోతుందని, ముక్తకంఠంతో చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, ఎన్నికష్టాలు ఎదురైన అన్ని విధాలుగా సహకరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రత్యేకంగా రాజాం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి వహించి అన్ని విధాలుగా ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. రాజాం నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం: మాజీ మంత్రి కోండ్రు

రాజం, జనవరి 14, ప్రభాతవార్త



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆదివారం రాజాం తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం అయ్యిందని మండిపడ్డారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి సీఐడీను అడ్డం పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర తెదేపా నేతలపై పెట్టిన కేసుల్లో సీఐడీ చార్జ్ షీటు నేటికీ ఎందుకు వేయలేక పోయారని ప్రశ్నించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒత్తిడితో పెట్టిన అక్రమ కేసులు వల్ల చార్జ్ షీట్ వేయలేకపోయారన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.మరో 90 రోజుల్లో వైసీపీని పూర్తిగా ప్రజలు తరిమికొట్టే రోజు లు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కేవలం అక్రమకేసులు దాడులతో రాష్ట్రాన్ని పరిపాలన చేస్తూ అభివృద్ధి సంక్షేమంను భూస్థాపితం చేసిన జగన్‌మోహన్ రెడ్డికి భవిష్యత్తులో పతనం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాశరావు, కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, గురవాన నారాయణ రావు, గట్టి భాను, టంకాల కన్నం నాయుడు, దుప్పల పూడి శ్రీను, మరిపి జగన్ మోహన్‌రావు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జనసేన, తెలుగుదేశం పార్టీల ఆత్మీయ సమ్మేళనం....

నరసన్నపేట, జనవరి 14, ప్రభాతవార్త



నరసన్నపేట నియోజక వర్గం జనసేన పార్టీ కేంద్ర కార్యలయంలో జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణ తదితర విషయాలను చర్చించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ సమన్వయకర్త బలగ ప్రవీణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త బగ్గు రమణమూర్తిని సాలువా కప్పి సన్మానించారు. జనాసేన పార్టీ పీఓసి బలగ ప్రవీణ్ కుమార్, ఆ పార్టీ ముఖ్య నాయకులు రుక్కు.శ్రీరామ మూర్తి, గోవిందరావు, ఉమ మహేష్, సంతోష్, మండల నాయకులు, జన సైనికులు, వీర మహిలలు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి, ఆ పార్టీ నాయకులు శిమ్మ చంద్ర శేకర్, గొద్దు చిట్టిబాబు, జామి.వెంకట రమణ, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయంతోనే మానవునికి మనుగడ
### పల్సస్ సీఈవో గేదెల శ్రీను -పెద్దపేటలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



బూర్జ, జనవరి 14, ప్రభాతవార్త

వ్యవసాయంతోనే మానవునికి మనుగడ సాధ్యపడుతుందని పల్సస్ గ్రూప్ సీఈవో గేదెల శ్రీనుబాబు అన్నారు. మండలంలోని పెద్దపేట గ్రామంలో మాజీ జెడ్పిటిసి ఆనేపు రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పెద్ద పేట గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలతో వారు సంక్రాంతి నాటి సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా శ్రినుబాబు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉద్యోగమే పురుష లక్షణం అనేది పూర్వపు సామెతని, ప్రస్తుతం వ్యవసాయ రంగంలో నే ప్రతి ఒక్కరు దృష్టిసారించి రాణించాలని ఆయన కోరారు ఇప్పటికే 50 లక్షల మంది మేధావులు ఉన్నత విద్యావంతులు పట్టభద్రులు ఆంధ్రప్రదేశ్ నుండి వలస వెళ్లిపోయారాన్నారు. ఆ పరిస్థితి లేకుండా మన రాష్ట్రంలోనే ప్రతి నిరుద్యోగి యువత ఉద్యోగాలు పొందే విధంగా సన్నాహాలు చేస్తున్నామన్నారు. రాబోయే ఐదేళ్లలో వంద బిల్లు లక్ష్యంతో గణణీయమైన వృద్ధుని సాధించి ఐదువేల బిలియన్ భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ పాత్ర పోషించ నుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు డిసిసిబి అధ్యక్షుడు డోల జగన్మోహన్, తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు సురంగ మోహన్ రావు, సీనియర్ అడ్వకేట్ రాజశేఖర్, తూర్పు కాపు ఉద్యోగ సంఘాల నాయకుడు వై.రమణ నాయుడు, ప్రెసిడెంట్ ఏఈ కవితయ్య, జిల్లా ప్లాస్కోప్ అధ్యక్షుడు శేషపు జోగి నాయుడు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘాల చైర్మన్ రౌతు గోపి, స్థానిక నాయకులు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముందు పిల్లలు ప్రదర్శించిన నృత్యాలు, నాటకాలు, పలువునాకట్టుకున్నాయి. పెద్ద పేటలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.

## తిమడాములో 38 తులాలు బంగారం చోరీ

జలుమూరు, జనవరి 14, ప్రభాతవార్త



మండలంలోని లింగ నాయుడుపేట అల్లుడు ఇంటిలో ఉన్న ఫిర్యాది భార్య బరాటం ప్రసాదరావు ఎస్‌ఓ లేటు సత్యనారాయణ ఫిర్యాదు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పుడప్పుడు తిమడాము గ్రామము వచ్చి ఇల్లు శుభ్రము చేసుకొని వెళ్లినట్లు ఆమె తెలిపారు. ఈనెల 2న ఫిర్యాదు భార్య ఇల్లు శుభ్రం చేసుకుని ఇంటికి తాళాలు వేసి లింగన్నాయుడుపేట గ్రామం వెళ్లినట్లు తెలిపారు. 14న ఉదయం 9 గంటల సమయమున తిమడామ గ్రామం ఫిర్యాదు ఇంటికి వెళ్లి చూడగా పెరటి తలుపులు చూడగా అడ్డుగెడ తీసివేసి తాళం బద్దలు కొట్టి బీరువా అందులోని 38 తులాల బంగారము 6 కేజీల 5 గ్రాముల వెండి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసి వెళ్లినట్లు తెలిపారు. ఈ కేసును స్థానిక ఎస్సై పారినాయుడు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




# టి20ల్లో కెప్టెన్ రోహిత్ రికార్డ్!

**ఇండోర్:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ టి20 క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా గుర్తింపుసాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో ఇండోర్‌వేదికగా జరుగుతున్న రెండో టి20లో హిట్‌మ్యాన్ ఈ ఫీట్‌సాధించాడు. 2007లో భారత్ తరపున అంతర్జాతీయ టి20లత్లోకి అరంగేట్రంచేసిన హిట్‌మ్యాన్ తాజా మ్యాచ్‌తో 150 టి20 మ్యాచ్‌ల మైలురాయిని అందుకున్నాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక మ్యాచ్‌లు ఆడినప్లేయర్లలో రోహిత్‌శర్మ తర్వాత ఐర్లాండ్‌ప్లేయర్ స్టిర్లింగ్ ఉన్నాడు. ఇప్పటివరకూ స్టిర్లింగ్ 134 మ్యాచ్‌లు ఆడగా మరోఐర్లాండ్ ప్లేయర్ డాకర్లల్ 128 మ్యాచ్‌లు పాకిస్థాన్ బ్యాటర్ షోయబ్ మాలిక్ 124, న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్తిల్ 122 తర్వాత స్థానాల్లో ఉన్నారు. 2010లోనే అంతర్జాతీయ టి20ల్లోకి అరంగేట్రంచేసిన కోహ్లి ఇప్పటివరకూ 116 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ 44 పరుగులుచేస్తే టి20ల్లో అత్యధిక పరుగులుసాధించిన టీమిండియా కెప్టెన్‌గా రికార్డుసాధిస్తాడు. మరో 147పరుగులుచేస్తే టి20ల్లో నాలుగువేల పరుగులు మార్క్‌ను అందుకున్న రెండో భారత ప్లేయర్‌గా నిలిచాడు. ఇప్పటివరకూ కోహ్లి మాత్రమే ఈ ఘనత సాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తోజరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్‌చేస్తే టి20ల్లో విజయవంతమైన కెప్టెన్‌గా రోహిత్ రికార్డు సాధిస్తాడు.

# క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఆరోన్‌ఫించ్



**సిడ్నీ:** ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ తన కెరీర్‌లో చివరి బిగ్‌బాష్ లీగ్ మ్యాచ్ ముగించాడు. 2022లతో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఆరోన్‌ఫించ్ తాజాగా క్రికెట్ ఆటకే వీడ్కోలు చెప్పాడు. బిగ్‌బాష్ లీగ్ ప్రారంభం అయినప్పటినుంచి గత 13 సీజన్లుగా మెల్‌బోర్న్ రెనెగేడ్స్‌జట్టుకు ఆడాడు. ముందురోజు మెల్‌బోర్న్ రెనెగేడ్స్, మెల్‌బోర్న్ స్టార్స్ జటమల్ధ్య జరిగిన మ్యాచ్ పించ్‌కెరీర్‌లో చివరిమ్యాచ్.దీనితో రెనెగేడ్స్ యాజమాన్యం పించ్‌కు ఘన వీడ్కోలు పలికింది. పించ్ తన ప్రొఫెషనల్‌క్రికెట్‌కు వీడ్కోలు పలికితే మేనేజ్‌మెంట్ ఆతడి జెర్సీకి కూడా రిటైర్మెంట్‌ప్రకటించింది. ఇక ఫించ్ ధరించే ఐదోన ఎంబరు జెర్సీని గ్యాలరీలో ప్రదర్శిస్తామని వెల్లడించింది. బిగ్‌బాష్ లీగ్ చరిత్రలో ఒక ఆటగాడిజెర్సీని మరెవ్వరికీ కేటాయించకపోవడం అనేది ఇదే తొలిసారి. ఫించ్ చివరిమ్యాచ్ సందర్భంగా మెల్‌బోర్న్‌లోని డాక్‌ల్యాండ్స్ స్టేడియాన్ని జెర్సీ రంగు అయిన ఎరుపురంగులోకి మార్చేసింది. చివరిసారిగా ఎంట్రీ సందర్భంగా గ్రౌండ్‌లో విస్తృత ఏర్పాట్లుచేసింది. అయితే తన చివరిమ్యాచ్‌లో ఫించ్ డకౌట్ అయ్యాడు. మూడు బంతులు ఆడి ఒక్క పరుగు చేయకుండానే పెవిలియన్ చేరాడు. మ్యాచ్ తర్వాత ఫిచ్ భావోద్వేగానికి లోనయ్యాడు. కొత్తతరం క్రికెటర్లకు అవకాశాలు ఇవ్వాల్సిన టైమ్ వచినచందని, మెల్‌బోర్న్ రెనెగేడ్స్ జట్టుభద్రమైన చేతుల్లో ఉందని అన్నాడు.

# ఫైనల్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి

**కౌలాలంపూర్:** మలేసియా ఓపెన్ 2024 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకీరరెడ్డి, చిరాగ్‌శెట్టిల పోరాటం ఫైనల్‌లో ముగిసింది. అనుకోని తప్పిదాలతో ఫైనల్‌మ్యాచ్‌లో ఓడిన భారత ద్వయం తృటిలో టైటిల్ వదిలేసుకుని రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచినచంది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో భారత ద్వయం 21-9, 18-21, 17-21 తేడాతో చైనాజ ఓడీ లింగ్‌వు కెంగ్ వాంగ్‌చాంగ్ చేతిలో ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌లో తొలిసెట్‌ను గెలుచుకుని జోరుచూపించిన భారత ద్వయం అనూహ్యంగా



చివరిరెండుసెట్లలో ఓటమి పాలయింది. తొలిసెట్‌లోనే భారత ద్వయం ఆధిపత్యం చెలాయించింది. సూపర్‌గేమ్ ప్లాన్‌తోవచ్చిన సాత్విక్ చిరాగ్‌చైనా జోడీ బలహీనతలపై దెబ్బకొడుతూ పాయింట్లు సాధించారు. పదేపదే ప్రత్యర్థి శరీరాలపై దాడిచేసిన భారత జోడీ వారు తప్పిదాలుచేసేలా ఒత్తిడి తెచినచంది. దాంతో భారత్ ద్వయం 21-9తో తొలిసెట్ సాధించింది. రెండోసెట్‌లో చైనాజోడీ నేలకు కొట్టిన బంతిలాగా పుంజుకుంది. భారత ఆటగాళ్ల బలహీనతలను టార్గెట్‌చేస్తూ పాయింట్లు సాధించింది. సెకండ్‌సెట్ ఫస్టాఫ్ ముగిసేసరికి చైనా జోడీ 11-6తో భారీ ఆధిక్యం సాధించింది. ఈక్రమంలో వరుసపాయింట్స్‌సాధించిన భారత్ ద్వయం ఆధిక్యాన్ని 14-12కు తగ్గించింది. ఇక్కడినుంచి మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఇరుదేశాల జట్లు నువ్వానేనా అన్నట్లు ఆటను కొనసాగించారు. దాంతో ఒక్కో పాయింట్‌తో మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. దాంతో చైనా ఆధికన్యం 19-18వరకూ ఒక్కపాయింట్‌గానే మారింది. ఈపరిస్థితుల్లో చైనా జోడీలో పట్టుదలమరింతపెరిగి వరుసగా రెండుపాయింట్లు సాధించి 21-18తో సెట్‌ను కైవసంచేసుకుంది. ఇక డిసైడర్ సెట్‌లో కూడా ఇరుదేశాల ఆటగాళ్ల హోరాహోరీ తలపడ్డారు. చైనా జోడీ 21-17తో మూడోసెట్ గెలవడంతో మ్యాచ్‌ను టైటిల్‌ను గెలుచుకుంది.

# ఐపిఎల్‌కోసమే ఇషాన్‌కిషన్ డ్రామాలు

## పాక్ మాజీ క్రికెటర్ కమ్రాన్ చురకలు



**ముంబయి:** టీమిండియా యువ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్ ఐపిఎల్‌కోసమే డ్రామాలడుతున్నాడని పాక్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ చురకలు వేసాడు. కెరీర్‌ప్రారంభంలోనే ఇషాన్‌కు మానసిక అలసట ఏమిటి అని ప్రశ్నించాడు. ఐపిఎల్ 2024లో ఫ్రెష్‌గా బరిలోకి దిగేందుకు ఆతడు మానసిక అలసట పేరిట డ్రామాలు ఆడుతున్నాడని విమర్శించాడు. అంతర్జాతీయక్రికెట్‌కంటే ఆతనికి ఐపిఎల్ ఎక్కువైందని మండిపడ్డాడు. మానసికంగా అలిసిపోయానని తనకు విశ్రాంతికావాలని దక్షిణాఫ్రికా పర్యటననుంచి ఇషాన్ కిషన్ తప్పుకున్నాడు. మిత్రులతో దుబాయ్‌లో చిల్ అయిన ఇషాన్ ఎలాంటి అనుమతిలేకుండా కౌన్‌బనేగా కరోడ్‌పతిలో పాల్గొనడం కూడా విమర్శలు ఎదుర్కొన్నాడు. ఇండియా ఆఫ్ఘన్ సిరీస్‌కు కూడా దూరంగా ఉన్నాడు. దేశవాళీ క్రికెట్‌కూడా ఆడటంలేదు. దీనితో ఇంగ్లండ్‌సిరీస్‌కు ఇషాన్‌ను పక్కనపెట్టారు. ఆతనిస్థానంలో ధ్రువ్ జురెల్‌కు ఛాన్స్ ఇచ్చారు. ఈక్రమంలోనే పాక్‌క్రికెటర్ ఇషాన్ నాటకాలు ఆడుతున్నాడని విమర్శించాడు. కెరీర్‌లో6 ఉన్న ఆటగాడు మానసిక అలసటకు గురికావడం ఏంటో నాకు అర్థం కావడంలేదని, భారత జట్టులోరోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి, జస్‌ప్రీత్‌బుమ్రా కూడా మానసిక అలసటకు గురవుతున్నారని ఐపిఎల్‌తోపాటు అంతర్జాతీయ క్రికెట్‌కూడా ఆడుతున్నారని గుర్తుచేసాడు. కానీ వారుఎప్పుడూ మానసిక అలసటతో విశ్రాంతి తీసుకోలేదని అన్నాడు. ఐపిఎల్‌కోసమే కిషన్ బ్రేక్ తీసుకున్నట్లు అనుమానంగా ఉందని భారత్ జట్టుకంటే ఐపిఎల్ ఆడటమే ఆతడు గొప్పగా భావిస్తున్నాడనిపిస్తోందని చురకలువేసాడు.



# జొకోవిచ్‌కు గట్టిపోటీ ఇచ్చిన టీనేజర్ ప్రిజిమిక్

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగినప్రపంచనెంబర్‌వన్ సీడ్ నొవాక్ జొకోవిచ్‌కు తొలి రౌండ్‌లోనే గట్టిపోటీ ఎదురయింది. క్రోయేషియాకుచెందిన 18 ఏండ్ల కుర్రాడు డినో ఫ్రిజిమక్ సెర్బియా ఆటగాడికి అంత ఈజీగా లొంగలేదు. మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత రాడ్ లీవర్‌ఎరీనాలో ఆదివారంజరిగిన పురుషుల తొలిరౌండ్ మ్యాచ్‌లో జకోవిచ్ 6-2, 6-7. 6-3,6-4 తేడాతోఫ్రిజిమిక్‌ను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు.

తొలతిసెట్ ఓడిపోయిన తర్వాత క్రోయేషియా కుర్రాడు పుంజుకని అద్భుతపోరాటపటిమతో రెండోసెట్‌ను సొంతంచేసుకోవడంతోపాటు తర్వాతకూడా జోకోను పరుగులుపెట్టించాడు. జోకో గెలిచినా ప్రిజిమిక్ పోరాటం ఫ్యాన్స్‌ను కట్టిపడేసింది. సుమారు నాలుగు గంటలపాటు ఈ మ్యాచ్ కొనసాగింది. 25వ గ్రాండ్‌స్లామ్‌టైటిల్‌పై కన్నేసిన జోకో టెన్నిస్‌లో అరంగేట్రం చేసేనాటికిఫ్రిజిమిక్ పుట్టలేదు. 2005లోజోకోగ్రాండ్ స్లామ్‌టోర్నీల్లో తొలిమ్యాచ్ ఆడాడు.

అప్పటికి డినో వయసు సరిగ్గా ఏడునెలలు మాత్రమే. తన అనుభవం కంటే తక్కువ వయసున్న కుర్రాడితో ఆడిన జోకో తొలిరౌండ్‌లో అందరూ అనుకున్నట్లే దూకుడుగా ఆడాడు. కానీ రెండో రౌండ్‌లో ప్రిజిమిక్ పుంజుకుని జోకోకు షాక్ ఇచ్చాడు. మ్యాచ్‌ముగిసిన తర్వాత జోకో ప్రిజిమిక్‌పై ప్రశంసలు కురిపించాడు. ప్రిజిమిక్‌కు ఇదే గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ కావడం గమనార్హం.




# ప్రామాణిక తగ్గింపులపై బడ్జెట్ కసరత్తులు

**న్యూఢిల్లీ, జనవరి 14:** ప్రతిసారీ బడ్జెట్‌లో ఆదా యపు పన్ను తగ్గింపుపై జీతాల వర్గం ఎన్నో ఆశలు పెట్టుకుని, ఎన్నికల సంవత్సరం కాగానే అంచనాలు మరింతగా పెరుగుతాయి. జీతం పొందిన తరగతికి ఆదాయపు పన్నులో అతిపెద్ద ఉపశమనం స్టాండర్డ్ డిడక్షన్. ఇందులో చివరి మార్పును 2019 మధ్యంతర బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ చేశారు. ఇప్పుడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 1 ఫిబ్రవరి 2024న మధ్యంతర బడ్జెట్‌ను సమ ర్పించబోతున్నప్పుడు, ఆమె జీతాలు తీసుకునే వర్గాల వారికి ఈ ఉపశమనాన్ని పెంచుతారా? లేదా అన్నది చూడాలి. జీతం పొందిన వ్యక్తులు స్టాండర్డ్ డిడక్షన్ ప్రయోజనం పొందుతారు. ప్రస్తుతం దీని పరిమితి రూ.50వేలు. ఇప్పుడు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే పన్ను చెల్లింపుదారులకు కూడా ఉంది. ప్రజలు ఎలాంటి రుజువు లేకుండా తమ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం నుండి స్టాండర్డ్ డిడక్షన్ క్లెయిమ్ చేసుకోవచ్చు. కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షల వరకు ఆదాయంపై 'జీరో టాక్స్'. వాస్తవంగా రూ.7.5 లక్షల వరకు ఆదాయాన్ని పన్ను రహితంగా చేస్తుంది. ఇందిరా గాంధీతో అనుబంధం స్టాండర్డ్ డిడక్షన్‌కి మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో కూడా సంబంధం ఉంది. ఆమె ప్రభుత్వ హయాంలో 1974 బడ్జెట్‌లో తొలిసారి స్టాండర్డ్ డిడక్షన్‌ను ప్రవేశపెట్టారు. మొదట్లో జీతాలు, పెన్షనర్ల పన్ను భారాన్నీ తగ్గించేందుకు తీసుకొచ్చారు. కానీ 2004-2005లో, ఆదాయపు పన్ను ప్రక్రియను సులభతరం చేయడానికి పన్ను వ్యవస్థ నుంచి తొలగించారు.



అయితే 2018లో ప్రభుత్వం దానిని పునరుద్ధరించింది. 2018 సంవత్సరంలో స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని రూ.40 వేలుగా ఉంచారు. 2019 బడ్జెట్‌లో దీనిని రూ.50 వేలకు పెంచ గా, 2023 బడ్జెట్‌లో 'కొత్త పన్నుల విధానం'లో కూడా ఈ ప్రయోజనం కల్పించబడింది. ఆదాయ పన్ను చట్టం 1961, సెక్షన్ 16 ప్రకారం స్టాండర్డ్ డిడక్షన్ అంటే పన్ను చెల్లింపుదారులకు అందించే ఫ్లాట్ తగ్గింపు ఇది వ్యక్తి మొత్తం ఆదాయంతో సంబంధం లేకుండా మినహాయింపు ఇచ్చే స్థిర మొత్తం. ప్రస్తుతం దీనిని రూ.50 వేలకు నిర్దేశించారు. భారతదేశంలో స్టాండర్డ్ డిడక్షన్ 1974లో ప్రవేశపెట్టారు. అయితే తర్వాత నిలిపివేయబడింది. యూనియన్ బడ్జెట్ 2018 దీనిని తిరిగి ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఇది జీతం పొందే వ్యక్తులు, పెన్షనర్లకు ఇది అందుబాటు లో ఉంది. ప్రభుత్వ సంస్థ, ప్రైవేట్ కంపెనీ లేదా మరేదైనా యజ మాని నుంచి జీతం లేదా పెన్షన్ పొందే వ్యక్తు లు రూ.50వేలు స్టాండర్డ్ డిడక్షన్‌లను క్లెయిమ్ చేయవచ్చు. పాత పన్ను విధానాన్ని ఎంచుకునే వారు స్టాండర్డ్ డిడక్షన్‌ని క్లెయిమ్ చేశారని గమ నించాలి. అయితే 2023-24 ఆర్థిక సంవత్స రం నుంచి, ఈ మినహాయింపు కొత్త పన్ను విధానంలో కూడా అందుబాటులో ఉంటుంది.

# క్రిప్టోలపై విరుచుకుపడ్డ భారత్!

**ముంబై, జనవరి 14:** క్రిప్టోల్లో భారీ నష్టా లు పొందే ప్రమాదం ఉన్నప్పటికీ చాలా మంది వాటిని విడిచిపెట్టడం లేదు. అయితే భారత ప్రభుత్వం మాత్రం వీటిని ప్రోత్సహించే ఉద్దేశ్యంలో అస్సలు లేదు. ఈ క్రమం లో బినాన్స్, కుకోయిన్, ఒకెఎక్స్‌తో సహా మొత్తం 9 విదేశీ క్రిప్టో ఎక్ఛేంజీ లు, వర్చువల్ డిజిటల్ అసెట్ సర్వీసెస్ ప్రొవై డర్ల కోసం వెబ్ ప్లాట్ ఫారమ్‌లకు యాక్సెస్ ను భారత్ బ్లాక్ చేసింది. ఈ సంస్థలు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయు) ఇచ్చిన షోకాజ్ నోటీసులను పాటించకపోవడంతో తాజా పరిమాణం వచ్చింది. ఈ వారం ప్రారంభం లో ఆపిల్ తన యాప్ స్టోర్ నుంచి బినాన్స్, కుకోయిన్, ఒకెఎక్స్ వంటి ఆఫ్‌షోర్ క్రిప్టో ఎక్ఛేంజీలను తొలగించింది. వాస్తవానికి క్రిప్టో ఎక్ఛేంజీ సంస్థలు భారత మనీలాండరింగ్ చట్టాలను పాటించనందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి షాకాజ్ నోటీ సులు వచ్చాయి. త్వరలోనే ఈ యాప్‌ల ఆండ్రాయిడ్ వెర్షన్‌లు కూడా తీసివేయబడే అవ కాశం ఉందని నేషనల్ డైలీ నివేదించింది.



డిసెంబరు 28, 2023న ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ భారత దేశంలోని సదరు సంస్థల వ్యాపార కార్యకలా పాల గురించి వివరణ కోరింది. ఈ క్రమంలో వారి అనధికార కార్యకలాపాల గురించి, మనీలాండరింగ్ నిరోధానికి సంబంధించి చట్టాలను పాటించక పోవడం గురించి ఆందోళనలకు హైలైట్ చేసింది.

# ఆ రెండు కంపెనీల కొనుగోలుకు టాటా ఆసక్తి

**ముంబై, జనవరి 14:** దేశీయంగా టాటా గ్రూప్ అనేక వ్యాపారాల్లో కొనసాగుతున్న సంగతి విదితమే. అయితే తాజాగా మార్కెట్లో పెద్ద వాటాను కలిగి ఉన్న రెండు కంపెనీలను కొనుగోలు చేయాలని చూస్తోంది. ముందుగా టాటా కన్జ్యూమర్ కేపిటల్ ఫుడ్స్ కంపెనీలు దక్కించుకునేందుకు పెద్ద ప్రకటన చేసింది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ చింగ్స్ సీక్రెట్, స్మిత్ అండ్ జోన్స్ బ్రాండ్లను రూ.5,100 కోట్లకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దశలవారీగా 100శాతం ఈక్విటీ వాటాను దక్కించుకునేందుకు ఒప్పందం కూడా కుదుర్చుకుంది. దీని ద్వారా కంపెనీ ఇన్‌స్టాంట్ ఫుడ్స్ విభాగంలో వేగంగా ముందుకు సాగాలని చూస్తోంది. ఇదే క్రమంలో టాటాలు ప్యాకేజ్డ్ ఆర్గానిక్ టీలు, హెర్బల్ ప్రొడక్ట్స్, హెల్త్ సప్లిమెంట్ల వ్యాపారంలో ఉన్న ఆర్గానిక్ ఇండియాను రూ.1,900 కోట్లను కొనుగోలు చేసేందుకు కచ్చితమైన ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు కూడా ప్రకటించారు. 75శాతం ఈక్విటీ షేర్ హోల్డింగ్‌ను ముందస్తుగా స్వాధీనం చేసుకుంటా మని, మిగిలిన 25శాతం వాటాను వచ్చే మూడేళ్ల లోగా తీసుకుంటామని కేపిటల్ ఫుడ్స్ కొనుగోలు గురించి టాటా కన్స్యూమర్ తెలిపింది.




వేగంగా మార్కెట్లో పెరుగుతున్న ఆర్గానిక్ ఉత్పత్తుల కేటగిరీ లో తన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో పెంచుకునేందుకు తాజా డీల్ కంపెనీకి ఎంతగానో కలిసిరానుంది. ప్రస్తుతం చింగ్స్ సీక్రెట్ దేశీయ చైనీస్‌లో మార్కెట్‌లీడర్‌గా ఉంది. చట్నీలు, బ్లెండెడ్ మసాలాలు, సాస్‌లు, సూప్‌ల వ్యాపారం లో కంపెనీకి దేశీయంగా పెద్ద మార్కెట్ ఉంది. కేపిటల్ ఫుడ్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న వర్గాలలో గృహ వినియోగం కోసం ప్రత్యేకమైన ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో బలమైన గొడుగు ప్లాట్ ఫారమ్ బ్రాండ్‌లను కలిగిఉంది. కేపిటల్ గూడ్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేటగిరీల మొత్తంపరిమాణం రూ.21,400 కోట్లుగా అంచనా వేయబడింది. 2024 కోసం కేపిటల్ గూడ్స్ అంచనా టర్నోవర్ సుమారు రూ.750-770 కోట్లు అని, ఆర్గానిక్ ఇండియా అంచనా టర్నోవర్ సుమారు 360-370 కోట్ల రూపాయలని టాటా కన్స్యూమర్ తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.